
నల్లగొండ

# వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 25, ఏప్రిల్ 2025 16 పేజీలు



## ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా చేపట్టాలి

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

16వ పేజీలో..

# రజతోత్సవ సభపై బీఆర్ఎస్.. ఫోకస్

## ఐక్యంగా అడుగులు వేస్తున్న గులాబీ దండు

సభలు, సమావేశాలు, పోస్టర్లు ఆవిష్కరణ

పాదయాత్రలు కొనసాగింపు

ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి లక్ష మంది తరలింపునకు సన్నాహాలు

బిఆర్ఎస్ శ్రేణుల్లో జోష్

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

తెలంగాణ రాష్ట్ర సమితి 2001 సంవత్సరంలో ఆవిర్భవించింది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాలు టిఆర్ఎస్ ఆధ్వర్యంలో కొనసాగాయి. జాతీయ పార్టీగా విస్తరింప చేయాలని తలంపుతో పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 2022 అక్టోబర్ 5 న దసరా పర్వదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా నామకరణం చేస్తూ ప్రకటించిన సంగతి తెలిసిందే. అప్పటినుంచి భారత రాష్ట్ర సమితిగా పిలుస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించి 25 సంవత్సరాలు

2 లో..




# ఆగుతూ.. సాగుతూ..

మాఫీ నిధులను మర్చిపోవాల్సిందేనా..!

కోట్లలో పేరుకపోయిన బకాయి నిధులు

ఉసురుమంటున్న అన్నదాతలు

**భువనగిరి, ప్రభాతవార్త :** ఆగుతూ.. సాగుతూ రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుంది. ఏండ్లు గడిచిపోతున్న రుణమాఫీ నిధులు జమకు నోచుకోకుండా పోతుండడంతో రైతులు నిత్యం బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచిపోతున్న రుణమాఫీ నిధులు నేటికీ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అసంపూర్తిగా నే మిగిలిపోయాయి. రైతు రుణమాఫీపై ఎన్నికల్లో ఇచ్చిన మాటను కాంగ్రెస్ సర్కారు పూర్తి స్థాయిలోనిలబెట్టుకోలేకపోయింది. ఆగస్టు 15లోపు రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్న హామీని నేటికీ యాదాద్రి భువనగిరి జిల్లాలో పాక్షికంగానే అమలుచేసింది.




వివిధ కారణాలు, షరతులతోరూ.2 లక్షలకు పైగా రుణం ఉన్న రైతులను మర్చిపోయింది.ప్రభుత్వం చెప్పిన ప్రకారం ఆగస్టు 15లోపు రైతులందరికీ రుణమాఫీ కాలేదు. అసంపూర్తిగా మాఫీ చేస్తే మొత్తం మాఫీ ఎలా అవుతుందనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం రూ.2లక్షలకు పైగా రుణాలున్న రైతులకు కూడా రుణమాఫీ చేసి ఉంటే,ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నదనే ఖ్యాతి కాంగ్రెస్ కె దక్కేదనే అభిప్రాయాలువ్యక్తమవుతున్నాయి. ఆగస్టు 15లోపు రైతులందరికీరూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామన్న సాక్షాత్ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నేటికీ ఉమ్మడి నల్లగొండజిల్లాపరిధిలోఅసంపూర్తిగానే నిలిచిపోవడంతో రైతు కుటుంబాల నుంచి విన్నమైన అభిప్రాయాలువ్యక్తమవుతున్నాయి.

**యాదాద్రి జిల్లాలో....**

అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీఇచ్చిన హామీలో భాగంగా ప్రభుత్వం రుణమాఫీ ప్రక్రియను

2 లో..




# రైతు భూమికి భూ భారతి చట్టం రక్షణ కవచం

కలెక్టర్ ఇలా త్రిపాఠి

ధరణిలో అప్పీలు చేసుకునే అవకాశం లేదు

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

ధరణి బారిన పడిన రైతులను కాపాడడమే లక్ష్యం : డిసిసిబి చైర్మన్ కుంభం

మునుగోడు ఏప్రిల్ 24 ప్రభాతవార్త

రైతుల భూములకు రక్షణ కవచంగా భూ భారతి చట్టం ఉండబోతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం నల్గొండ జిల్లా, మునుగోడు మండల కేంద్రంలో నిర్వహించిన భూ భారతి( భూమి హక్కుల చట్టం 2025) పై నిర్వహించిన అవగాహన

2వ పేజీలో..



# జిల్లా వైద్య ఆరోగ్య శాఖను కుదిపేస్తున్న.. డిప్యూటేషన్లు

ఆరా తీస్తే అన్ని అక్రమాలే

గుడ్లప్పగించి చూస్తున్న అధికార యంత్రాంగం



భువనగిరి, ప్రభాతవార్త :

అడ్డదారుల్లో అధికారులను మచ్చిక చేసుకుని కొంతమంది విద్యఆరోగ్యశాఖలో పనిచేసే సిబ్బంది యేండ్ల తరబడి నుంచి డిప్యూటేషన్లపై ఇతర జిల్లాల్లో పనిచేస్తున్నారు. కళ్ళు బైర్లు కమ్మేలా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 103 మంది వైద్యఆరోగ్యశాఖలో వివిధ

2 లో..

# అగుతూ.. సాగుతూ

## (మొదటి పేజీ తరువాయి..)

2024 జూలై నెలలోప్రారంభించింది.యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇప్పటివరకు మొత్తంగా 76వేల 204 మంది రైతులకు రూ.624కోట్ల 92 లక్షల 45 వేల 73 రుణాలను మాఫీ చేసింది. అందులో మొదటివిడతలో జూలై 18వ తేదీన 36001 మందిరైతులకు రూ.197.88 కోట్ల రుణమాఫీ చేసింది. రెండో విడతగా జూలై 30వ తేదీన 19660మంది రైతులకు రూ. 192.10 కోట్లు, ఆగస్టు15వ తేదీన మూడో విడతలో 12923మందిరైతులకు సంబంధించి రూ.163.83 కోట్లరుణమాఫీ చేసింది. ఆ తరువాత రుణమాఫీప్రక్రియను నిలిచిపోయింది. దీంతో మిగతారైతులు తమకు రుణమాఫీ కాలేదంటూ ఆందోళనలు చేశారు. ఈనేపథ్యంలోనవంబర్30,2024ననాలుగో విడత రుణమాఫీ అర్హుల జాబితానువిడుదల చేసింది. అందులో 1169 మంది రైతులకు రూ.111.65 ఫోటో రుణమాఫీలో జమ జమ కావాల్సి ఉంది. ఇప్పటివరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో నాలుగో విడత కేవలం 7620 మంది రైతులకు మాత్రమే సుమారుగా 71. 10 కోట్లు మాత్రమే రైతుల ఖాతాలో జమ అయ్యాయి.

### నల్గొండ జిల్లాలో...

అదే నల్గొండ .జిల్లాలో ఇప్పటివరకు మొత్తంగా 2,12,486మంది రైతులకు రూ.1,767.98 కోట్లరుణాలను మాఫీ చేసింది. అందులో మొదటివిడతలో జూలై 18వ తేదీన 1,05,197 మందిరైతులకు రూ.579.14 కోట్ల రుణమాఫీ చేసింది. రెండో విడతగా జూలై 30వ తేదీన 63,014మంది రైతులకు రూ. 632.92 కోట్లు, ఆగస్టు15వ తేదీన మూడో విడతలో 44,275 మందిరైతులకు సంబంధించి రూ.555.92 కోర్లుణమాఫీ చేసింది. ఆ తరువాత రుణమాఫీప్రక్రియను నిలిచిపోయింది. దీంతో మిగతారైతులు తమకు రుణమాఫీ కాలేదంటూ ఆందోళనలు చేశారు. ఈ నేపథ్యంలో నవంబర్ 30, 2024ననాలుగో విడత రుణమాఫీ అర్హుల జాబితానువిడుదల చేసింది. అందులో 21,432 రైతులకు గాను రూ.236.99 కోట్ల నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో అనేక మంది రైతులకు నేటి వరకు కూడా రుణమాఫీ నిధులు జమ కానట్లు తెలుస్తుంది.

### సూర్యాపేట జిల్లాలో....

అదే .సూర్యాపేట జిల్లాలో ఇప్పటివరకు మూడు విడతల్లో మొత్తంగా 95వేల 350 మంది రైతులకు రూ.746 .09 కోట్ల రుణాలను మాఫీ చేసింది. అందులో మొదటివిడతలో జూలై 18వ తేదీన 56217 మందిరైతులకు రూ.282.78 కోట్ల రుణమాఫీ చేసింది. రెండో విడతగా జూలై 30వ తేదీన 26376మంది రైతులకు రూ. 250.07 కోట్లు, ఆగస్టు15వ తేదీన మూడో విడతలో 12757 మందిరైతులకు సంబంధించి రూ.213.24 కోట్లరుణమాఫీ చేసింది. ఆ తరువాత రుణమాఫీప్రక్రియను నిలిచిపోయింది. దీంతో మిగతారైతులు తమకు రుణమాఫీ కాలేదంటూ ఆందోళనలు చేశారు. ఈనేపథ్యంలోనవంబర్30,2024ననాలుగో విడత రుణమాఫీ అర్హుల జాబితానువిడుదల చేసింది. అందులో29608 మంది రైతులకు రుణమాఫీ జాబితాలో చోటు దక్కాల్సి ఉండగా కేవలం 15009 మంది రైతులకు రూ.159.98 జమ చేసేందుకు ప్రభుత్వం ఇచ్చినప్పటికీ నేటికీ ఇందులోనే అనేక మంది రైతులకు రుణమాఫీ నిధులు జమ కానట్టు తెలుస్తుంది.

# రజతోత్సవ సభపై బీఆర్ఎస్ ఫోకస్

## (మొదటి పేజీ తరువాయి..)

పూర్తి అవుతున్న సందర్భంగా రజతోత్స వ సభను వరంగల్లో భారీ ఎత్తున ఈనెల 27న నిర్వహించేందుకు గులాబీ దండు సిద్ధమయింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా గులాబీ శ్రేణులు ఓరుగల్లు సభను విజయవంతం చేసేందుకు ఐక్యంగా అడుగులు వేస్తున్నారు. కలిసికట్టుగా ముందుకు సాగుతూ ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా భారీ సంఖ్యలో జనాన్ని తరలించే పనిలో నిమగ్నమయ్యారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలు రెండు లోక్స భ నియోజకవర్గాలు ఉన్నాయి. అన్ని నియోజకవర్గాలలో నియోజకవర్గస్థాయి సమావేశాల నిర్వహణ పూర్తి గావించారు. కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు విశ్వాసాన్ని కోల్పోతున్నారని ఆరు గ్యారెంటీలు పూర్తి స్థాయిలో అమలు జరగడం లేదని రైతులు ప్రభు త్వం పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు భారత రాష్ట్ర సమితి నాయకులు సమావేశాల్లో స్పష్టం చేశారు. ప్రజలను పార్టీ శ్రేణులను చైతన్య పరుస్తున్నారు. స్వచ్ఛందంగా జనం ఓరుగల్లు సభకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారని గులాబీ పార్టీ నాయకులు అంటున్నారు. ముఖ్యంగా రైతులు కూడా స్వచ్ఛందంగా సభకు వస్తున్నారని పేర్కొంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి లక్ష మంది జనాన్ని ఓరుగల్లు సభకు తరలిస్తున్నట్లు మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహిస్తు న్నారు. సభకు సంబంధించి పోస్టర్లను ప్రతిచోట విడుదల చేశారు. గ్రామస్థాయి నుంచి నియోజ కవర్గ స్థాయి వరకు ఆయా నియోజకవర్గాలలో ప్రచార కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. వాల్ పెయింటింగ్స్ పూర్తి చేశారు. మండల స్థాయిలో కూడా పార్టీ ఆధ్వర్యంలో బాధ్యులు సమావేశాలు నిర్వహిస్తు న్నారు. ఈనెల 27న సభ నిర్వహణకు రెండు రోజులు మాత్రమే సమయం ఉండటంతో సన్నా హాలు ముమ్మరం చేశారు. జనాన్ని తరలించే పనిలో నిమగ్నమయ్యారు. భారత రాష్ట్ర సమితి మాజీ ఎమ్మెల్యేలు ఆయా నియోజకవర్గాలలో గత పది రోజులుగా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎద్దుల బండ్లు, సైకిల్ యాత్రలు, పాదయాత్రలతో సభకు చేరుకునేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు సిద్ధమయ్యారు. సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ ఎస్ మండలం నుంచి ఎద్దుల బండ్ల ర్యాలీ ప్రారంభమైన సంగతి తెలిసిందే. నెమ్మికల్లు దండు మైసమ్మ ఆలయం వద్ద పూజలు చేసి రైతులు ర్యాలీని ప్రారంభించారు. 16 బండ్లతో ర్యాలీగా వరంగల్ సభకు బయలుదేరారు. సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండలం నుండి పలువురు యువకులు సైకిళ్లపై యాత్రగా బయలుదేరేం దుకు సిద్ధం కాగా ఎండల తీవ్రత దృశ్య పార్టీ నాయకత్వం సూచన మేరకు ఆగారు. వరంగల్ సభ పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు సిద్ధం చేస్తున్నారు. ప్రజలు, రైతులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని భారత రాష్ట్ర సమితి అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. చరిత్రలో సభ నిలిచిపోయేలా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల నుంచి వస్తున్న స్పందనను చూసి కాంగ్రెస్ నేతల్లో ఆందోళన మొదలైంది అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించిన వారు సైతం స్వచ్ఛందంగా సభకు వచ్చేందుకు ఉత్సా హం చూపుతున్నారని జగదీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. యువత కూడా ప్రభుత్వం పట్ల అసంతృప్తితో ఉందన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు సంవత్స రానికి చెల్లించే 12 వేల రూపాయలు ఇందిరమ్మ గృహాలు తదితర పథకాలు ముందుకు సక్రమంగా సాగకపోవడంతో ప్రజలందరూ కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అసంతృప్తితో ఉన్నారని టిఆర్ఎస్ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు అమలుకు నోచని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చారని ప్రస్తుతం అమలు చేయలేక అభాసు పాలవుతున్నారని పేర్కొ న్నారు. పార్టీ శ్రేణుల్లో జరుగుతున్న పరిణా మాలు జోష్ నింపుతున్నాయి. కాగా దక్షిణ భారతదేశంలో మరో కుంభమేళాగా భారత రాష్ట్ర సమితి రజితోత్స వ సభ జరగనున్నట్లు సూర్యా ేఎట జిల్లా పార్టీ అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ స్పష్టం చేశారు. జిల్లా నుంచి 40 వేల మందిని తరలించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత పది రోజులుగా గ్రామాల్లో, మండలాల్లో, నియోజకవర్గాల స్థాయిలో సభలు సమావేశాలు ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించామన్నారు. సభకు వెళ్లే రూట్ మ్యాప్ ను కూడా సిద్ధం చేసుకుంటున్నారు. సాగునీరు అందక వరి పైర్లు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేసే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. అకాల వర్షాలతో రైతులు నష్టపోతే ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పాలన పట్ల అసంతృప్తిగా ఉన్న జనం రైతులు భారత రాష్ట్ర సమితి వరంగల్ రాజతోత్స వ సభకు స్వచ్ఛందంగా తరలివచ్చేం దుకు సిద్ధమయ్యారన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని కోదాడ, హుజూర్నగర్, మిర్యాలగూడ, నల్గొండ, నాగార్జునసాగర్, దేవరకొండ, తుంగతుర్తి, నకిరేకల్, సూర్యాపేట, భువనగిరి, మునుగోడు తదితర నియోజకవర్గాల నుండి జనాన్ని తరలించే పనిలో భారత రాష్ట్ర సమితి శ్రేణులు ఉన్నారు. మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నేతలంతా కలిసికట్టుగా ముందుకు సాగుతూ ఓరుగల్లు రజతోత్స వ సభను విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

# రైతు భూమికి భూ భారతి చట్టం ఒక రక్షణ కవచం

## (మొదటి పేజీ తరువాయి..)

సదస్సు కు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గతంలో ఉన్న ధరణి చట్టంలో అనేక సమస్యలను రైతులు, అధికారులు ఎదుర్కొన్నారని, అయితే వాటన్నిటిని తొలగించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం అందరితో ఆలోచించి భూ భారతి చట్టాన్ని తెచ్చిందని చెప్పారు. భూ భారతి చట్టం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని, అసైన్డ్ భూముల రెగ్యులరైజేషన్, సాదాబైనామాల సమస్యల పరిష్కారం, సరిహద్దుల వివాదాల పరిష్కారం ,మ్యుటేషన్, రిజిస్ట్రేషన్ ,తదితర అన్ని సమస్యలకు పరిష్కారం ఇస్తుందని అన్నారు. అసైన్మెంట్ భూములన్నింటిని భూ భారతిలో రెగ్యులరైజ్ చేయడానికి అవకాశం ఉందని, అయితే ఈ వెసులుబాటు ధరణిలో లేకుండేదని, రైతులు అసైన్మెంట్ ద్వారా వచ్చిన భూములను అమ్మడం, కొనడం చేయవద్దని కోరారు.గ్రామస్థాయిలో భూముల సమస్యలు తెలుసుకోవడం, రికార్డుల నిర్వహణ వంటి వాటికోసం గతంలో రెవెన్యూ వ్యవస్థ ఉండేదని, ధరణి వచ్చిన తర్వాత వీఆర్వో వ్యవస్థను తీసివేయడం జరిగిందని, తిరిగి ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం భూముల రికార్డులను సక్రమంగా నిర్వహించడం, వివాదాలను తగ్గించేందుకు ప్రతి గ్రామానికి ఒక గ్రామ పాలన అధికారులను నియమించనుందని, ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పదివేల 590 మంది గ్రామ పాలన అధికారులను నియమిస్తున్నట్లు చెప్పారు. అలాగే రైతులకు తరచూ వచ్చే సర్వే సమస్యలను పరిష్కరించేందుకుగాను రాష్ట్రవ్యాప్తంగా 6000 మంది లైసెన్సుడ్ సర్వేయర్లను నియమించబోతున్నదని, దీని ద్వారా భూములకు సంబంధించిన వివాదాలు ఏర్పడినప్పుడు సర్వే చేయించడమే కాకుండా ,ఆ భూములకు మ్యాపులను ఏర్పాటు చేసి పట్టా పాస్ పుస్తకంలో వాటిని పొందుపరిచేందుకు ఒక మంచి అవకాశం ఉందని చెప్పారు. మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్టుగానే భూములకు సంబంధించిన రికార్డు ఉండే విధంగా భూమి కలిగిన ప్రతి రైతుకు భూదార్ కార్డును రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనుందని చెప్పారు. ధరణి పోర్టల్ లో అనుభవదారు కాలం లేదని, భూ భారతిలో అనుభవ దారుకే ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టంలో అధికారులు తప్పు చేస్తే ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించబడతారని, తిరిగి ఎలాంటి ఉద్యోగానికి తీసుకోవడం జరగదని హెచ్చరించారు. అయితే భూమి కబ్జాలో ఉన్నంత మాత్రాన రైతుకు హక్కు రాదని,ఫ్లో చార్ట్ తో పాటు, అన్ని రకాల డాక్యుమెంట్లు, రికార్డు ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిందని, గత చట్టం ధరణిలో అప్పీలు చేసుకునే అవకాశం లేదని ,కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, అలాంటి తప్పులన్నింటినీ సరిచేస్తూ కొత్త చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు .నల్గొండ ప్రాంతంలో భూముల కోసం పోరాటం చేసిన సంఘటనలు ఉన్నాయని, భూదాన్ భూములు, దేవాదాయ భూములు, అసైన్డ్ భూములు, అన్ని రకాల భూములు నల్గొండలో ఉన్నాయని, భూములు ఎక్కువగా ఉన్నచోట సమస్యలు కూడా ఎక్కువగా ఉంటాయని, అయితే భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన భూభారతి చట్టాన్ని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మునుగోడు ప్రాంతం ఫ్లోరైడ్ పీడిత ప్రాంతంగా ఉన్నందున వాగులే ఆధారంగా ఉన్నాయని, అయితే ఈ మధ్యకాలంలో వాగులు సైతం ఆక్రమణలకు గురవుతున్నాయని, వాటిని సంరక్షించే చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

అలాగే మునుగోడు అత్యంత వెనుకబడిన ప్రాంతమని, ప్రాజెక్టులను తీసుకొచ్చి పూర్తిచేయాల్సిన అవసరం ఉందని, ఇందిరమ్మ ఇండ్లతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మునుగోడు ప్రాంతానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ధరణి మహామ్మారి బారి నుండి రైతులను బయటపడవేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని అన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. చండూరు ఆర్డిఓ శ్రీదేవి మాట్లాడుతూ భూ భారతి చట్టం లోని వివిధ విభాగాలు ,వాటి ప్రాధాన్యతలను తెలియజేశారు. తహసిల్దార్ నరేందర్, డిప్యూటీ తహసిల్దార్ నరేష్, భూభారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటీ నారాయణ, ఎంపీడీవో శాంతకుమారి,రైతులు,రాజకీయ నాయకులు , మండల అధికారులు తదితరులు హాజరయ్యారు.

# జిల్లా వైద్యఆరోగ్యశాఖను కుదిపేస్తున్న డిప్యూటేషన్‌లు

## (మొదటి పేజీ తరువాయి..)

కేటగిరిలో పనిచేసే సిబ్బంది డిప్యూటేషన్‌లపై దర్జాగా విధులు నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. జిల్లా పరిధిలోని 17 మండలాల్లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల్లో సరిపోయే సిబ్బంది లేకపోవడంతో మెరుగైన సేవలు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. యాదాద్రి జిల్లాలో విధులు నిర్వహించాల్సిన వైద్యఆరోగ్యశాఖలో పనిచేసే కొంతమంది సిబ్బంది తమ పలుకుబడిని ఉపయోగించుకుని వరంగల్, హైద్రాబాద్, నల్గొండ జిల్లాలో కొంతమంది సిబ్బంది యేండ్ల తరబడి నుంచి డిప్యూటేషన్‌లపై అక్కడ విధులు నిర్వహిస్తూ దర్జాగా యాదాద్రి భువనగిరి జిల్లాలో మాత్రం వేతనాలు పొందుతున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా … జిల్లా కేంద్రంలోని వేరే ఆసుపత్రుల్లో 98 మంది సిబ్బంది వివిధ కేటగిరిల కింద సేవలు అందించాల్సి ఉండగా … ప్రస్తుతం అందులో కేవలం 47 మంది మాత్రమే విధులు నిర్వహిస్తుండడంతో ఇక్కడ పనిచేసే వైద్యాధికారులు రోగులకు సేవలు అందించడానికి పడరాని పాట్లు పడుతున్నారు. 26 మంది అసిస్టెంట్ సర్జన్‌లు సేవలు అందించాల్సి ఉండగా … కేవలం ఏడుగురు మాత్రమే విధులు నిర్వహిస్తుండడంతో ఏరియా ఆసుపత్రుల్లో వైద్యసేవలు పొందడానికి తాము తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి న పరిస్థితులు నెలకొన్నాయని పలువురు రోగులు ప్రభాతవార్తతో వాపోయారు. ఇదిలా ఉండగా … జిల్లా వైద్యఆరోగ్యశాఖ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వందల సంఖ్యలో ఖాళీల పోస్టులు నెలకొన్నాయి. ఈ పోస్టులు యేండ్ల తరబడి నుంచి భర్తీకు నోచుకోవడం లేదు. ఇటువంటి తరుణంలో ఉన్న సిబ్బందిచే ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చూడాల్సి న జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులే ఇతర జిల్లాలకు యాదాద్రి జిల్లాలో విధులు నిర్వహించాల్సి న సిబ్బందిని డిప్యూటేషన్‌పై పంపడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. 103 మంది సిబ్బంది డిప్యూటేషన్‌లపై కొనసాగుతున్నారన్న సమాచారం జిల్లా కలెక్టర్‌కు చేరింది. ఎక్కడ తమ అక్రమ డిప్యూటేషన్‌ల బాగోతం వెలుగులోకి వస్తుందోనని డిప్యూటేషన్‌లపై యేండ్ల తరబడి నుంచి విధులు నిర్వహిస్తున్న సిబ్బంది గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి. కొన్నేండ్ల నుంచి డిప్యూటేషన్‌లపై విధులు నిర్వహిస్తున్నారే అందుకు కారణాలతో కూడిన వివరాలతో పాటు సమగ్రమైన నివేదికలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించడంతో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి అందుకు సంబంధించిన సిబ్బంది వివరాలను సేకరించే పనిలో నిమగ్నమైనట్లు సమాచారం. వాస్తవంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 36 మంది వైద్యాధికారులు విధులు నిర్వహించాల్సి ఉండగా … ప్రస్తుతం 32 మంది విధులు నిర్వహిస్తున్నారు. అలాగే 16 మంది సీహెచ్‌వోలకు గాను 12 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నట్లు అధికారుల రికార్డులు వెల్లడిస్తున్నాయి. వాస్తవంగా ఎక్కడైనా పరిపాలన సౌలభ్యంలో భాగంగా డిప్యూటేషన్‌పై ఇతర ప్రాంతాలకు బదిలీ చేయాల్సి వస్తే జిల్లా కలెక్టర్ అనుమతి పొంది జిల్లా వైద్యఆరోగ్యశాఖ అదికారి బదిలీ చేయాల్సి ఉంది. 103 మంది డిప్యూటేషన్‌లో కేవలం 10 మంది సిబ్బంది మాత్రమే జిల్లా కలెక్టర్ అనుమతి పొంది బదిలీ చేశారని, మిగిలిన 93 మంది ఎటువంటి అనుమతులు తీసుకోకుండానే జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులే యేండ్ల తరబడినుంచి డిప్యూటేషన్‌ల పర్వాన్ని కొనసాగిస్తున్నా వైనంపై అనేక అనుమానాలు గుప్పుమంటున్నాయి. యేండ్ల తరబడి నుంచి డిప్యూటేషన్‌లు నిర్వహిస్తున్న సిబ్బంది నిర్వాకంపై సమగ్ర విచారణ జరిపిస్తే అనేక అవకతవకలు అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు లేకపోలేదు. యేండ్ల తరబడి నుంచి జిల్లాలోని కొంతమంది సిబ్బంది రాజధానికి సమీపంలోని మండలాల్లో డిప్యూటేషన్‌లపై విధులు నిర్వర్తించేలా ఉత్తర్వులు పొందిన సిబ్బందితో పాటు ఇతర జిల్లాలో డిప్యూటేషన్‌లో పనిచేసే సిబ్బంది నుంచి భారీ ఎత్తున ముడుపులు దండుకున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. డిప్యూటేషన్‌ల వ్యవహారంపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపిస్తే అనేక అవకతవకలు వెలుగులోకి రానున్నాయి.

# ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తే జైలుకే

డ్రగ్స్ విక్రయిస్తున్న ముఠా అరెస్ట్.
ఇద్దరి అరెస్టు , మరో ఇద్దరు పరారీ .
రూ 25 వేల విలువగల 2400 స్పాస్మో టాబ్లెట్స్,
ఒక బైక్, రూ22,000 నగదు,
రెండు సెల్ ఫోన్లు సీజ్.
షాప్ లైసెన్స్ డాక్యుమెంట్స్ స్వాధీనం.
యువత మత్తు మందులకు బానిసలుగా
మారకుండా సహకరించాలి.
నల్లగొండ డిఎస్పి కె శివరాంరెడ్డి



**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త. ఏప్రిల్ 26** డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ... ప్రభుత్వ నిబంధ నలు అతిక్రమిస్తే జైలు తప్పదని నల్లగొండ డిఎస్పి కె శివరాంరెడ్డి అన్నారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా డ్రగ్స్ వినియోగిస్తూ వాటిని విక్రయిస్తున్న ముఠా సభ్యులను నల్గొండ వన్ టౌన్ పోలీసులు పట్టుకున్నారు. ఆ కేసు వివరా లను గురువారం విలేకరుల సమావేశంలో నల్లగొండ డిఎస్పి శివరాంరెడ్డి వెల్లడించారు .ఈ నెల 23 న నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై సందీప్ రెడ్డి తన సిబ్బంది తో మునుగోడు రోడ్డు లో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా ద్విచక్ర వాహనం పై అటుగా వస్తుండగా ఆపి బైక్ ను దాని మీద ఉన్న బ్యాగును తనిఖీ చేశారు. బ్యాగులో స్పాస్మో టాబ్లెట్స్ 288 టాబ్లెట్ ల షీట్ లు లభించాయి . దీంతో అతన్ని అదుపులోకి తీసుకుని విచారించారు . పోలీసుల విచారణలో నల్లగొండ జిల్లా అక్కచెల్మ కు చెందిన మహ్మద్ ఖాజా వసీముద్దీన్ అలియాస్ వసీం అక్రం తను స్పాస్మో టాబ్లెట్ లను మత్తు మందు లాగా వాడుతూ వాటికి బానిస అయినట్లు అంగీ కరించాడు . తనతో పాటు అదే గ్రామానికి చెందిన అతని స్నేహితులు కాజా షోయబ్, షేక్ అమేర్ లు కూడా స్పాస్మో టాబ్లెట్ లకు బాని సలుగా మారినట్లు తెలిపాడు . నల్లగొండ పట్టణం , చుట్టుప్రక్కల మందుల షాపుల్లో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా స్పాస్మో టాబ్లెట్ లను విక్రయించటం లేదని చెప్పాడు.ఎలాగైనా మత్తు మందు ట్యాబ్లెట్లు తెచ్చి వాటిని ఆదిక దరకు విక్రయించి ఈజీగా డబ్బులు సంపా దించాలని గత ఆరు నెలలుగా ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా పిడుగురాళ్ల లోని ఛాయా మెడికల్ షాప్ యజమాని కొప్పుర వారి యశ్వంత్ మణిదీప్ వద్ద ఒక షీటు వంద రూపాయలకు హోల్ సెల్ రేటు మాట్లాడుకొని నల్లగొండకు తెచ్చి విక్రయిస్తున్నట్లు చెప్పారు . టాబ్లెట్స్ ను మత్తు మందు లాగా వినియోగిస్తూ అలవాటు ఉన్నవారికి ఒక్కో షీటు రూ 180 కి అక్రమంగా విక్రయిస్తూ ఆదిక మొత్తంలో డబ్బులు సంపాదిస్తున్నట్లు తెలిపారు. ఇదే క్రమంలో మమ్మద్ వసీముద్దీన్ 288 టాబ్లెట్స్ షీట్స్ తీసుకుని బైక్ పై తిరుగుతూ అవసరం ఉన్నవారికి అమ్ముదామని వెళుతూ పోలీసులకు పటు బడ్డాడు. మహ్మద్ ఖాజా వసీముద్దీన్ ఇచ్చిన వివరాలతో గురజాలలోనే మెడికల్ షాప్ పై రైడ్ చేసి అతని వద్ద నుండి స్పాస్మో ట్యాబ్లెట్లు 15 షీట్ లు, సెల్ ఫోన్ స్వాదీనమ్ చేసుకుని షాపు యజమాని మణి దీప్ ని అదుపులోకి తీసుకుని రిమాండుకు తరలించినట్లు డిఎస్పీ తెలిపారు. నల్లగొండ జిల్లాను శరత్ చంద్ర పవార్ అధ్వర్యంలో గంజాయి,మత్తుపదార్ధాల రహిత జిల్లాగా మార్చడం లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజ స్థాపనలో మెడికల్ షాపులు, ఏజెన్సీల నిర్వాహకులు భాగస్వామ్యం అవ్వాలని పిలుపునిచ్చారు . ఎవరైనా యువత అనుమానాస్పదంగా ఇలాంటి టాబ్లెట్స్ ,మత్తు పదార్ధాలకోసం తమ దుకాణా లకు వచ్చినట్లయితే వారి బాధ్యతగా100 కి గాని సమీప పోలీస్ స్టేషన్ గాని సమాచారం అందించాలని కోరారు. డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకొనున్నట్లు హెచ్చరించారు . మత్తు మందుల కేసు లో చాకచక్యంగా వ్యవహరించిన వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎస్సైలు శంకర్, సందీప్ రెడ్డి, కానిస్టేబుల్స్ రబ్బాని, వెంకటనారాయణ, కిరణ్, షకీల్, శ్రీకాంత్, సైదులు లను ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభి నందించి నట్లు డిఎస్పి కె శివరాంరెడ్డి తెలిపారు .

# మరమ్మత్తుల పేరుతో చెరువులో దొంగ చేపలు పడుతున్న ఇరిగేషన్ శాఖ అధికారులు

తెర వెనక ఎఈ శ్రీనివాసరావు, తెరమీద
ఏఈ చంద్ర ప్రకాష్ రెడ్డి
గుర్రంపోడు ఇరిగేషన్ శాఖ సిబ్బందితో
మాధవరావు చెరువులో చేపల వేట...
పట్టుకున్న పోచంపల్లి
గ్రామస్తులు,మత్స్యశాఖ సొసైటీ సభ్యులు
గుర్రంపోడు పోలీసులు సంఘటన స్థలానికి
చేరుకొని నిందితులను అదుపులోకి









**పెద్ద అడిశర్లపల్లి, 24ఏప్రిల్ (గుర్రంపోడు) ప్రభాతవార్త:** చెరువుల మరమ్మత్తుల పేరుతో దొంగ చేపలు పడుతున్న ఇరిగేషన్ శాఖ అధికారులను మత్స్యశాఖ సొసైటీ సభ్యులు, గ్రామస్తులు పట్టుకొని పోలీసులకు అప్పగించిన సంఘటన నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం పోచంపల్లి గ్రామంలోని మాధవరావు చెరువు కట్ట పై గురువారం నాడు చోటుచేసుకుంది, మత్స్య శాఖ సొసైటీ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పోచంపల్లి గ్రామ పంచాయతీ లోని మాధవరావు చెరువులో మత్స్యశాఖ సభ్యులు 90 మంది సభ్యులతో 10 మంది డైరెక్టర్లతో సొసైటీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది, మత్స్యశాఖ అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చేప పిల్లలను పెంచుకుంటూ మత్స్యశాఖ కుటుంబాలు ఆధారపడ్డ మాధవరావు చెరువు పై ఇరిగేషన్ శాఖ అధికారులు గత కొద్ది రోజుల నుంచి కట్ట మరమ్మతుల పేరుతో దొంగతనంగా చేపలు పట్టుకపోతున్నట్లు చుట్టుపక్కల రైతులు సొసైటీ సభ్యులకు సమాచారం తెలపడంతో గురువారం నాడు గ్రామస్తులు సొసైటీ సభ్యులు చెరువుపై వెళ్లేసరికే రెండు బస్తాల వలలు వేసి దొంగతనంగా చేపలు పడుతున్నారు, ఆరుగురు వ్యక్తులను పట్టుకొని ఇదేమి పద్ధతి అని వారిని అడగగా మా ఏఈ గారు తెలపడంతో మేము చేపలు పట్టడానికి వచ్చామని సభ్యులకు వాళ్ళు తెలిపారు, ఇట్టి విషయాన్ని వెంటనే గుర్రంపొడు పోలీసులకు సమాచారం తెలపడంతో వారు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని సంబంధించిన వ్యక్తులను బైకులను చేపల బస్తాలను, చేపలను తీసుకొని పోవడం జరిగింది, మత్స్యశాఖ సొసైటీ సభ్యులు గ్రామస్తులు అందరూ కలిసి గుర్రంపొడు పోలీస్ స్టేషన్లో సొసైటీ సభ్యులు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు,ఉన్నతాధికారులు విచారణ చేసి చర్యలు తీసుకోండి...జిల్లాబోయిన యాదయ్య( మత్స్యశాఖ సొసైటీ కార్యదర్శి )పోచంపల్లి గ్రామంలోని మాధవరావు చెరువులో ఇరిగేషన్ అధికారులు మరమ్మత్తుల పేరుతో గత కొద్ది రోజుల నుంచి దొంగతనంగా చేపలను పడుతున్నట్లు చుట్టుపక్కల రైతులు చూసి సమాచారం తెలపడం జరిగింది, గురువారం నాడు సొసైటీ సభ్యులతో కలిసి పోయేసరికి ఇద్దరు వ్యక్తులు కట్టపై ఉండి ముగ్గురు బట్టలు విప్పి చెరువులో వలలు వేసి దొంగతనంగా చేపలు పడుతున్నారు, ఇదేమి పద్ధతి అని వారిని అడగగా ఈ చెరువు మాది,మా ఏఈ గారు చెప్పవట్టికే మేము చేపలను పడుతున్నామన్నారు, లక్షల్లో ఉద్యోగాలను వదిలేసుకుని పట్ట పగలే అధికారులు ఎంత దుస్సాహానికి పాల్పడు తున్నారు, జిల్లాస్థాయి ఉన్నతాధికారులు ఇట్టి విషయంపై సంగ్రామ విచారణ చేసి సంబం ధించిన వ్యక్తులపై శాఖపరమైన, చట్టరీత్యా వారి పైన చర్యలు తీసుకోవాలని మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ బైరు సైదులు, మత్స్యశాఖ సొసైటీ కార్యదర్శి, జిల్లాబోయిన యాదయ్య, మత్స్యశాఖ సొసైటీ ఉపాధ్యక్షులు గుండెబోయిన లింగయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండెబోయిన రాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండెబోయిన సత్యనారాయణ, మత్స్యశాఖ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నేరాలు-దారుణాలు

## విద్యుత్ ఘాతంతో పాడి గేదె మృతి

*చింతపల్లి,24ఏప్రిల్,ప్రభాతవార్త:*



విద్యుత్ ఘాతంతో పాడి గేదె మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని తిరుమలపురం గ్రామానికి చెందిన రైతు జోగు శ్రీరాములుకు చెందిన పాడి గేదె గురువారం గ్రామ శివారులో మేత మేస్తూ ,తెగిపడిఉన్న విద్యుత్ తీగలను తాకి విద్యుత్ఘాతంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.ఈ గేదె విలువ రూ.1.20 ఉంటుందని బాధిత రైతు తెలిపారు.

## గడ్డివాము దగ్ధం

**మద్దిరాల,ఏప్రిల్ 24:ప్రభాత వార్త:.**గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు అంటించి గడ్డివాము దగ్ధమైన సంఘటన మండల కేంద్రంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన జక్కుల ఆ వి లయ్య 250 మొపుల గడ్డి 15 పీవీ సి పైపులు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటించడంతో కాలి బూడిద అయిందని బాధితుడు సుమారు 50000 నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు

## రైలు కిందపడి యువకుడు అత్మహత్య

*మిర్యాలగూడ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త*



మిర్యాలగూడ రైల్వే స్టేషన్ పరిధిలో గురువారం చల్లా కళ్యాణ్(27) అనే యువకుడు రైలుకిందపడి అత్మహత్యకు పాల్పడినట్లుమిర్యాలగూడ రైల్వే ఎఎస్ఐ బి.సుబ్బారావు తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలోని రాంనగర్ బందానికి చెందిన చల్లా లింగయ్య కుమారుడైనచల్లా కళ్యాణ్ స్థానికంగా నివాసముంటున్నాడు. 27ఏళ్ల వయస్సు వచ్చినప్పటికి వివాహం కాకపోవడంతో గత కొంతకాలంగా తీవ్ర మనస్థాపంతోఉన్నాడు. బుధవారం బంధువుల ఇంట్లో వివాహానికి హాజరైన కళ్యాణ్ ఇంటికి తిరిగి వచ్చాడు. మనస్థాపంతో గురువారం తెల్లవారుజామున రైలుకిందపడి అత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని తండ్రి లింగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ తెలిపారు.మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా అసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

## అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న కారు

*అడ్డగూడూరు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:*

ముందున్న వాహనాన్ని తప్పించబోయి కారు అదుపుతప్పి డివైడర్ ఢీకొనడంతో ఓ మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మోత్కూర్ మండలం మూశిపాట్ల గ్రామానికి చెందిన వంగరీ సత్యనారాయణ తన బంధువులు పెండం వెంకన్న, పెండం గౌరమ్మ, ఇద్దరు చిన్న పిల్లలతో కలిసి గురువారం సూర్యాపేట నుంచి స్వగ్రామానికి బయలుదేరారు. బొడ్డుగూడెం స్టేజి వద్దకు రాగానే వారి కార్ ముందు ఉన్న ద్విచక్ర వాహనాన్ని ఓవర్ టెక్ చేయబోయి అదుపుతప్పి డివైడర్ భారీగేట్లను ఢీ కొట్టింది. ఇందులో ప్రయాణిస్తున్న గౌరమ్మకు తలకు గాయాలయ్యాయి స్థానికులు 108కు సమాచారం అందించి ఆస్పత్రికి తరలించారు.

## బచ్చు రమాదేవి మనోహర్ తనయుడు శివ గణేష్ పుట్టినరోజు వేడుకలు

*పెద్దవూర ఏప్రిల్ 24 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని భాను ఎలక్ట్రానిక్ యజమాని శ్రీ బచ్చు రమాదేవి మనోహర్ దంపతుల కుమారుడు బచ్చు శివ గణేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షర కిరణం మానసిక దివ్యాంగుల ఆనంద నిలయంలో పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని రెండు ఫ్యాన్లను బహుకరించారు. ఈ సందర్భంగా బంధువులు, స్నేహితులు ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్ల సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిల్లాలని కోరుకున్నారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలి

నడిగూడెం, ఏప్రిల్ 24, (ప్రభాతవార్త): త్వరలో కేంద్రం చేపట్టనున్న జనగణన లో కులగణన చేపట్టి ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన రత్నవరం గ్రామం లో బీసీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ఐదు శాతం కూడా లేని వారికి పది శాతం రిజర్వేషన్ కల్పించడం ఏమిటని, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు శాపంగా మారాయని 2021 నుంచి జీవో నెంబర్ 33 ద్వారా తెలంగాణలో ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ అమలు కావడం వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలను గత కొంత కాలంగా నిశితంగా పరిశీలిస్తే బీసీ ఉద్యమాలు ఊపందుకున్న విషయం స్పష్టం అవుతుందని, గతంతో పోలిస్తే బీసీల మధ్య మానసికమైన ఐక్యత ఏర్పడిందని అది ఉద్యమ రూపం దాల్చితే ఫలితాలు ఎంతో సంతృప్తికరంగా ఉంటాయని, బీసీ ఉద్యమం అంటే ఏ ఒక్కరికో వ్యతిరేక ఉద్యమం కాదని అది కేవలం బీసీల హక్కుల సాధన కోసం చేస్తున్న ఉద్యమాలు అని, ఇప్పుడు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అలాగే అన్ని రాజకీయ పార్టీలు అన్నీ బీసీ ఉద్యమకారులు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి జనగణనలో కుల గణన చేపట్టి ఏ జనాభా నిష్పత్తి ఎంత ఉంటే వారికి అంతే నిష్పత్తిలో రాజకీయ రిజర్వేషన్ ఏర్పాటు చేయడమే పరిష్కారం మార్గం అని అలా చేయకపోతే ఈ స్వతంత్ర భారతదేశంలో ఓబీసీలు మోసపోయిన ప్రజలు గానే చరిత్రలో మిగిలిపోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో త్వరలో అన్ని జిల్లాల్లో జనగణనలో కులగణన చేపట్టాలని రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించనున్నట్టు ధనుంజయ నాయుడు తెలిపారు. ఆయన వెంట జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఇనుగుర్తి వెంకటరమణాచారి నియోజకవర్గ అధ్యక్షుడు నిగిడాల వీరయ్య మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు మండవ నాగమణి నాయకులు యలగొండ నాగేశ్వరరావు ఉన్నారు.



# బాల విజ్ఞాన మేళా సమ్మర్ క్యాంపు ప్రారంభం

మునగాల ఏప్రిల్ 24 (ప్రభాతవార్త) గ్రామీణ ప్రాంత విద్యార్థుల సహజ మేధో వికాసానికి సమ్మర్ క్యాంపులు దోహదం చేస్తాయని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు గోళ్ళమూడి రమేష్ బాబు అన్నారు. మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఏర్పాటు చేసిన బాల విజ్ఞాన మేళా సమ్మర్ క్యాంపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు సమ్మర్ క్యాంపులో పాల్గొని తమ సృజనాత్మక ఆలోచనలు పెంపొందించుకొనుట ద్వారా వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సైన్స్ ఫోరం, సువెన్ మొబైల్ సైన్స్ ల్యాబ్ సంయుక్త నిర్వహణలో 10 రోజుల పాటు పూర్తి ఉచితంగా నిర్వహించే ఈ సమ్మర్ క్యాంపు లో సరదా సైన్స్ ప్రయోగాలు, ఫన్ గేమ్స్, క్రియేటివ్ క్రాఫ్ట్ మేకింగ్, ఒరిగామి తదితర అంశాలలో శిక్షణ ఇస్తున్నట్లు క్యాంప్ ఇన్చార్జి గా అంబటి సత్యనారాయణ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే కాకుండా ప్రైవేటు పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులు ఈ సమ్మర్ క్యాంప్ లో ఉచితంగా పాల్గొనవచ్చని తెలిపారు. సమ్మర్ క్యాంప్ ప్రారంభ వేడుకలలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సైన్స్ ఫోరం నేతృత్వంలో నిర్వహించిన ఫన్ సైన్స్ ఎక్స్పెరిమెంట్స్ విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా



మేడ్చల్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ సంధ్యాల కోటిరెడ్డి నిర్వాహకులను ఫోన్ ద్వారా అభినందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మాధవ రెడ్డి, జన విజ్ఞాన వేదిక సూర్యాపేట జిల్లా సీనియర్ నాయకులు వల్లపట్ల దయానంద్, తల్లాడ రామచంద్రయ్య, మల్లికార్జున్, అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ రిసోర్స్ పర్సన్స్ వీరేష్, వెంకటేశ్వర్లు, స్వరూప, గురవయ్య విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ భారతీ ట్రస్టు సేవలు అభినందనీయం



కోదాడ, ఏప్రిల్ 24, (ప్రభాతవార్త): స్వర్ణ భారతి ట్రస్ట్ చేస్తు న్న సేవలు అభినంద నీయమని తహసీల్దార్ వాజిద్ అన్నారు. గురువారం రంగా థియేటర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన హైటెక్ చలివేంద్రం వద్ద దాతలు పందిరి సత్యనారాయణ, షర్మిల 31వ వివాహ వార్షికోత్స వం సందర్భంగా వారి సహకారంతో పాదచారులకు చల్లటి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజలు దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు దాతలు ముందుకు వచ్చిచేయూతనందించడం అభినంద నీయం అన్నారు. ఈ కార్యక్రమంలో గరినె శ్రీధర్, ట్రస్ట్ ప్రధాన కార్య దర్శి చారుగండ్ల రాజశేఖర్, కార్యనిర్వాహక అధ్యక్షులుఒరుగంటి కిట్టు, ఉపాధ్యక్షు లు యాద సుధాకర్, సభ్యులు గుడు గుంట్ల సాయి, వెంకటరమణ, సుధా కర్, శ్రీనివాసరావు, హైమావతి, రంగారావు, సురేందర్, రామకృష్ణ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో రేషన్ డీలర్లకు పని కల్పించాలి

మునగాల ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)



జాతీయ ఉపాధి హామీ పథకంలో రేషన్ డీలర్లకు పని కల్పించాలని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధం సైదులు మండల రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్ష ,కార్యదర్శులు కేశగాని రమ ఆంజనేయులు, మిట్ట గపుల సైదులు కోరారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేషన్ డీలర్లు కమిషన్ ప్రాతిపదికన మాత్రమే పనిచేస్తున్నారని చిన్న చిన్న గ్రామాల్లో నెలవారీగా వారికి కనీసం 6000 కూడా కమిషన్ రాని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. తాము కాంట్రాక్ట్ బేసిక్ లోను ప్రభుత్వ జీతంతోనో జీవనం గడపడం లేదని కమిషన్ బేసిక్ తో వచ్చే కమిషన్ తో కుటుంబాలు గడవని పరిస్థితి నెలకొందన్నారు. కొన్ని మండలాల్లో ఉపాధి హామీ పనులు అనుమతిస్తున్నా మునగాల మండలంలో పనులు కల్పించకపో వడం విడ్డూరంగా ఉందన్నారు . ఈ విషయమై ఫోన్ ద్వారా సూర్యాపేట జిల్లా డి ఆర్ డి ఓ కు పని కల్పించాలని కోరగా సానుకూలంగా స్పందించి కల్పిస్తామని తెలిపినట్లు చెప్పారు. వెంటనే డీలర్లకు,కుటుంబ సభ్యులకు పని కల్పిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. అధికారులు తక్షణమే ఉపాధి పనులు డీలర్లకు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు

# ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ న్యాయవాదుల విధుల బహిష్కరణ

కోదాడ ఏప్రిల్ 24, (ప్రభాతవార్త) :



జమ్మూకాశ్మీర్ లోని పహల్ గాం లో టూరిస్టులపై జరిగిన ఉగ్రవాదుల దా దులను నిరసిస్తూ గురువారం స్థానిక కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపి,ఉగ్రదాడుల్లో మృతి చెందిన వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ అకారణంగా అమాయక టూరిస్టులపై ఉగ్రవాదుల దాడిని ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలన్నారు. ప్రశాంత జమ్మూకాశ్మీర్ లో పెరిగిన పర్యాటక రంగాన్ని దెబ్బతీయడానికి,ఉగ్రవాద మూకలు వికృతంగా వ్యవహరించారని అన్నారు. ఉగ్రవాదుల దాడులలో మరణించిన మృతుల కు ఘన నివాళులు అర్పించి, వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఉయ్యాల నర్సయ్య,కోదూరు వెంకటేశ్వరరావు, బండారు రమేష్, మేకల వెంకటరావు, పాలేటి నాగేశ్వరరావు, వేజెళ్ల రంగారావు, శరత్ బాబు, ఈదుల కృష్ణయ్య,రామిరెడ్డి, గట్ల నర్సింహారావు , వి.ధనలక్ష్మి ,చలం పాల్గొన్నారు.

## ఉగ్రదాడి అమరులకు ప్రజా వేదిక నివాళులు

కోదాడ, ఏప్రిల్ 24, (ప్రభాతవార్త):



జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడికి నిరసనగా పట్టణం లో ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. గురువారం బస్టాండ్ వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి శాంతియుతంగా ర్యాలీ తీసి అమరులైన భారత పౌరుల ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు. ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి బడుగుల సైదులు, తిరపయ్య, ముత్తవరపు రామా రావు, హరికిషన్, సలీం షరీఫ్, నరసింహారావు, ఉదయగిరి,ఖాజా మియా, జానకిరామ్, బాబు, జి ఎల్ ఎన్ రెడ్డి, గోదేశీ రామారావు, రామ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.




# పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు



నడిగూడెం, ఏప్రిల్ 24, (ప్రభాతవార్త): గ్రామాల అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఎంపీడీవో దాసరి సంజీవయ్య అన్నారు. గురువారం నడిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం నందు నిర్వహించిన పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలలో పాల్గొని మాట్లాడుతూ 93 వ రాజ్యాంగ సవరణ ద్వారా 1993 ఏప్రిల్ 24 నవంచాయతీరాజ్ దినోత్సవం అమల్లోకి వచ్చిందన్నారు. పంచాయతీరాజ్ దినోత్సవ ఆవశ్యకతను గురించి తెలిపారు.గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడమే పంచాయతీరాజ్ వ్యవస్థ ఉద్దేశమన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు ఎక్కువగా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి అన్నారు. మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో ఈ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.అనంతరం పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి, ప్రజలు పాల్గొన్నారు.

## మేడే వేడుకలు విజయవంతం చేయాలి

నడిగూడెం, ఏప్రిల్ 24, (ప్రభాతవార్త): మే ఒకటి నుంచి వారం రోజులపాటు గ్రామాల్లో నిర్వహించే మేడే వేడుకలను విజయవంతం చేయాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లం కొండ సత్యనారాయణ అన్నారు. ప్రచారం నిర్వహిస్తూ వివిధ కార్మిక సంఘాలను చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు. కార్మికులంతా సమస్యల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్మికులకు సమగ్ర చట్టాన్ని తీసుకొచ్చి అమలు చేయాలన్నారు. కార్మికుల చట్టాలు పూర్తిస్థాయిలో అమలు జరగడం లేదన్నారు. పనికి తగిన వేతనాలు చెల్లించటం లేదని ముఖ్యంగా పారిశ్రామిక రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందన్నారు. కార్మికులు పనులు చేయకపోతే ఏ ఒక్క పరిశ్రమ ముందుకు సాగదు అన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

నడిగూడెం, ఏప్రిల్ 24, (ప్రభాతవార్త): గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు. జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం ఎండబోసి రోజులు గడుస్తున్నా కొనుగోలు చేయడంలో జాప్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలు ఈదురు గాలులకు తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం సేకరణ సక్రమంగా చేయడం లేదని వర్షం కురిస్తే ధాన్యం తడిసి అక్కడే మొలకెత్తుతుందన్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే తాము తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని రైతులు అంటున్నారు. సన్నాల కొనుగోలులో కూడా ఇబ్బందులు కలుగుతున్నాయి అన్నారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి నష్టపోకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

## సంతాపం తెలిపిన నాయకులు

నడిగూడెం, ఏప్రిల్ 24, (ప్రభాతవార్త):



మండల కేంద్రమైన నడిగూడెం కు చెందిన కాసాని సత్యం(75) గురువారం వడదెబ్బకు మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతుడి పార్థివ దేహం పై పూల మాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు గడ్డం మల్లేష్ యాదవ్, కాసాని వెంకన్న, ఎలక రామిరెడ్డి, వల్లెపు శ్రీను, తిరుమలేష్ తదితరులు ఆయన మృతి పట్ల సంతాపం తెలిపారు.


# ప్రజాస్వామ్య రక్షణే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ లక్ష్యం

..బీబీనగర్, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త):

రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ అన్నారు.మండలంలోని రాఘవపురం గ్రామంలో జై భీం, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని అంబేద్కర్ గాంధీ పోలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



నాయకులు బండారి అగమయ్య గౌడ్, మాజీ సర్పంచ్ రక్తని కృష్ణ, మాజీ ఉప సర్పంచ్ అంబటి చంద్రయ్య, మాజీ వార్డు సభ్యులు సిద్దగోని శ్రీకాంత్ గౌడ్, రక్తని మల్లేష్, మేకల కుమార్, పొట్టోళ్ళ సత్యనారాయణ, బుయ్య నారాయణ, మేకల శివ, అంబటి భాస్కర్, బాలయ్య, శ్రీశైలం, బాల్ రెడ్డి, పొట్ట కృష్ణ, మహేష్, నగేష్, మల్లేష్, అజయ్, స్వామి మరియు తదితరులు పాల్గొన్నారు..



భువనగిరి వార్త

## ఆర్థిక సహాయం అందజేత

ఆత్మకూరు (ఎం) ఏప్రిల్ 24 (ప్రభాతవార్త):



మండలంలోని కోరటికల్ గ్రామానికి చెందిన కోల ఉప్పలయ్య తల్లి కోల లక్ష్మమ్మ అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. వారి కుటుంబాన్ని గ్రామ తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ పరామర్శించి కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరీదీప్ రెడ్డి సహకారంతో రూ.5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు నరకుడు బిందెల సైదులు, మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం, సెక్రటరీ జనరల్ చుంచు శ్రీనివాస్, బీఆరెస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, మండల కార్యదర్శి సోలిపురం రాంరెడ్డి, కోరటికల్ పాల ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్ చుంచు మల్లయ్య, తాజా మాజీ వార్డు సభ్యులు చుంచు చంద్రయ్య, కట్టెకోల చిన యాదయ్య, సయ్యద్ బిక్కు, మహేశ్వరం మధుసూదన్, శ్రీరాముల క్రిష్ణహరి, కట్టెకోల ఇస్తారి, బెజ్జరబోయిన లక్ష్మణ్, కుమ్మరికుంట్ల యాదగిరి, జోగు నరేష్ , నరుకుడుబిందెల అంజయ్య, చుంచు నర్సయ్య, రంగు మల్లయ్య, చుంచు రాజయ్య, బొంత విగ్నేష్, కోల ముత్తయ్య పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియం చేసుకోవాలి

బీబీనగర్, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త):



ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ చింతల శ్రీనివాస్ రెడ్డి లు పేర్కొన్నారు. మండలంలోని రాఘవాపురం, రుద్రవెల్లి గ్రామాల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి చేస్తోందని, పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారు ఆగమయ్య గౌడ్,రక్తని కృష్ణ,గుంటిమిది అశోక్, అంబటి చంద్రయ్య, సిద్దగోని శ్రీకాంత్ గౌడ్, జానీ, తొర్పునూరి రవి,అంబటి నగేష్,రక్తని మల్లేష్, పాములపర్తి కృష్ణ, మేకల కుమార్, మేకల బాబు, కోర్ని రమేష్, కొమ్ము మధు, గుంటిమిది బుచ్చయ్య,తెలజూరి బిక్షపతి,మేకల శివ,రక్తని జంగయ్య,కొక్కల కొండా బాలయ్య, పబతి వెంకయ్య, చింతల స్వామి తదితరులు పాల్గొన్నారు. గూడూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బద్దం అంజిరెడ్డి, గడ్డం బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పాలకూర శ్రీనివాస్ గౌడ్, యువజన విభాగం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి నాయకులు బింగి శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి, రైతులు బద్దం మేఘారెడ్డి, నోముల బాల్ రెడ్డి, వనం సత్యనారాయణ గౌడ్, నోముల రామ్ రెడ్డి, బద్దం కృష్ణారెడ్డి, గడ్డం నరేందర్ రెడ్డి, దవాడి శ్రీనివాస్, గడ్డం నరేందర్ రెడ్డి, బింగి సాయిలు, తుపాకి శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. మక్త అనంతరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ డైరెక్టర్ చింతల శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈవో శివకుమార్ నాయకులు ధర్నా బోయిన కిలందర్, ధర్నా బోయిన జంగయ్య, బింగి ఐలయ్య, బాలబోయిన బాల నరసింహ్మ, గ్యార వెంకటేష్, ధర్నా బోయిన మహిపాల్, రాములు, పడమటి అంజిరెడ్డి, బాల బోయిన బసవయ్య, కనక బోయిన నరసింహ్మ, దొంతర బోయిన వెంకటేష్, బండమీది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీ



అడ్డగూడూరు, ఏప్రిల్ 24 (ప్రభాత వార్త):

మండలంలోని కోటమర్తి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదంతో ఆ సంఘం మండల కోఆర్డినేటర్ చిగుళ్ల గంగరాజుతో కలిసి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎస్సీ కాలనీ నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జోజి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, నాయకులు చిరంజీవి, సోమన్న, విద్యాసాగర్ సత్యనారాయణ, సోమనారాయణ, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 24 (ప్రభాతవార్త):

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.వెంకన్న అన్నారు. గురువారం మండలంలోని కొరటికల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిర్వహించిన బడి బాట కార్యక్రమాన్నికి గ్రామ మహిళా సంఘ బంధం అధ్యక్షురాలతో సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, పాఠశాల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. విద్యార్థులకు ప్రభుత్వం కల్పించిన డిజిటల్ టీవీలు, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ విద్యను సద్వినియోగం చేసుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని ఉన్నారు. ఒత్తిడి లేని విద్య, సామాజిక విలువలతో కూడిన బోధన, ఆరోగ్యకరమైన విశాలమైన తరగతి గదులు, క్రీడలకు



మైదానం ఉన్న ప్రభుత్వ బడిలో ప్రభుత్వము కల్పించే వివిధ ప్రయోజనాలను విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ఫక్కిరయ్య, మండల సంఘ బంధం అధ్యక్షురాలు మొలుగురి లక్ష్మి, ఉపాధ్యాయులు స్వామి, రవి, వరప్రసాద్, శ్రీనివాస చారి, అనురాధ, వెంకటేశం, నామాల రాజు, వెలుగు సీసీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఐజేయు ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన

భువనగిరి రూరల్ ఏప్రిల్ 24 (ప్రభాతవార్త

:కాశ్మీర్లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా గురువారం జిల్లా కేంద్రంలని ఫ్రెండ్స్ చౌరస్తాలో టియుడబ్ల్యు జె ( ఐ జె యు) ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా అధ్యక్షులు యంబ నరసింహ,పట్టణ ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు మరికొండ మల్లేష్, పాములపర్తి లక్ష్మీనారాయణ, కార్యదర్శి కందుల శ్రీనివాస్,జర్నలిస్టులు. చెన్నయ్య, జోగు సతీష్, కందుల శ్రీనివాస్, కూరెళ్ల మల్లేష్,ఎండి రఫిక్, గడసందుల నాగరాజు, జి శ్రీధర్,దేవరపల్లి శ్రీనివాస్ రెడ్డి, నిమ్మల సురేష్, కోనేటి చంద్రమౌళి, ఎండి జాకీర్, బండారి జగదీశ్వర్ తదితరులు పాల్గున్నారు.



## ఓపెన్ జిమ్ పరికరాలు ధ్వంసం

బీబీనగర్, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త):



మండలంలోని భట్టుగూడెం గ్రామంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పరకరాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసారు. గురువారం గ్రామ పంచాయతి కార్యదర్శి సత్తిరెడ్డి ధ్వంసమైన ఓపెన్ జిమ్ ను పరిశీలించి ధ్వంసం చేసిన వారిని గుర్తించాలని కోరుతూ స్థానిక పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేసారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయండి

మోత్కూర్ ఏప్రిల్ 24 (ప్రభాతవార్త

దాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అడిషనల్ జిల్లా కలెక్టర్ వీరారెడ్డి ఆదేశించారు. గురువారం మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వడ్ల కొలుగోలు కేంద్రం సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు సమస్యలు ఎదురుకాకుండా త్వరగా ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఆర్డీవో కృష్ణారెడ్డి,సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, ఏవో కీర్తి, సీఈవో వరలక్ష్మి, నాణ్యత పరిశీలన అధికారి గోపి నాదు, ఇన్చార్జి కిషన్ రావు, అఖిలు, సందీప్ రైతులు పాల్గొన్నారు






# పర్యాటకుల మీద ఉగ్రదాడిని ఖండించండి

**శాంతి భద్రతల విషయంలో కేంద్ర ప్రభుత్వం నిరక్ష్య వైఖరి తగదు**

**మరణించిన వారి కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలి.**

**సిపిఎం, డివైఎఫ్ఐ, సిఐటియు నాయకుల డిమాండ్**

**మునుగోడు ఏప్రిల్ 24 ప్రభాత వార్త** కాశ్మీర్ లో పర్యాటకుల మీద జరిగిన ఉగ్రవాదుల దాడులను ఖండించాలని, అమాయక ప్రజల మీద ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, డివైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి అన్నారు. కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడులకు నిరసనగా గురువారం మండల కేంద్రంలో డివైఎఫ్ఐ, సిపిఎం, సిఐటియు మండల కమిటీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఉగ్రవాద కాల్పుల్లో చనిపోయిన పర్యాటకులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వము కాశ్మీర్ ప్రజలతో పాటుగా దేశ ప్రజలకు కూడా రక్షణ కల్పించడంలో విఫలమైందని.దేశంలో శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయని ఉగ్రవాదం మీద ఉక్కు పాదం మోపుతామని, దేశంలో ఎక్కడా కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకుంటున్నామని మోడీ, అమిత్ షాలు గొప్పలు చెబుతున్నారు తప్ప ఆచరణకు ఆమడ దూరంలో వారి ఆలోచనలు ఉన్నాయని విమర్శించారు. ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్నటువంటి సంస్థల పట్ల కఠినంగా వ్యవహరించి ఉగ్రవాదాన్ని తరిమికొట్టాలని దేశ సమైక్యత,సమగ్రత కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, ప్రాణ



నష్టాలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం రక్షణ చర్యలు తీసుకోవాలని, కాశ్మీర్లో శాంతి నెలకొల్పాలని ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలు, యువకులు మేధావులు తమ స్థాయిలో స్పందించి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, సిఐటియు చండూరు మండల కన్వీనర్ జేరిపోతుల ధనుంజయ,సిపిఎం మండల కమిటీ సభ్యులు వడ్లమూడి హనుమయ్య, యాసరాని శ్రీను, మిరియాల భరత్,కొంక రాజయ్య, దేవగోని రాజు, కాంతయ్య,డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి నరేష్, టౌన్ కార్యదర్శి యాట శ్రీకాంత్, నాయకులు నారగోని నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం విప్లవాత్మక చట్టం

**....ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి**





**మర్రిగూడ,24ఏప్రిల్,ప్రభాతవార్త:** భూ భారతి చట్టం దేశంలోనే ఒక విప్లవాత్మక చట్టమని మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా గురువారం మర్రిగూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల ఎంతోమంది రైతులు వారి సమస్యలను పరిష్కరించుకోలేక ఇబ్బందులు పడ్డారని అన్నారు.భూమికి రైతుకు అవినాభావ సంబంధం ఉంటుందని,భూములను నమ్ముకొని ఎంతో మంది బ్రతుకుతున్నారని,అలాంటి భూములకు సంబందించిన సమస్యలను తీర్చడంలో గత ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకుని నేడు ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిదంగా భూ భారతి వంటి విప్లవాత్మకచట్టం తీసుకువచ్చిందన్నారు.ఈ చట్టంద్వారా 99 శాతం సమస్యలు తహసీల్దార్,ఆర్డీవో స్థాయిలో పరిష్కరించబడతాయని తెలిపారు.భూముల విషయంలో రైతులకు అన్యాయం జరిగితే సహించేదిలేదని,అలా ఎవరైనా ఇబ్బందులకు గురైతే తన దృష్టికి తీసుకురావాలన్నారు.ఈ చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు అన్ని మండలాల్లో అవగాహన సదస్సులను నిర్వహిస్తుందని తెలిపారు.ఈ చట్టం అమలులో ప్రతి గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారిని,లైసెన్స్ సర్వేయర్లను నియమిస్తున్నట్లు తెలిపారు.అందరికీ అందుబాటులో ఉండే విదంగా,పారదర్శకంగా ఉండేవిదంగా ఈ భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని ,ఈ చట్టంపై అవగాహన కల్పించుకొని సద్వినియోగం చేసు కోవాలని కోరారు.శివన్నగూడెం రిజర్వాయర్‌ను నిర్మిస్తే నియోజకవర్గంలో 2లక్షల ఎకరాలకు సాగునీరు అంది సస్యశ్యామలం అవుతుందని, అలాంటి ప్రాజెక్టు 2 సంవత్సరాల్లో పూర్తి చేస్తామని అన్నారు.ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే తన లక్ష్యమన్నారు.శివన్నగూడెం కింద 4గ్రామాలు ముంపుకు గురికాగా,90శాతం పునరావాసం పూర్తి చేశామని,కేవలం 10శాతం మంది మాత్రమే ఉన్నారని,బాధితులకు తప్పని సరిగా న్యాయం చేస్తామని ఆయన వెల్లడించారు.కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ధరణిలో పరిష్కారంకాని ఎన్నో సమస్యలు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతాయని అన్నారు.గతంలో ధరణిలో ఉన్నప్పుడు మ్యుటేషన్ కోసం ధరఖాస్తు చేసుకుంటే చాలామందికి కాలేదని,కానీ ఇప్పుడు 30రోజుల్లో మ్యుటేషన్ కాకుంటే 31వ రోజున ఆటోమెటిక్‌గా అవుతుందని తెలిపారు.భూ సమస్యల పరిష్కారం కోసం రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని,రికార్డుల సవరణలు చేసే అవకాశం ఇందులో ఉందన్నారు.రిజిస్ట్రేషన్ సమయంలోనే భూమిని సర్వే చేయించి మ్యాప్‌తో సహా పట్టా పాస్ బుక్‌లో ఎక్కించేవిదంగా భూ భారతిలో ఉందని తెలిపారు.రైతుల భూ సమస్యల సర్వే గురించి ప్రతి రెవెన్యూ విలేజికి నలుగురు లైసెన్స్ సర్వేయర్లను రాష్ట్ర ప్రభుత్వం నియమించనుందని తెలిపారు.ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూముల వివరాలన్నింటినీ ఆ గ్రామ పరిధిలో ప్రదర్శించడం జరుగుతుందని, ఎవరైనా ఆ జాబితాను పరిశీలించిన తరువాత సవరణ అవసరం ఉంటే ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.శివన్నగూడెం నియోజకవర్గ పునరావాస కేంద్రాల లబ్దిదారులకు చింతపల్లిలోనే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇస్తామని ఆమె వెల్లడించారు.డిసిసిబి అధ్యక్షులు కుంభం శ్రీనివాస్‌రెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి,తహసీల్దార్ శ్రీనివాస్,మాజీ జెడ్పీటిసిలు,మార్కెట్ కమిటీ చైర్మన్‌లు పలువురు ఈ అవగాహన సదస్సులో మాట్లాడారు.మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ అలివేలు, ఇతర ప్రజా ప్రతినిధులు,అధికారులు ఈ అవగాహన సదస్సుకు హాజరయ్యారు.

## భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం మంచి అవకాశం

**...కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నాంపల్లి,24ఏప్రిల్,ప్రభాతవార్త:** భూ సమస్యలను భూ భారతి చట్టం మంచి అవకాశమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.నాంపల్లి మండల కేంద్రంలో భూభారతి చట్టం 2025పై రైతులకు గురువారం అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ధరణిలో గుర్తించిన లోపాలన్నింటిని భూ భారతి ద్వారా సరి చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు.జూన్ 2 నుండి ఈ చట్టం అందుబాటులోకి రానుందని,రైతులు వారి భూములకు సంబందించిన సమస్యలు పరిష్కరించుకునేందుకు ధరఖాస్తు చేసుకోవాలన్నారు.ధరణిలో వీఆర్వో వ్యవస్థను తీసివేడం జరిగిందని దీనివల్ల ఇబ్బందులు ఏర్పడటం జరిగిందని,తిరిగి రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రతి గ్రామానికి ఒక పాలనాధికారిని నియమించనున్నట్లు తెలిపారు.జిల్లాలో 33 మండలాలు ఉండగా,12మంది సర్వేయర్లు మాత్రమే ఉన్నారని,ఎవరికైనాభూ సమస్యలు ఏర్పడినప్పుడు సర్వేయర్ల కొరత ఉందని, ఇలాంటి సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వమే లైసెన్స్ సర్వేయర్లను నియమించి సమస్యను తీర్చనున్నట్లు వెల్లడించారు.సాదా బైనామా ఇతర సమస్యలు పరిష్కరించేందుకు భూ భారతిలో ఆర్డీవోకు అధికారం ఉందని,అదేవిదంగా 90శాతం సమస్యలు తహసీల్దార్ తోనే పరిష్కారం అయ్యే అవకాశం ఉందని తెలిపారు.రైతులు రుణాలకోసం బ్యాంకులో భూమి కాగితాలు,ఇతర డాక్యుమెంట్లు సమర్పించనవసరం లేదని,భూ భారతి పోర్టల్ ఆన్‌లైన్‌లో నమోదు అయిన వివరాల ఆధారంగా రుణం ఇవ్వడం జరుగుతుందన్నారు. భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.నాంపల్లి మండలంలో ఆర్ఐని నియమించడం జరిగిందని వెల్లడించారు.పిఏసిఎస్ చైర్మన్ నర్సిరెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టంవల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని,అధికారులు రైతులకు న్యాయం చేసేవిదంగా కృషి చేయాలని కోరారు.చండూరు ఆర్డీవో శ్రీదేవి మాట్లాడుతూ భూ భారతి చట్టం ఉపయోజనాలను వివరించారు.ఈ సందర్భంగా రైతులు భూములకు సంబందించిన సమస్యలను వివరించారు.అంతకుముందు తహసీల్దార్ దేవ్‌సింగ్ భూభారతి చట్టంలోని సెక్షన్లు,ఇతర అంశాలపై రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి,సర్వే లాండ్ రికార్డ్ ఏడి శ్రీనివాస్,ఎంపిడివో శర్మ,ఇతర శాఖల అధికారులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ఆకస్మిక తనిఖీ..

**డిఆర్డిఓ శేఖర్ రెడ్డి**

**మునుగోడు ఏప్రిల్ 24 ప్రభాత వార్త** మునుగోడు మండల పరిధిలోని కొంపల్లి గ్రామంలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిఆర్డిఓ శేఖర్ రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో నిర్వహిస్తున్న మెంటెనెన్స్ బుక్స్‌ను ఆయన సరిచూసారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించిన తర్వాత, కొనుగోలు చేసిన ధాన్యానికి బిల్లులు త్వరితగతిన సబ్మిట్ చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అలాగే, తాలు లేకుండా, సరైన తేమ శాతం ఉండే విధంగా తూర్పార పట్టిన తరువాతే ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. ధాన్యం దళారులకు అమ్మి నష్టేట మునుగోద్దని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం మైసేశ్వరరావు, సిసి అంజయ్య, గ్రామ సంఘం అధ్యక్షురాలు, వివోఏలు, రైతులు ఉన్నారు.



## బంగారు మైసమ్మకు ప్రత్యేక పూజలు

**....గంగిడి మనోహర్‌రెడ్డి**

**చండూరు రూరల్,24ఏప్రిల్,ప్రభాతవార్త:** చండూరు మండలంలోగల దోనిపాముల గ్రామంలో శ్రీ బంగారు మైసమ్మ తల్లి సప్తమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో గరువారం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చండూరు మండల బిజెపి అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు పందుల సత్యంగౌడ్, బిజెపి సీనియర్ నాయకులు బొబ్బల మురళి మనోహర్‌రెడ్డి,బిజెవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి, ఆలయ కమిటీ చైర్మన్ నారాయణ,మండల నాయకులు పడసనబోయిన శ్రీను,మాదగోని వెంకన్న, నలపరాజు యాదగిరి,దాసరి శంకర్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



# నకిరేకల్ మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలన

**సిపిఎం మండల పార్టీ మరియు రైతు సంఘం నాయకులు**

**నకిరేకల్. ప్రభాత వార్త .ఏప్రిల్ 24** నకిరేకల్ మండలం కేంద్రంలో నెల్లిబండ గ్రామంలో పిఎసిఎస్సి ఆధ్వర్యంలో నడుస్తున్న దాన్యం కొలుగోలు కేంద్రాన్ని పార్టీ మండల కమిటీమరియు రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలన చేయడం జరిగినది ఈ సందర్భంగా రైతు సంఘం మాజీ జిల్లా కమిటీ సభ్యులు యానాల కృష్ణారెడ్డి మరియు పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని కల్లాలలో నిలువ లేకుండా వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కాంటాలు పెట్టి తరలించాలని అన్నారు మరియు అదే విధంగా అకాల వర్షాలు వచ్చి నా ధాన్యాన్ని కూడా ఎలాంటి షరతులు లేకుండా కాంటాలు పెట్టాలని రైతులని ఇబ్బంది పెట్ట కుండా కావలసిన హమానీలను తెప్పించుకొని వెంట వెంటనే తరలించాలని అన్నారు అదేవిధంగా రైతులకు తాగునీరు టెంట్లు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ టౌన్ కార్యదర్శి కొంటెపాక వెంకటేశ్వర్లు పార్టీ సీనియర్ నాయకులు బచ్చుపల్లి ప్రకాశరావు



రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు గింజల లక్ష్మి ్మ మండల రైతు సంఘం అధ్యక్షులు యానాల వెంకట రంగారెడ్డి గురుజస్వరూప ఒంటెపాక కృష్ణ ఏర్పుల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




# బిజెపి ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామ వికలాంగుల చైతన్య కార్యక్రమం

**గోలి ప్రభాకర్ బిజెపి రాష్ట్ర నాయకులు**



**ప్రభాతవార్త నకిరేకల్ ఏప్రిల్ 24** నల్గొండ జిల్లా పరిధిలోని జాతీయ బ్యాంకులలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో అర్హులైన వికలాంగులకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర నాయకులు తెలంగాణ వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గోలి ప్రభాకర్ అన్నారు, బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామ గ్రామాన వికలాంగుల చైతన్య కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం నకిరేకల్ మండలంలోని చందంపల్లి గ్రామంలో ఆయన పర్యటించారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలు అమలుకై దరఖాస్తులు స్వీకరించారు, ఈ సందర్భంగా గోలి ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సబ్సిడీ ఋణ పథకాలలో వికలాంగులకు లబ్ది చేకూర్చడంలో బ్యాంకులు నిరక్ష ్యం చేస్తున్నాయి అన్నారు, కేంద్రంద్వారా అనేక పథకాలు ఉన్నాయి అని వాటిలో చాలా మంది వికలాంగులు దరఖాస్తు చేస్తున్నప్పటికి వారికి బ్యాంకు అధికారులు మంజూరు చేయడంలో నిరక్ష ్యం చేస్తున్నారు అని విమర్శించారు,బ్యాంకు ఉన్నత అధికారులు తగు చర్యలు తీసుకుని అర్హులైన వారికీ లబ్ది చేకూర్చాలని కోరారు ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బుడిగె సైదులు, తదితర వికలాంగులు

# జన జాతరను విజయవంతం చేయాలి

*చిట్యాల, ఏప్రిల్24, ప్రభాతవార్త*



జిల్లా కేంద్రంలో ఈ నెల 28న జరిగే పూలే, అంబేడ్కర్ జన జాతర ను విజయవంతం చేయాలని కెవిపియస్ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు బాబురావు విజ్ఞప్తి చేశారు. గురువారం కెవిపియస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జన జాతర కరపత్రాలు విడుదల చేశారు. పూలే, అంబేద్కర్ జన జాతర సందర్భంగా ఆట, పాట, మాట కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపియస్ మండల నాయకులు గాదె ఎల్లేష్, జిట్ట కుమార్, చింత నగేష్, జడల రాములు, రుద్రావరం లింగయ్య, యాదయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాటసారులకు మజ్జిగ పంపిణీ

*చిట్యాల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త*

శ్రీ సత్యసాయి ఆరాధన సందర్బంగా చిట్యాల లోని శ్రీసత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో గురువారం బాటసారులకు మజ్జిగ ను పంపిణీ చేశారు. ఈసందర్బంగా భజన మండలి సభ్యులు మాట్లాడుతూ వివిధ పనులపై వెళ్లే బాటసారులకు ఎండ నుండి ఉపశమనం కలిగేలా మజ్జిగను పంపిణీ చేశామన్నారు. దాహార్తిని తీర్చడం మంచి కార్యమని, సత్యసాయిబాబా సేవ కార్యక్రమాలను చేస్తూ సేవకులను, భక్తులను కూడా సేవలు చేయాలని సూచించా రని అయన చూపిన మార్గం లో తాము పయనిస్తున్నామన్నారు. మజ్జిగ తాగడం వళ్ల ఎండ నుండి వేడిని తగ్గించి ఆరోగ్యం గా ఉండేలా చేస్తుందన్నారు. కార్యక్రమం లో చందా నాగలక్ష్మి ్మ, పద్మజ, జ్యోతి,



జయ స్పందన, పద్మ, విజయ, జనమ్మ, చక్రమ్మ, వేణుమాధవ్

# క్రెడాయ్ ప్రెసిడెంట్ ఎలెక్ట్ గుమ్మి రాంరెడ్డి కి ఘనసన్మానం

*చిట్యాల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త*



క్రెడాయ్ జాతీయ కార్యవర్గంలో ప్రెసిడెంట్ ఎలెక్ట్ గా ఎన్నికైన చిట్యాల వాసి గుమ్మి రాం రెడ్డిని చిట్యాల రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు.హైద్రాబాద్ కొండాపూర్ లోని ఆయన కార్యాలయంలో కలిసి, జ్ఞాపికను, పుష్ప గుచ్చాన్ని అందజేసి, శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు బొబ్బలి శివశంకర్ రెడ్డి, కోమటిరెడ్డి రాంరెడ్డి, వరకాంతం నరేందర్రెడ్డి, కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, ముప్పా శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి అమరెందర్ రెడ్డి, కాకులారపు బోర్రారెడ్డి, గంట శ్రీనివాసరెడ్డి, కొనతం సత్తిరెడ్డి, ఏనుగు సుధాకర్ రెడ్డి, యాస సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధిత చిన్నారికి వైద్య ఖర్చులు అందించి ఆపద్బాంధవ

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 24*

ఆపద్బాంధవ్ ఫౌండేషన్ లో భాగమైన ఆపద్బాంధవ్ హెల్పింగ్ హాండ్స్ ద్వారా ప్రతి నెల అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నపిల్లలకు వారి వైద్య ఖర్చులకు సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎప్రిల్ నెలకి సంబంధించి 35100/ రూపాయల ఆర్థిక సహాయం బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న కరీంనగర్ జిల్లా రామన్నపేట వాస్తవ్యులు అయినటువంటి కన్నం అరుణ్ రాజ్ మరియు మోనికల మూడు సంవత్సరాల కుమారుడు విష్ణువర్ధన్ కు వైద్య ఖర్చుల నిమిత్తం గురువారం నల్లగొండ టూ టౌన్ ఎస్ఐ మానస మేడం గారి చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు పంజాల శశి కుమార్,ఉపాధ్యక్షులు పొట్టపాక గణేష్ (సంజు), ఫౌండేషన్ ట్రెజరీ శ్రీకాంత్ చారి,ఎగ్జిక్యూటివ్ నెంబర్ చిలుక వెంకటేష్ ,దూదిమెట్ల సాయికుమార్ ,జక్కల స్వప్న యాదవ్, అరుణ్ కుమార్, సహకార బ్యాంక్ మేనేజర్ రవీందర్, లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ నరేష్, అన్నపూర్ణ సేవా సమితి శ్రీకాంత్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆపద్బాంధవ్ ఫౌండేషన్ అధ్యక్షులు



శశి కుమార్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సహాయానికి సహకరించిన ఆపద్బాంధవు ఫౌండేషన్ మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ అలాగే ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో ఫౌండేషన్ తరపున అందించాలని కోరారు.

# ఫలితాల సమయంలో స్నేహితులుగా మెలగండి

## తల్లిదండ్రులకు విజ్ఞప్తిచేసిన ఎంఈఓ

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 24*



పరీక్షలు ముగిసి ఫలితాలు వులువడే సమయంలో అప్పటికే ఎంతో మానసిక ఒత్తిడికి గురయ్యే విద్యార్థులతో తల్లిదండ్రులు స్నేహితులుగా మెలిగి వారికి మనో ధైర్యం కల్పించాలని మండల విద్యాధికారి కుకుట్ల నర్సింహ్మ అన్నారు.మార్కులు, ర్యాంకులు మాత్రమే జీవితం కాదు. పలానా వాళ్లకు అన్ని మార్కులు వచ్చాయి నీ తోటి వాళ్లకు అంత ర్యాంకు వచ్చింది అంత పెట్టి చదివిస్తే నీకు ఇన్నే మార్కులు వచ్చాయి అంటూ పిల్లలతో అనొద్దు అని ఆయన కోరారు.ఏమో ఎవరిలో ఏ టాలెంట్ ఉందో ఇప్పుడు తక్కువ మార్కులు వచ్చిన వాళ్ళే రేపు ఎంతో గొప్ప వాళ్ళు కావచ్చు. ఈ సమయంలో పిల్లలకు స్నేహితులుగా, మార్గ నిర్దేశకులుగా ఉండాల్సింది మీరే, పసి హృదయాల్లో ధైర్యం నింపాల్సిన బాధ్యత మీదే కానీ వారికి తక్కువ మార్కులు వచ్చాయని కృంగదీయవద్దని ఆయన కోరారు.

# హిందుత్వాన్ని కాపాడుకుందాం

## ఉగ్రదాడికి నిరసనగా ర్యాలీ

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 24*

జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో పాకిస్తాన్ ఉగ్రవాదులు చేసిన ఉగ్రదాడులను ఖండిస్తూ అమరు లైన హిందూ బంధువులకు నివాళులు అర్పిం చారు నార్కట్‌పల్లి మండల వాసులు. గురు వారం మండల కేంద్రంలో భారతీయ జనతాపార్టీ రాష్ట్ర నాయకులు పజ్జూరి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఉగ్రవాద దాడికి నిరసన ర్యాలీ ని నిర్వహించారు.అసువులు బాసిన పర్యాటకులకు అశ్రునివాళి అర్పించారు. కొవ్వత్తులతో ర్యాలీలో పాల్గొన్న వారికి హిందూ ఐక్యతను చాటినందుకు కృజ్ఞతలు తెలిపారు వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కులాలకు అతీతంగా హిందూ ధర్మానికి మద్దతునివ్వాలని మతపరమైన దాడులను ఖండించడానికి హిందువులంతా ఏకతాటిపైకి వచ్చి ఐత్యతను చాటాలని పిలుపు



నిచ్చారు.ఉగ్రదాడిపిరికిపందలచర్యలగా అభివర్ణించారు. ఈ దాడులకు ఖచ్చితంగా పశ్చాత్తాపడతారన్నారు. కార్యక్ర మంలో ఏఎస్సై ఆంజనేయులు, శ్రీను, భాస్కరరావు, గణేష్, నడింపల్లి శ్రవణ్, నల్లగొండ నాగరాజు, మునుకుంట్ల గణేష్, చిరుమర్తి యాదయ్య, రాజు, పార్టీలకు అతీతంగా హిందువు నాయకులు పాల్గొన్నారు.

# సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలి

**ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి**

**జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్**






**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త. ఏప్రిల్ 24** జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదే శించారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలి . కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి . ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయా లి . ప్రతి అధికారికి సి.సి.టి.యన్.ఎస్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయ మూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలి. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయా లన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించు కుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. గ్రామ పోలీసు అధికారులు ప్రతీ రోజు గ్రామానికి సందర్శించి ప్రజలతో మమేకం అవుతూ నేర నియంత్రణకు కృషి చేయా లి.కమ్యునిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి . అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి ప్రజా రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన,సత్వర సేవలు అందించా న్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించా లి. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, , దొంగత నాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. ఫిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని, ఓవర్ స్పీడ్,ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం, పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగు తుంది. రిపీటెడ్ గా ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ ను నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశం లో ఏఎస్పీ మోనిక,అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు,సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీ నారాయణ,సి.ఐ లు మరియు యస్.ఐ లు పాల్గొన్నారు.

# రైతుల మేలుకోసం భూభారతి చట్టం

**...ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

**..రైతుల భూ సమస్యలకు పరిష్కారం**

**...కలెక్టర్ త్రిపాఠి**





**చండూరు,24ఏప్రిల్,ప్రభాతవార్త:** రైతుల మేలుకోసం రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకురావడం సంతోషకరమని శాసన మండలి సభ్యులు నెల్లికంటి సత్యం అన్నారు. భూమికి, రైతుకు అవినాభావ సంబంధం ఉందని, భూమి కోసం ప్రజా ఉధ్యమాలు జరిగిన సందర్భాలు రాష్ట్రంలో ఉన్నాయన్నారు. రైతులకు భూమిపై హక్కులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన చట్టం భూభారతి అన్నారు.భూ భారతి చట్టం(భూమి హక్కుల చట్టం 2025)పై రైతులకు నిర్వహిస్తున్న అవహగాహ కార్యక్రమాల్లో భాగంగా గురువారం చండూరు మండల కేంద్రంలోని భవాని ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అవగాహాన సదస్సుకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ సత్యం పాల్గొని మాట్లాడుతూ గతంలో ఉన్న ధరణి పోర్టల్లో సాగుకాం లేదని,పిఏబిలో భూములను నిషేధంలో ఉంచితే సిసిఎల్ఏకి వెళ్లాల్సి వచ్చేదని,ఇది రైతులకు ఎంతో వ్యయ ప్రయాసనలతో కూడుకున్న విషయమన్నారు.వీటిని దృష్టిలో ఉంచుకుని రైతుల ఇబ్బందులను పరిష్క రించేందకు రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకువచ్చిందని, దీనివల్ల 90శాతం సమస్యలు తహసీల్దార్ వద్ద పరిష్కారం అవుతాయని తెలిపారు.రైతులు, ప్రజలు భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.మునుగోడు నియోజరవర్గంలో మరికొన్ని సాగునీటి ప్రాజెక్టులు తీసుకొస్తామన్నారు.ఇక్కడ ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు ఆయన విజ్ఞప్తి చేశారు.అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లా డుతూ భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టంద్వారా 90 శాతం పరిష్కారం అవుతాయని, లైఅవుట్,సాదా బైనామాల పరిష్కారించే అవకాశం ఆర్డీవోకు కల్పించబడిందని తెలిపారు.మోకా మీద ఉన్నవారిని నిర్ధారించి ,రైతులకు న్యాయం చేసే అవకాశం ఈ చట్టంలో ఉందన్నారు.మున్సిపల్ పరిధిలోని భూ సమస్యలు, రికార్డుల సవరణ భూభారతి చట్టంలో ఉందని,ప్రతి సంవత్సరం డిసెంబర్ 21న ఆయా మండలాల్లో ,గ్రామాల్లో భూముల వివరాలను అందరికీ ప్రదర్శించేవిదంగా గ్రామ పంచాయతీలో నోటీస్ బోర్డు ఉంటుందని తెలిపారు.నూటికి నూరకుశాతం రైతులకు మేలు చేకూర్చే భూభారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్రెడ్డి మాట్లాడుతూ రైతుల శ్రేయస్సే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు.చండూరు ఆర్డీవో శ్రీదేవి మాట్లాడుతూ ధరణి,భూ భారతి చట్టానికి గల తేడాలను వివరించారు.అంతకుముందు తహసీల్దార్ భూ భారతి చట్టం ప్రయోజనాలను రైతులు, ప్రజలకు వివరించారు.ఈ సదస్సుకు మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ,మండల స్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు హాజ రయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో యాదగిరి, మున్సిపల్ కమీషనర్ పుష్పలత, మండల వ్యవసాయ అధికారి చంద్రిక,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం, మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకన్నయాదవ్,సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్,గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు,కారింగు రామ్మూర్తి, మారయ్య,మీ సేవ నిర్వాహకులు, మండలస్థాయి అధికారులు, వివిద పార్టీల నాయకులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి సభను విజయవంతం చేయాలి

***తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త 23:***

మండల కేంద్రంలో గురువారం నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ కోటిరెడ్డి నాగార్జునసాగర్ బిఆర్ఎస్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ఇరువురు కలిసి సమావేశం లో పాల్గొని ఈ నెల 27న జరిగే తెలంగాణ రజతోత్సావా సభను విజయవంతం చేయాలి అని పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసారుసమావేశాన్ని ఉద్దేశించి భారత రాష్ట్ర సమితి పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు నిండుతున్న నేపథ్యంలో ఎల్కతుర్తి లో నిర్వహించనున్న సభను విజయవంతం చేయాలని, కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుండి హామీల అమలు మరిచి సామాన్య ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని, తిరిగి మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య,మాజీ జడ్పీటీసీ అంగోతు సూర్య భాష్య నాయక్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బాబురావు నాయక్ , బిక్షనాయక్, ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డి,రమణ రాజు,గజ్జల శ్రీనివాస్ రెడ్డి, పోతుగంటి తిరుమల్, పెద్ది రాజు, చవ్వ కోటిరెడ్డి నాగేండ్ల వెంకట్ రెడ్డి మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, గ్రామ శాఖ అధ్యక్షులు మరియు వివిధ హోదాల్లో ముఖ్య ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు




## ఆర్మడ్ రిజర్వు విభాగంలో పనిచేస్తున్న ఏడుగురు కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ లుగా పదోన్నతి

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్గొండ .ప్రభాతవార్త. ఏప్రిల్ 24** పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్ లకు పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని క్రమ శిక్షణతో, బాధ్యతగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ పోలీస్ శాఖ పై ప్రజల్లో నమ్మకం పెరిగే విధంగా పని చేయాలని జిల్లా ఎస్పీ సూచిం చారు. గురువారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆర్మర్డ్ రిజర్వు విభాగంలో పనిచేస్తున్న ఏడుగురు కానిస్టేబుల్ లకు , హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా ఎస్పీ పట్టీలు లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యస్.పి మాట్లా డుతూ పదోన్నతితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని,తమ కు అప్పగించిన విధులు క్రమ శిక్షణతో బాధ్యతతో పని చేయాలని అన్నారు. అప్పుడే పోలీస్ శాఖకు గౌరవం వస్తుందన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ. ఆర్ డీఎస్పీ శ్రీనివాస్,అడ్మిన్ ఆర్.ఐ సంతోష్ పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన శ్రీలత

**ఏప్రిల్ 24 ప్రభాతవార్త తిప్పర్తి** ఇంటర్మీడియట్ ఫలితాలలో తిప్పర్తి మండల మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని జేరిపోతుల శ్రీలత ఉత్తమ ప్రతిభ కనబరిచారు మండలంలోని ఇండ్లూర్ గ్రామానికి చెందిన శ్రీలత ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూపు మొదటి సంవత్సరంలో 460/470 సాధించి రాష్ట్ర స్థాయిలో 8వ ర్యాంకు కైవసం చేసుకుంది. మరో ఇద్దరు విద్యార్థులు బొమ్మ కంటి వైష్ణవి 426/470 ఏర్పుల లావణ్య 423/470 జిల్లా ఉత్తమ మార్కులు సాధించారని ప్రిన్సిపల్ అపర్ణ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థలలో జాయిన్ చేపించి మీ విలువైన డబ్బు వృధా చేసుకోకండి మీ పిల్లలకు మంచి చదువు క్రమశిక్షణ విద్యను అందించడానికి మోడల్ స్కూల్ తిప్పర్తి లోఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు

## ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను జయప్రదం చేయండి




**కొండమల్లేపల్లి,24ఏప్రిల్,ప్రభాతవార్త:** ప్రపంచ కార్మిక దినోత్సవం అయిన 139వ మేడేను జయప్రదం చేయాలని ఏఐటి యుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి పిలుపు నిచ్చారు. గురువారం కొండమల్లేపల్లి మార్కెట్ యార్డులో జరిగిన 139వ మేడే పోస్టర్ను ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 1886లో ఆమెరికా దేశంలోని చికాగో నగరంలో 8గంటల పనిదినం కోసం పోరాటం చేసి అసువులుబాసిన కార్మికుల రక్తంతో తడిసిన ఎర్రజెండా అని, నేటికీ ప్రపంచ వ్యాప్తంగా మేడే జరుపుకుంటున్నారన్నారు.మేడే స్ఫూర్తితో కార్మికులంతా ఏకం కావాలని పోరాడారని అన్నారు.దేశంలో మోడీ ప్రభుత్వం 49 కార్మిక చట్టాలను,29చట్టాలను నాలుగు కోడ్లుగా చేసి కార్మికులకు అన్యాయం చేసిందన్నారు.ప్రభుత్వం రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని,మేడే స్ఫూర్తితో మరిన్ని ఉధ్యమాలు చేసి కార్మికుల హక్కులను కాపాడుకోవాలని పారిశ్రామికఅడ్డాలవద్ద ,ఫ్యాక్టరీలవద్ద అన్ని కార్మిక సెంటర్లలో జెండా ఎగురవేయాలని ఆయన కోరారు.ఈ కార్య క్రమంలో ఏఐటియుసి జిల్లా కౌన్సిల్ సభ్యులు అలముని మల్లయ్య, నాను బాలు ,బోడ శీను,శంకర్,సోములు,తదితరులు పాల్గొన్నారు.

# అతి తక్కువ కాలంలో ఎక్కువ వ్యతిరేకత ఎదుర్కొంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**మాజీ డిసిసిబి చైర్మన్ మహేందర్ రెడ్డి**

*రాజాపేట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త*



అతి తక్కువ కాలంలో ఎక్కువమంది ప్రజలతో విమర్శ ఎదుర్కొంటున్న ఏకైక ప్రభుత్వంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలోనే రికార్డ్ సాధించిందని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి విమర్శించారు. గురువారం రాజాపేట లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదగిరిగుట్ట ఏసిపి, రూరల్ సీఐ లు వ్యవహరిస్తున్న తీరుతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. త్వరలోనే ప్రతి మండలంలో పదిమంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసుకొని టిఆర్ఎస్ కార్యకర్తలను కాపాడుకుంటూ పోలీసులు నమోదు చేసిన అక్రమ కేసులను ప్రతిఘటిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 420 హామీలతో గద్దెనెక్కి 6 గ్యారంటీలను అటకెక్కించి ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్నారని నాట్లు వేసే సమయంలో ఇవ్వాల్సిన రైతుబంధు ఓట్లు వేసే సమయంలో ఇస్తూ రైతులను మోసం చేస్తున్నాడన్నారు. అన్ని వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన వివరించారు. కోర్టులు మొట్టికాయలు వేసినప్పటికీ రేవంత్ రెడ్డి మారడం లేదని అన్నారు. ఈనెల 27వ, తేదీన వరంగల్ లో జరిగే పార్టీ 25వ, సిల్వర్ జూబ్లీ సభలో కెసిఆర్ ప్రసంగం కోసం యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని మహేందర్ రెడ్డి చెప్పారు. మాట ఇస్తే మడమతిప్పని నాయకుడిగా కెసిఆర్ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని, వరంగల్ సభకు 15 లక్షల కు పైగా ప్రజలు హాజరు స్వచ్ఛందంగా కానున్నారని తెలిపారు. రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ మాట్లాడుతూ ప్రజలతో సన్నబియ్యం ఇస్తున్నామంటూ భోజనం చేయడం కాకుండా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేరిస్తే టిఆర్ఎస్ పార్టీ కూడా సామూహిక భోజన కార్యక్రమంలో పాల్గొంటుందని అన్నారు. రాజపేట మండలం నుండి 20 బస్సులు 100 కార్ల లో టిఆర్ఎస్ పార్టీ సభకు అన్ని గ్రామాల అన్ని వర్గాల ప్రజలు తరలిరానున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల శాఖ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్, ప్రజా ప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిదే వీరేశం, రాజపేట పాల సొసైటీ చైర్మన్, టిఆర్ఎస్ పార్టీ మండల సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుంటి కృష్ణ, యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, మాజీ సర్పంచ్ లు రామిండ్ల నరేందర్, ఠాగూర్ ధర్మేందర్ సింగ్, రామచంద్ర రెడ్డి, బాలయ్య, కటకం స్వామి, ఇప్ప వెంకటయ్య, చెరుకు కనకయ్య, కోటగిరి పాండరి, చింతల ఉప్పలయి, కర్రే కనకయ్య, బిళ్ళకుదురు రాజు, సందిల వెంకటేష్ తదితరులున్నారు.

## వనపర్తి కోర్టు జడ్జి బండారు శ్రీలత దంపతుల ప్రత్యేక పూజలు

*రాజాపేట, ఏప్రిల్ 24 ప్రభాతవా ర్త*



రాజపేట మండలం రేణిగుంట రెవెన్యూ పరిధిలోని శ్రీగిరి శ్రీ సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని వనపర్తి కోర్టు ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ బండారి శ్రీలత బాలరాజు దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గురువారం కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సందర్భంగా ఆలయ అర్చక స్వాములు గోత్రనామ అర్చన, అష్టోత్తర పూజలను నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం ఆలయ ముఖమంటపంలో జడ్జి దంపతులకు వేద ఆశీర్వచనం చేసి శ్రీ స్వామివారి దుశాలువా సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేసారు. జడ్జి దంపతులు ఆలయానికి విచ్చేసిన సందర్భంగా ఆలయ నిర్వహకులు ఘన స్వాగతం పలికారు. సంతోషం వ్యక్తం చేశారు. ఆలయ చరిత్ర విశేషాలను జడ్జి దంపతులకు వివరించారు.

## వృద్ధాప్య పెన్షన్ విరాళంగా అందజేత

*ఆలేరు ఏప్రిల్ 24 ప్రభాతవార్త*




ఈనెల 27న వరంగల్ లో నిర్వహించనున్న బి ఆర్ ఎస్ ఆవిర్భవ విజయవంతం చేయాలని కోరుతూ మాజి సీఎం కెసిఆర్ విలంవృనివ్వడంతో ఆలేరు మండలం టంగుటూరు గ్రామానికి చెందిన చామల రామనర్సయ్య తన వృద్ధాప్య పెన్షన్ 2000/ రూపాయలను ఆలేరు మాజి ఎమ్మెల్యే గొంగిడి సునీత కు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. చేనేత కార్మికుల సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు మాజీ సీఎం కేసీఆర్ అని అన్నారు. అందుకే తన వంతు సహాయంగా అందజేశానని తెలిపారు. అనంతరం వారు వర్షం వ్యక్తం చేస్తూ శాలువాతో సత్కరించారు.

*మఠంపల్లి ఏప్రిల్ 24 ప్రభాతవార్త.*



మట్టపల్లి ఎన్ సీ ఎల్ లోని రామచంద్రరాజు స్మారక వైద్యశాలలో రెండు రోజులు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. విజయవాడ లోని వాసన్ ఐకేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో బుధ, గురు వారా లలో నిర్వహించిన ఈశిబిరాన్ని పరిశ్రమ సీనియర్ ప్రెసిడెంట్ ఎస్ చక్రధర్ ప్రారంభించి మాట్లాడారు. పరిసర గ్రామాల ప్రజల కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. కర్మాగారం సీఎంవో డాక్టర్ జె.శ్రీహరిరావు మాట్లాడుతూ 218 మందికి కంటి పరీక్షలు చేసినట్లు తెలిపారు. వీరిలో 40మందికి చుక్కల మందు పంపిణీ చేశారన్నారు. 20మందికి శుక్లాలు ఉన్నట్లు గుర్తించి శస్త్రచికిత్స ఆవశ్యకతను వివరించి అవసరమైన వారికి కళ్ళజోళ్ళు అందజేశారు. ప్రతి 6నెలలకు ఉచిత శిబిరాన్ని నిర్వహిస్తామని వాసన్ ఐకేర్ హాస్పిటల్ నిర్వాహకులు చెప్పారు. సీనియర్ డీజీఎం హెచ్ ఆర్ టి.సతీష్ కుమార్, మేనేజర్ దస్తగిరిరెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ శోభన్ బాబు, వైద్య సిబ్బంది గోపికృష్ణ, గణేష్, ఉదయ్ పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి. ఏప్రిల్ 24 ప్రభాతవార్త:*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి శ్రీ చెంచులక్ష్మి శ్రీ సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తం గా నిర్వహించారు .స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సహస్రనామ ఫలపుష్పార్చన



*హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్24,ప్రభాతవార్త:*

బూరుగడ్డ గ్రామంలో ఉన్న శ్రీ శాల్మలి కంద ఆది వరాహలక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానం లో గురువారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహిం చారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాధ వితరణ గావించారు. కార్యక్రమంలో అమృతరెడ్డి, కొత్త ప్రవీణ్‌కుమార్–అపర్ణ లు ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో ఆలయచైర్మన్ యరగాని గురవయ్యగౌడ్, ధర్మకర్తలు, ఈవో ఎంపీ లక్షణరావు, ఆలయఅర్చకులు

## మార్కెట్ కమిటి పాలకవర్గం పదవీ స్వీకారం



*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 24 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ వ్యవసాయ మారె ్కట్ కమిటి నూతన చైర్మన్‌గా బూరుగడ్డ మాజీ సర్పంచ్‌గా పనిచేసిన దేశ్‌ముఖ్ రాధికా అరుణ్‌కుమార్ గురువారం మార్కెట్ కమిటి ఉన్నతశ్రేణి కార్యదరి ్శ కె.శ్రీధర్ ఆధ్వర్యంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. వైస్ చైర్మన్‌గా ఆదూరి స్రవంతి కిశోర్‌రెడ్డి, డైరెక్టర్లుగా ముత్యాలంపాటి నాగుల్‌మీరా, బతు ్తల సైదిరెడ్డి, తోడేటి శ్రీనివాసరావు, మోదాల వెంకన్న, లచ్చిమళ్ల నాగేశ్వరరావు, గజ్జల కొండారెడ్డి, నట్టె జానకిరాములు, నందిపాటి కోటయ్య, భూక్య రాయసెల్, చక్కెర వెంకటరెడ్డి, మట్టపల్లి వెంకటనారాయణ, గుండా శ్రీనివాసరావు, జువ్వాజి రామచం ద్రయ్య పదవీ బాధ్యతలు చేపట్టారు. పదవీ బాధ్యతలు చేపట్టిన రాధికా దేశ్‌ముఖ్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లామార్కెటింగ్ అధికారి పి.నాగేశ్వరశర్మ, వ్యవసాయ శాఖ ఏడిఏ రవి, మార్కెట్ కమిటి అధికారులు ఘని, నవీన్, సుధాకర్‌తోపాటు కాంగ్రెస్ నాయకులు ఈడ్పుగంటి సుబ్బారావు, దొంగరి వెంకటేశ్వర్లు, యరగాని నాగన్నగౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు, ఆదూరి కిశోర్‌రెడ్డి, ఎండి.అజీజ్‌పాషా, అట్లూరి హరి బాబు, అబ్దుల్ మజీద్, జక్కుల మల్లయ్య, గంజి శివ, బొడ్డు గోవిందరావు, చిన్నం శ్రీనివాసరావు, మేళ్లచెరువు ముక్కంటి, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, పాశం రామరాజు, గు ండా రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందన.... మంచినీటి ట్యాంక్ పరిసరాలు శుభ్రం చేయించిన మున్సిపల్ అధికారులు






*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 24 ప్రభాతవార్త*

ఈనెల 23న వార్త పత్రికలో వచ్చిన మంచినీటి ట్యాంక్ చుట్టూ చెత్తా చెదారం పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్న పత్రిక కథనానికి స్పందించిన మున్సిపల్, శానిటేషన్ అధికారులు 19, 21 వార్డుల పరిధిలో ఉన్న మంచినీటి ట్యాంక్ పరిసరాల్లో ఉన్న చెత్తా, కంపచెట్లు తొలగించి శుభ్రం

## ఉపాధి హామీ సిబ్బందిని సన్మానించిన ఎంపీడీవో



*తుర్కపల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త*

త్తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఉపాధి హామీ సిబ్బందిని ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి సన్మానించారు. ఉపాధి హామీ పథకం అమలులో 2024 25 ఆర్థిక సంవత్సరంలో కూలీలకు అత్యధిక పని దినాలు కల్పించిన గోపాల్పూర్ ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్దెమర్రి మహేష్, ఎక్కువ కుటుంబాలకు 100 రోజుల పనులను కల్పించిన తిరుమలపురం ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ హుస్సేన్, టెక్నికల్ అసిస్టెంట్ జ్యోతి లను సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ లింగంపల్లి నరసయ్య,, ఈసీ సింగమల్ల యశోద, టీఏలు జ్యోతి, చంద్రశేఖర్, భాస్కర్ నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

## వయోవృద్ధుల సంక్షేమం కోసం అందరూ పాటుపడాలి

*రాజాపేట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త*

రాజాపేట మండల కేంద్రం లోని రాజాపేట గ్రామ పంచాయితీ వద్ద గురువారం టాస్క ఆధ్వర్యంలో, వయోవృద్ధుల సంక్షేమ చట్టం, ఫ్లెక్సీ, కరపత్రం ఆవిష్కరణ తో పాటు, నియమ నిబంధనల అవగాహనా గ్రామస్తులకు కల్పించారు. ఈ కార్యక్రమం లో పంచాయితీ కార్యదర్శి వెంకటేష్ , టాస్క అధ్యక్షులు, కార్యదర్శి, దామోదర్, సుదర్శన్, చంద్రశేఖర్, మహేందర్ రెడ్డి లు పాల్గొన్నారు.

## 26 న భూభారతి పై అవగాహన సదస్సు

*ఆలేరు ఏప్రిల్ 24 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంపై ఈనెల 26 న ఆలేరు తహసీల్దార్ కార్యాలయం లో అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు తహసీల్దార్ అంజిరెడ్డి గురువారం తెలిపారు. ఉదయం 12:30 కు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరవుతారని, కావున మండల పరిధిలోని వివిధ గ్రామాల రైతులు, పట్టాదారులు అవగాహన సదస్సుకు హాజరుకావాలని కోరారు

# అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ఉద్యమ నిర్మాణాలు చేపట్టాలి

*మిర్యాలగూడ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త*

అర్థిక అసమానతలను తొలగించి సమ సమాజస్థాపన ధ్యేయంగా పోరాడుతున్న ఎంసిపిఐ(యు)నుబలోపేతం చేసే దిశలో భాగంగా పార్టీ ప్రతి కార్యకర్త ఎర్రజెండా ఎత్తుకొని అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ఉద్యమ నిర్మాణాలు చేపట్టాలని అ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు జిల్లా కమిటి ధ్వర్యంలో నిర్వహిస్తున్నఅమరవీరుల అమరజీవుల వారోత్సవ సభ గురువారం అ పార్టీ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మఅధ్యక్షతన స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటికాశీతో కలిసి అయన మాట్లాడుతూ పార్టీ వ్యవస్థాపకుల్లో ఒకరై ఉమ్మడి వరంగల్ జిల్లాలో పీడిత ప్రజల ఉద్యమాలలో ముందుండి ఉద్యమాలు నిర్మిస్తూ జిల్లా రైతు ఉద్యమ నేతగా పనిచేస్తూ



నరహంతకుల దాడిలో అమరుడైన కామ్రేడ్ అగయ్యనేటి యువతకు అదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు మోహన్‌లాల్, కిరణ్, జ్యోతి, సైదులు,కవిత, ఇమ్మానియేల్ , లక్ష్మణ్, పవన్, అశీర్వాదం, మౌనిక, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

**-హాజరుకానున్న ఎమ్మెల్యే బిఎల్అర్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**-వివరాలు వెల్లడించిన మిర్యాలగూడ తహశీల్దార్ హరిబాబు**

*మిర్యాలగూడ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన భూభారతి చట్టంపై నేడు రైతులకు, ప్రజా సంఘాల నేతలకు,ఇతరులకు అవగాహన కల్పించనున్నట్లు మిర్యాలగూడ తహశీల్దార్ హరిబాబు తెలిపారు. బుధవారం స్థానిక తహశీల్దార్‌కార్యాలయంలో అయన విలేకర్లతో మాట్లాడుతూ పట్టణంలోని ఎస్వీగార్డెన్స్‌లో ఈనెల 25న ఉదయం 10గంటలకుప్రారంభం కానున్న భూభారతి చట్టంపై అవగాహస సదస్సుకు సహకాలంలో హాజరు కావాలని కోరారు. గతంలో ఉన్నటువంటిధరణి, భూభారతి చట్టాల వ్యత్యాసాన్ని వివరించనున్నట్లు చెప్పారు. రెవిన్యూ రికార్డులు పూర్తిస్థాయిలో పరిశీలన చేసిభూ వివాదాల పరిష్కారానికి అనుకూలంగా రూపొందించిన భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేస ుకోవాలన్నారు. భూమిహక్కులను ఇతరులపై బదిలీ చేసే ముందు పూర్తిస్థాయి విచారణ చేసేలా భూభారతి చట్టాన్ని తయారు చేసినట్లు చెప్పారు.కీలకమైన ఈ చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని, ఈ సదస్సుకు ముఖ్యఅతిథులుగా మి ర్యాలగూడ ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్), జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిలు హాజరుకానున్నట్లుతెలిపారు. ఈ సమావేశంలో అర్ఐ సత్యనారాయణ,సీనియర్ అసిస్టెంట్ మతీన్ తదితరులు పాల్గొన్నారు



మిర్యాలగూడ వార్త

## బ్యాడ్మింటన్ క్రీడను ప్రోత్సహించాలి

*మిర్యాలగూడ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త*

బ్యాడ్మింటన్ క్రీడను ప్రోత్సహించి అభివృద్ధి పరచాలని జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ గౌరవ్యాధులు డాక్టర్ జి.అంజయ్య, అధ్యక్షులుడాక్టర్ టి.ప్రశాంత్‌లు అన్నారు. జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్వర్యంలో గురువారం ఉచిత టీషర్ట్‌ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బ్యాడ్మింటన్ క్రీడను ప్రోత్సహించేందుకు వేసవిలో ఉచిత బ్యాడ్మింటన్ శిక్షణ కార్యక్రమంలో క్రీడాకారులకుఉచిత టీషర్ట్స్‌ను పంపిణీకి అవసరమైన జాబితాను రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి పి.నవీన్,సంయుక్త కార్యదర్శి జి.శ్రీనివాస్ తదితరులున్నారు.

## కుర్ర విష్ణు అశయసాధనకు అందరూ కృషి చేయాలి

*మిర్యాలగూడ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దివంగత కుర్ర కోటేశ్వర్‌రావు(విష్ణు) అశయ సాధనకు అందరూకృషి చేయాలని బారాస రాష్ట్ర నాయకులు అన్నభీమోజు నాగార్జునచారి అన్నారు. గురువారం విష్ణు 54వ జయంతి సందర్భంగాపార్టీ పట్టణ అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్ అధ్వర్యంలో స్థానిక మేరెడ్డి రామచంద్రారెడ్డి గ్రంధాలయంలో పోటీ పరీక్షలకుసన్నద్ధమవుతున్న ఉద్యోగార్దులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణుకు ఘనంగా నివాళులర్పించిన అనంతరం నాగార్జునచారి, శ్రీనివాస్‌యాదవ్‌లు మాట్లాడుతూ పట్టణంలో మానవతా విలువలతో, సామాజిక సేవాదృక్పధంతో పేదల, బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కొరకు శ్రమించిన విష్ణు నేటి యువతకు అదర్శమన్నారు. విష్ణు జ్ఞాపకార్థంఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఇలియాస్‌ఖాన్, మగ్ధూంపాషా, శ్రీకాంతాచారి, ఎండి షోయబ్, గంగుల బిక్షంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కో-అప్షన్ సభ్యుడు మృతి

**-పరామర్శించిన ఎమ్మెల్సీ శంకర్‌నాయక్**

*మిర్యాలగూడ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కో-అప్షన్‌సభ్యులు షాబుద్దీన్ గురువారం మృతి చెందారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ అయన పార్థివదేహానికి కాంగ్రెస్ జెండాకప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, ఓబిసి స్టేట్ కో-అర్డినేటర్ మెరుగు శ్రీనివాస్,వెంకటేశ్వర్లు, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు కుక్కల సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎస్‌కె హాజీ, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

**సీపీఎం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులు**

*మిర్యాలగూడ. ఏప్రిల్ 24 ప్రభాతవార్త*




జమ్ము కాశ్మీర్లో ఉగ్రదాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం సిపిఎం ఆధ్వర్యంలో ప్రాణాలు కోల్పోయిన వారికి కొవ్వొత్తులతో నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జమ్ము కాశ్మీర్ కు టూరిస్టు గా వెళ్ళిన అమాయక ప్రజలను ప్రాణాలు తీసుకున్నారని వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఆయూబ్, సీఐటీయూ నాయకులు గుణగంటి రాంచంద్రు, వేణు, వల్లపు దాసు మాధవ రావు తదితరులు ఉన్నారు.

## ఘనంగా విష్ణు జన్మదిన వేడుకలు

*మిర్యాలగూడ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్, దివంగత కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు) 54వ జన్మదిన వేడుకలుగురువారం ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అధ్వర్యంలో స్థానిక ఏరియా అసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ పట్టణంలో బిఅర్ఎస్ బలోపేతానికి పేదల సమస్యల పరిష్కారంలో విష్ణు చొరవ చిరస్మరణీయమన్నారు.అనంతరం ఇందిరమ్మకాలనీ, బాపూజీనగర్, బంగారుగడ్డకాలనీల్లో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి మగ్ధూంపాషా,ఇలియాజ్‌ఖాన్, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్,ఐయిల వెంకన్న, మాజీద్, కోటేశ్వర్‌రావు, పూనాటి లక్ష్మీనారాయణ, భీమ్లా, సాధినేని శ్రీనివాస్‌రావు,మొండికత్తి లింగన్న, వింజం శ్రీధర్, వేణు తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ అదనపు కలెక్టర్‌గా నారాయణ్‌అమిత్

*మిర్యాలగూడ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త*

నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్(రెవిన్యూ)గా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ మాలెంపాటి గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ ఏవో అంజయ్య తదితర అధికారులు అదనపు కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు పుష్పగుచ్ఛంఅందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



## మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింహకు సన్మానం

*చండూరు,24ఏప్రిల్,ప్రభాతవార్త:*

చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఇటీవల ఎన్నికైన ఉప్పరబోయిన నరసింహ ముదిరాజ్‌ను గురువారం చండూరు పట్టణ ముదిరాజ్ సంఘం నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించారు.కార్యక్రమంలో గండూరి జనార్థన్,బొమ్మకంటి పెద్ద సత్యనారాయణ, గంట పెద్ద యాదగిరి,ఏకాలపు ఆంజనేయులు,బొమ్మకంటి మల్లేష్,కారింగు శేఖర్,బొమ్మకంటి సత్యనారాయణ,బొమ్మకంటి ప్రసాద్,శివ,బొమ్మకంటి శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

మేళ్లచెరువు ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవ కార్య క్రమాలసభలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారు లు, ప్రజాప్రతినిధులు, ప్రతి ఒక్కరు గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. గ్రామ స్వరాజ్య మే ప్రత్యేక ఆశయమని జాతిపిత మహాత్మాగాంధీ, భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అభిప్రాయ మని అన్నారు. గ్రామ స్వరాజ్యం కోసం, గ్రామాల అభివృద్ధి కోసం గ్రా మ పంచాయితీలకు సంబంధించిన 73వ రాజ్యాంగ సవరణ 24 ఏప్రిల్, 1993 నుంచి అమలులోకి వచ్చిందని, అందుకే ఏప్రిల్ 24వ తేది జాతీయ భారత పంచాయితీరాజ్ దినోత్సవంగా జరుపుకుంటా మని, నేటికి పంచాయితీరాజ్ రాజ్యాంగ సవరణ ఏర్పడి 32 సంవత్సరాలు పూర్తయిందని వివరించారు. మన భారత దేశంలో సుమారు 6 లక్షల 70వేల గ్రామాలు ఉన్నాయని, 2 లక్షల 82 వేలు గ్రామ పంచాయితీలు ఉన్నాయని అన్నారు. గ్రామాలలో పరిశుభ్రత, విద్య,వైద్యం, వీధిలైట్లు, త్రాగునీరు, వర్షపు నీరు నిల్వలు, పురవీధుల రహదారుల అభివృద్ధి, వ్యవసాయ అభివృద్ధి, పాడిపంటల అభివృద్ధి గురించి శ్రద్ధ తీసుకోవాలని వివరించారు. గ్రామాల అభివృద్ధే దేశ అభివృద్ధి అని ప్రతిజ్ఞ చేశారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవ కార్యక్రమాలను ని ర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మహ మ్మద్



అబ్దుల్ సుభానీ,గోపిశెట్టి చంద్రకళ,షేక్ అబ్దుల్ రహమాన్,కన్నెకంటి శైలజ,రాంశెట్టి శ్రీనివాస్, చక్రవర్తి, మహ్మద్ అబ్దుల్ ఫరీద్,ఆకాశపు పవన్‌కుమార్,షేక్ మోసిన్, పందిళ్లపల్లి గురవారెడ్డి,కొత్త ఉపేందర్,కనిశెట్టి నాగేంద్ర బాబు, షేక్ రశీద్,బండి రామకృష్ణ, భూక్యా సునిత,కాంపాటి వెంక టేశ్వర్లు,దొంతగాని శ్యాంకుమార్,గోరుగంటి దీప్తి,చక్కెర రాజశేఖ రరెడ్డితోపాటు వలుశాఖల అధికారులు, సిబ్బంది,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక కేంద్ర ప్రభుత్వానికి సత్తా తెలియజేస్తాం

హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 24, (ప్రభాత వార్త) :

కార్మిక వ్యతిరేక కేంద్ర ప్రభుత్వానికి కార్మికుల సత్తా ఏమిటో చూపెడతామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. గురు వారం పట్టణంలోని మున్సిపా లిటీ పారిశుద్ధ్య కార్మికుల సమావేశం లో పాల్గొని మాట్లాడుతూ దేశంలో కార్మిక శక్తిని నిర్వీర్యం చేస్తున్న కార్మిక బద్ధ శత్రువు నరేంద్ర మోడీని ఇంటికి సాగ నంపాల్సి న సమయం ఎంతో దూరం లో లేదని అన్నా రు.ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక చట్టాలను



కాలరా స్తూ మతతత్వ విధానాలతో దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తుందని విమర్శించారు కార్మిక సంక్షేమ బోర్డు పరిరక్షణ ధ్యే యంగా ప్రభుత్వాలు పని చేయాలని కార్మికులకు ప్రమా దవశాత్తు చనిపోతే రూ 10 లక్షలు, సహజ మరణానికి రూ5 లక్షలు ఇవ్వాలని కోరారు. కార్మికులు ఎదు ర్కొంటున్న సమస్యల పైన రానున్న రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మరిన్ని రాజీలేని పోరాటాలు నిర్వ హించాలని ఆయన పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ కార్మికు లకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభు త్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. దుర్గారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కుమారి, సైదులు, వీర బాబు, వెంకన్న, భద్రమ్మ, గోపి, రాం బాబు, గోవిందమ్మ, శ్రీను, వీరస్వామి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## సీఎం సహాయనిధి చెక్కు పంపిణి

హుజూర్ నగర్ టౌన్, (ప్రభాతవార్త) :

హుజూర్ నగర్ పట్టణానికి చెందిన తమ్మిశెట్టి రామకృష్ణ కి సీఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ 35,000 ల చెక్కును పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు కాంగ్రెస్ పా ర్టీ కార్యాలయం ఇందిరా భవన్ లో స్థానిక నాయకులు మేపాల్, పాలకూ రి బాబు ల సమక్షంలో గురువారం అంద జేసారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రె స్ అధ్యక్షులు మల్లికార్జున్ రావు మాట్లాడుతూ తెలంగాణలోకాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కార్డు కలిగి ఉన్న సామాన్య ప్రజలకు ఆరోగ్య సమ స్యలు ఎదురైనప్పుడు ఆర్థిక ఇబ్బం దులు పడకుండా కార్పొరేట్ హాస్పట ల్లో మెరుగైన వైద్య సదుపాయం అందిస్తుందన్నారు. ఇందు కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం లభిస్తుందన్నారు. అలాగే అత్యవసర చికిత్సలు అవసరమైన సందర్భంలో ఎల్ వో సి ద్వారా పేదవారి వైద్య ఖర్చులకు ముందస్తు భరోసా ఆర్థిక సాయం ఇచ్చి వైద్య సేవలు అందించ డం జరుగుతుందన్నారు. ముఖ్య మంత్రి సహాయ



నిధి ఎల్లప్పుడూ సామాన్య ప్రజలకు అండగా కొనసా గటం సంతోషకరమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేపట్టిన తర్వాత రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో గత ప్రభుత్వం కంటే అధిక మొత్తంలో సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు.

## ఉగ్రవాదం అంతానికి ప్రతి ఒక్కరు ఉద్యమించాలి

నేరేడుచర్ల ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)

దేశ రక్షణ కోసం ఉగ్రవాదం అంతానికి ప్రతి ఒక్కరూ ఉద్యమించాలనివాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవ ర్నర్ రాచకొండ విజయలక్ష్మి కోరారు, గురువారం సాయంత్రం నేరేడుచర్లలో వాసవీ, వనితా క్లబ్ ల ఆధ్వర్యంలో పహల్గామ్ లో టూరిస్టులపై ఉగ్రవా దులు జరిపిన కాల్పులను, మృతులకు జోహార్లు అర్పిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శనలో మాట్లాడుతూ. ఉగ్ర మూక లు సైనికుల ముసుగులో టూరిస్టుల వద్దకు వచ్చి కాల్పులు జరిపి 27 మంది అమాయకులను పొట్టన పెట్టుకోవడం పిరికి పంద చర్య అని అన్నారు. దాడికి పాల్పడిన ఉగ్రవాదులను పట్టు కొని ఉరితీయాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్ఠ చర్యలు చేపట్టి ఉగ్రవాదాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ పిఆర్ఓ గరిణె అరుణ ,డిస్ట్రిక్ట్ చైర్మన్ కొత్తా లక్ష్మణ్, జిల్లా సాంప్రదాయాల ఇన్చార్జి వీరవల్లి శ్రీలత, జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీ నరసింహారావు, వాసవి, వనిత క్లబ్ ల అధ్యక్షులు



ఐత కృష్ణ సుమంత్, గరిణె జ్యోతి, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి సరికొప్పుల నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షులు మురారి శెట్టి రమేష్, ఊటుకూరి నటరాజ్, గుండా సత్యనారాయణ, , గజ్జల కోటేశ్వరరావు, పాల్వాయి గోపాలకృష్ణ, నీలా శ్రీనివాస్, పివిటి, గరిణె వాసు, గుంటూరు శ్రీను, వీరవల్లి కోటేశ్వరరావు, మా శెట్టి మోహన్, కట్టమూరి మధు, చారు గుండ్ల వెంకటేశ్వర్లు, పోలిశెట్టి అశోక్, అనిల్, గంధం అశోక్, చెరుకు

## దిర్శించర్లలో నిర్మించిన చర్చి నేడు ప్రారంభం

నేరేడుచర్ల ఏప్రిల్ 24 (ప్రభాత వార్త)

దిర్శించర్ల గ్రామంలో సుమారు 1.15 కోట్ల రూపాయలతో నిర్మించిన ఉప్పులలేవి పంతులు మెమోరియల్ సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ ఈనెల 25న శుక్రవారం ప్రారంభానికి కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశా రు, కుల మతాలకు అతీతంగా, సంఘస్తులు, దాతల సహకారంతో సేకరిం చిన విరాళాలతో ఉప్పులలేవి పంతులు చర్చిని అన్ని హంగులతో పూర్తి స్థాయిలో నిర్మించిన ఈ చర్చి ప్రారంభోత్సవానికి స్టీవెన్సన్ బెంజిమెన్ ఉప్పుల, ఎం ప్రభుదాస్, లతోపాటు ప్రజాప్రతినిధులు, మాజీ మంత్రులు, జబర్దస్త్ టీం సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వలు రాజకీయ పార్టీల నాయకులు హాజరవుతారని సంఘ అధ్యక్షులు రాపోలు నరసయ్య, సంఘ ప్రధాన కార్యదర్శి పాతకోటి రమేష్, పాస్టర్ పల్లె శ్యాండేవిడ్ లు తెలిపారు,

## యువత క్రీడలలో రాణించాలి

మఠంపల్లి ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)

యువత క్రీడలలో రాణించినప్పుడే మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటారని ఎస్సై పి బాబు అన్నారు గురువారం మేరీమాత తిరునాళ్ల ఏసమళ్ళ మేరమ్మ మెమోరియల్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించారు యువకులు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలన్నారు ప్రశాంత వాతావరణంలో క్రీడలు నిర్వహించుకోవాలని నిర్వాహకులకు తెలిపారు ఈ కార్యక్రమంలో మఠంపల్లి మాజీ సర్పంచ్ ఆదూరి స్రవంతి కిషోర్ రెడ్డి వల్లపు దాసు మహేష్ గౌడ్ ఏసమల్ల రాములు గాదె జయ భారత్ రెడ్డి కొత్తపల్లి శౌరి ప్రసాద్ ముక్కంటి బాలరాజు ముత్తయ్య నాగరాజు పాల్గొన్నారు

# హుజూర్ నగర్ వార్త

## వైభవంగా శ్రీసత్యసాయిబాబా జయంతి

మేళ్లచెరువు ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు లింగేశ్వర స్వామి వారి ఆలయంలో, శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆల యంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయ ంలో గురువారం ఏకాదశి సందర్భంగా శ్రీసత్య సా యిబాబా జయంతి సందర్భంగా ప్రత్యేక పాలాభిషేకములు, సహస్రనామ అర్చనలు, మంగళ హారతులు, దైవ నా మ స్మరణ భజనలు, కీర్తనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, సాయినాధుని పల్లకీ సేవ ఉత్స వం, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్ర మాలలో శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ,సుదర్శనం ప్రసాదాచా ర్యులు, మోహనకృష్ణ మాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచా ర్యులు, చెట్లూ రి వాసుదేవాచార్యులు,బట్టర్ శేషు,స్వర్ణ యాజి వెంకట నారాయణ, వామదేవ శివాచార్య,మారేపల్లి పవన్‌కుమారా చార్యులు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను ఉపయోగించుకోవాలి

మేళ్లచెరువు ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)



మండలంలోని నల్లబండగూడెం గ్రామంలో గురువారం జరిగిన బడిబాట కార్య క్రమాల్లో ప్రధానోపాధ్యాయులు కె.రమేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా తమ తమపిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను, అనేక రాయితీలను, సౌకర్యాలను ఉపయోగించుకోవాలని కోరారు. విద్యార్థులకు అందించే ఉచిత మధ్యాహ్న భోజనాలు, ఉచిత పార్యపుస్తకాలు, నోటుపు స్తకాలు, దుస్తులు ఇంకా అనేక సౌకర్యాల గురించి వివరించారు. ఎలాంటి ఫీజులు లేకుండా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి వరకు నాణ్యమైన విద్యతో చదువుకోవచ్చని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని అన్నా రు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పంచాయితీ కార్యదర్శి బండి రామకృష్ణ, ఉపాధ్యాయులు నాగరాజు,నాగేశ్వరమ్మతోపాటుస్కూల్ కమిటి సభ్యులు, పాల్గొ న్నారు.

## రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల పరిశీలన

నేరేడుచర్లఏప్రిల్ 24 (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి లబ్ధిదారులు చేసుకున్న దరఖాస్తులను గురువారం నేరేడుచర్ల మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో గ్రామ కార్యదర్శులు పరిశీలించారు. మండలంలో మొత్తం 1353 దరఖాస్తులు రాగా వాటిలో ఎస్ టి 93, ఎస్ సి 518, బీసీ 668, ఈబీసీ 39, క్రిస్టియన్ మైనార్టీలు 4 ముస్లిం మైనార్టీలు 31 మంది దరఖాస్తు చేసుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో లబ్ధిదారులు నుండి వచ్చిన దరఖాస్తులను క్షున్నంగా పరిశీలించి రూపొందించి అనంతరం ఆ నివేదికను ఉన్నతాధి కారులకు అందజేయనున్నట్లు ఎండిఓ సోమ సుందర్ రెడ్డి తెలిపారు

## చిల్లేపల్లి ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ ఓ

నేరేడుచర్ల ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి ఉప ఆరోగ్య కేంద్రాన్ని గురువారంజిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కోటాచలం ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్ర ధనుస్సు స్పెషల్ టీకాల కార్యక్రమంలో 05 సం.ల పిల్లలకు గతంలో టీకాలు వేయించుకొనివారికి , మధ్యలో కొన్ని టీకాలు తీసుకొని ఆపిన వారికి, సంచార జాతుల వారికి, టీకాలు పూర్తిగా అందించాలని ఆదేశించారు,05 సం. ల పిల్లలు అందరు టీకాలు ఇప్పించి వ్యాధులనుండి రక్షణ కల్పించాలని అన్నారు, ఉప ఆరోగ్య కేంద్రం పనితీరునురికార్డులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సల్వాది శ్రీనివాస్, ఏఎన్ఎం మమత, ఆశ వర్కర్ స్వర్ణలత, గ్రామ కార్యదర్శి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# నమ్మకంతో ప్రభుత్వ పాఠశాలకు పంపండి



రాజాపేట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

నమ్మకంతో ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లల్ని పంపి విద్యలో బంగారు భవిష్యత్తు కోసం తమపై భరోసా ఉంచాలని మండల విద్యాధికారి చందా రమేష్ కుర్రారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డిలు అన్నారు. రాజపేట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కార్పొరేట్ పాఠశాల వార్షికోత్సవం కంటే ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు జి. కోటిరెడ్డి స్వాగత ఉపన్యాసం ఇస్తూ ప్రభుత్వ పాఠశాలలో అందించుచున్న విద్యా విధానం గురించి వివరించారు. ఉదయం ఐదు గంటల నుండి పిల్లలకు వేకప్ కాల్ నుంచి మొదలుకొని పిల్లలపై వ్యక్తిగత శ్రద్ధ ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత నోట్ పుస్తకాలు, ఉచిత ఏకరూప దుస్తులు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం వీటన్నిటికీ మించి, ఉన్నత చదువులు చదివిన ఉన్నత విద్యా అర్హతలు గల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులచే మంచి నాణ్యమైన విద్యాబోధన జరుగుతున్నదని గ్రామంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఏ విషయం లోనైనా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులతో పోటీ పడలేరని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలన్నీ ఉపయోగించుకుని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని కోరారు. ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి చందా రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం గురించి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు అందిస్తున్న నాణ్యమైన విద్యా విధానం గురించి ప్రభుత్వ పాఠశాల ఆవశ్యకతను తెలియజేసారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులచే గొప్పగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయుల సంఘ కన్వీనర్ శశికుమార్, రఘునాథ్ పూర్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మనోజ్ కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మన్ నంద శ్రీలత మల్లేష్, మాజీ గ్రామ ఉపసర్పంచ్ నర్సిరెడ్డి, ఎర్రగుంట సునీల్, పాల ఉత్పత్తిదారుల సంఘ అధ్యక్షులు పెంటపర్తి రాజిరెడ్డి, మాజీ విద్యా కమిటీ చైర్మన్ భూపతి యాదగిరి పెంటపర్తి రవీందర్ రెడ్డి, గ్రామ పెద్దలు రూండ్ల రామిరెడ్డి మల్లేష్, రవీందర్, శ్రీనివాస్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మొదటగా కార్యక్రమాన్ని సరస్వతి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం



తుర్కపల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

తుర్కపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో పాకిస్తాన్ టెర్రరిస్టుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు కందుకూరి చిన్న చలమయ్య మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లోని పహల్గామ్ లో ఉగ్రవాదులు టూరిస్టుల పైన దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. దాడి చేసేటప్పుడు వారిని ఏ దేశం, ఏ కులం అని చూడలేదని హిందువులను మాత్రమే టార్గెట్గా చేసుకొని చంపారని అన్నారు. ఈ చర్యకు పాకిస్తాన్ తగిన మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. ఈ దాడిని ప్రపంచంలో ఉన్న హిందువులందరూ ఏకమై ముక్తకంఠంతో ఖండించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ధ్యాన బోయిన సత్యనారాయణ ,జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆకుల రమేష్, నాయకులు దొంకెన రాజు గౌడ్, మేకల పాండు, మాలోతు రమేష్ నాయక్, బానోతు శంకర్ నాయక్, చాంద్ పాషా, చిలుకూరి రమేష్, గోనె కృష్ణ ,కందుకూరి వేణు, పాముల రామచంద్రం, రాగుల శేఖర్ ,నరేష్ నాయక్, రాము నాయక్, బోగీకర్ శీను, నాగపురి యాదగిరి ,బోయిన కిరణ్, ఆకుల శివ, దొంకని వంశీ పాల్గొన్నారు

# ప్రభుత్వ మోసాలను ఎండగట్టడానికి ప్రజలు సిద్ధం. :మాజీ ఎమ్మెల్యే



ఆలేరు ఏప్రిల్ 24 ప్రభాతవార్త

ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ఇప్పటికే రాష్ట్ర ప్రజలంతా సిద్ధమయ్యారనిఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. గురువారం ఆలేరు పట్టణం లో రహదారి బాంగ్లాలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 27న పెద్ద ఎత్తున హనుమకొండలో నిర్వహించ తలపెట్టిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తికాకముందే పూర్తిగా విఫలమైందన్నారు. ముఖ్యంగా రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే స్థానిక సంస్థల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి ఇప్పటికే సిద్ధమయ్యారన్నారు. రైతు భరోసా రుణమాఫీ వంటి పథకాలతో రైతులను చాలా దారుణంగా మోసం చేసిన ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఈ ప్రభుత్వం చేస్తున్న మోసాలను కుట్రలను ప్రజలు గమనిస్తున్నా న్నారు.ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం, సెక్రటరీ జెనరల్ కుండె సంపత్, మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, సింగిల్ విండో డైరెక్టర్ కుళ్ల సిద్దులు,మాజీ సర్పంచ్ ఎస్ రెడ్డి మహేందర్ రెడ్డి, పల్లె మహేష్, ఎండీ ఫయాజ్,జింకల భరత్, తదితరులు పాల్గొన్నారు.

# మదర్ డైరీకి 50 కోట్ల ఆర్థిక సహాయం ఇవ్వాలి



ఆలేరు ఏప్రిల్ 24 ప్రభాతవార్త

నష్టాల్లో కూరుకుపోయిన మదర్ డైరీకి రూ.50 కోట్ల ఆర్థిక సహాయం అందించి, పాడి రైతులను కాపాడాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ పాల రైతుల రాష్ట్ర సదస్సులో మాట్లాడుతూ.రాష్ట్రంలోని మదర్ డైరీ, విజయ డైరీ, కరీంనగర్ డైరీ, ముల్కనూర్ డైరీలతో పాటు ప్రైవేట్ డైరీలు తక్కువ రేటుకే పాల సేకరణ చేసి రైతులను నష్టాల్లోకి నెట్టి వేస్తున్నాయని విమర్శించారు. ఇటీవల భువనగిరి కలెక్టరేట్ వద్ద ధర్నా చేసిన అనంతరం ప్రభుత్వం విజయ డైరీకి రూ.50 కోట్లు మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. అదే తరహాలో మదర్ డైరీకి ఐదు బిల్లులు పెండింగ్లో ఉండగా ప్రభుత్వం స్పందించకపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ప్రతి పది రోజులకు ఒసారి పాల బిల్లులను చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, గత రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఇన్సెంటివ్ మొత్తాలను రైతులఖాతాల్లో వేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో లీటరుకు రూ.5 ఇన్సెంటివ్ ఇవ్వాలని హామీ ఇచ్చిన నేపథ్యం లో దాన్ని అమలు చేయాలని గుర్తు చేశారు. పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా లీటరు పాలకు కనీసం రూ.80 చెల్లించాలని, ప్రైవేట్ పాల సేకరణను నియంత్రించి ప్రభుత్వ రంగ డైరీలను బలోపేతం చేయాలని సూచించారు. పాడి పశువులకు 50 శాతం సబ్సిడీపై దాణా, 80 శాతం సబ్సిడీపై గడ్డి కోసే యంత్రాలు ఇవ్వాలని అన్నారు.పాడి రైతులకు రూ.మూడు లక్షల వరకూ వడ్డీలేని రుణాలు, భూమిలేని రైతుల కు 90 శాతం సబ్సిడీపై పశువుల పంపిణీ, పశువులకొట్టం నిర్మాణానికి రూ.2 లక్షల సబ్సిడీ, రైతులకు బీమా సౌకర్యంకల్పించి బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోమంగ నరసింహులు ,బూడిద భిక్షమ య్య గౌడ్, పోతిరెడ్డి సుదర్శన్, తీగల సాగర్, బొంతల చంద్రారెడ్డి, మేక అశోక్ రెడ్డి, మదర్ డైరీ మాజీ డైరెక్టర్లు నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు రూ.5వేల ఆర్థిక సాయం

మోటకొండూర్ ఏప్రిల్ 24 ప్రభాత వార్త

మండల పరిధిలోని తేర్యాల గ్రామానికి చెందిన నల్ల కృష్ణవేణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అదే గ్రామానికీ చెందిన మోటె లక్ష్మీ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు ఎల్లెల సంజీ వరెడ్డి గురువారం పరామర్శించి ఇరు కుటుంబాలకు 5000 రూపాయల, చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పంజల రాజు , సామ భూపాల్ రెడ్డి, బొంగు పుల్లయ్య,వాకిటి విమల,ఇరుకుల సునీత, నల్ల యాదగిరి,భూరెడ్డి సుధాకర్ రెడ్డి,మంత్రి శంకరయ్య,పంజల రామనర్సయ్య, పాల్గొన్నారు.

# యాదగిరి గుట్ట



## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

రాజాపేట ఏప్రిల్ 24 ప్రభాతవార్త

రాజాపేట మండలంబొందుగుల గ్రామంలో బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులుముత్యం రాజు గ్రామ శాఖ ఆధ్వర్యంలో గురువారం బోదాస్ సత్తయ్య దశదినకర్మ సందర్భంగా 50 కిలోల బియ్యం అందజేశారు. బిజెపి పార్టీ సీనియర్ నాయకులు జిల్లా కౌన్సిలర్ పుట్ట వీరయ్య, చాపురం శ్రీశైలం, అమరా సిద్దులు, పున్నమైన రాజు, కోనేటి శ్రీరామ్, ఉప్పరి సిద్దులు,భల్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ఆరాధన మహోత్సవం



రాజాపేట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

రాజాపేట మండలం నమిల, రాజాపేట గ్రామాలలో సత్యసాయి మండలిల ఆధ్వర్యంలో గురువారం ఆరాధన మహోత్సవ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నమిల గ్రామంలో సత్యసాయి మండలి ఆధ్వర్యంలో ఉదయం నగర సంకీర్తన, శ్రీ స్వామివారికి ప్రత్యేక హారతి భజన, భక్తి గీతాలు,ప్రసాద వితరణ జరిగింది. శ్రీ సత్య సాయి సేవా సమితి నమిల అధ్యక్షులు నంగునూరు కృష్ణమూర్తి, పుసునాల రాంచందర్, పుసునాల సాయి కృష్ణ, చింతగింది కర్ణాకర్ ఇతర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాజపేటలో నూతనంగా నిర్మిస్తున్న సత్యసాయి ఆలయ భవనం వద్ద సత్యసాయి చిత్రపటం వద్ద ఆరాధన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పేదలకు, ప్రజలకు మజ్జిగ ప్యాకెట్లు, బ్రెడ్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడిశెట్టి సత్యనారాయణ, పుల్లూరు శ్రీనివాసులు, బీర్ల బాలకృష్ణ, జడల ప్రవీణ్ గౌడ్, సకినాల శ్రీనివాసులు, ఊట్కూరు శ్రీనివాసులు గౌడ్, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

## రాజపేట గ్రామసభలో పాల్గొన్న డిపిఓ

రాజాపేట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త



రాజాపేట మండల కేంద్రంలో గురువారం పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ప్రత్యేక గ్రామసభలో డీపీఓ సునంద పాల్గొన్నారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్య పారిశుద్ధం ఇతర అంశాలపై ప్రజల నుంచి వచ్చిన స్పందన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. వారి అనుమానాలను నివృత్తి చేశారు. గ్రామసభ లక్ష్యాన్ని డిపిఓ సునంద తెలియజేశారు. పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఎంపిఓ ఆవుల కిషన్, అన్ని పార్టీల నాయకులు,గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్

తుర్కపల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం రామోజీ నాయక్ తండ, ధర్మారం గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగం పట్ల అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ,జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, నాయకులు ఎల్లగల వెంకటేష్, మహేందర్ రెడ్డి, వల్లపు రమేష్ ,పట్టు నాయక్ ,వెంకటేష్, శివా నాయక్, రాములు నాయక్, సురేందర్ నాయక్, లకావత్ రాజు నాయక్, పరుష రాములు, మాత్య నాయక్, చందర్ నాయక్, రవీందర్ నాయక్, గుగులోతు రాజు నాయక్ పాల్గొన్నారు

# వెలిశాల గ్రామంలో పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం

**పోలీసుల నిరంతర తనిఖీలు ప్రజా భద్రత కోసం.**
**ప్రజల రక్షణ కోసం పోలీసులు ఉన్నారు**
**గ్రామంలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు జీవించాలి.**
**వర్గ పోరు ఉంటే గ్రామం అభివృద్ధి చెందదు.**

*తిరుమలగిరి ఏప్రిల్ 24 ప్రభాతవార్త.*

తిరుమలగిరి పోలీసు స్టేషన్ పరిధిలోని వెలిశాల గ్రామంలో పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా ఎస్పీ కె .నర్సింహ ఐపీఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని చట్టాల అమలు, నేరాల నివారణ, చట్టపరిధిలో సమస్యల పరిష్కారము, చట్టానికి లోబడి పౌరులు నడుచుకోవాల్సిన విధానము, శిక్షలు అమలు, సామాజిక అంశాలు, మూడనమ్మకాలు, రోడ్డు భద్రత, సైబర్ మోసాల నివారణ, ప్రజా భద్రత, శాంతిభద్రత రక్షణ, నేరాల నివారణలో ప్రజలు పోలీసు ల భాగస్వామ్యం మొదలగు అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు ఉన్నది ప్రజల భద్రత కోసమే, పోలీసు తనిఖీలు నిర్వహించడం ప్రజల రక్షణ కోసమే అని ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరిస్తూ పోలీసు సూచనలు పాటించాలని చట్టానికి లోబడి నడుచుకోవాలని అన్నారు. సమస్యాత్మక వ్యక్తులు, అలవాటుగా నేరాలకు పాల్పడే వ్యక్తులు, గొడవలు తగాదాలు సృష్టించేవారు ఇలాంటి వారిలో చట్ట పరిధిలోకి తెచ్చి మార్పు తేవడం, తద్వారా ప్రశాంతమైన సమాజ నిర్మాణం పోలీసుల లక్ష్యం, దీనికోసం జిల్లాలో పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం అన్నారు. దీనిలో భాగంగానే బుధవారం రాత్రి



వెలిశాల గ్రామ ప్రజల ముందుకు వచ్చి మాట్లాడుతున్నామని తెలిపారు.. ప్రతి ఒక్కరూ ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉండాలి, వృదా కర్చులకు పోవద్దు, బెట్టింగ్ లాంటివాటికి పాల్పడి అప్పుల పాలు కావద్దని ఆయన చెప్పారు. యువత కేసుల్లో చిక్కుకోవద్దు, ఎన్నికల సమయంలో యువత జాగ్రత్తగా ఉండాలి, పల్లెల్లో ప్రశాంత వాతావరణం ఉండాలి అన్నారు. ప్రజలు ఎండా, వాన, రాత్రి, పగలు అనక కష్టం చేసి సంపాదించుకున్న డబ్బులను ప్రజల అత్యాశను ఆసరాగా చేసుకొని సైబర్ మోసగాళ్లు సైబర్ నేరాలు చేస్తూ ప్రజలను ఆర్థిక నష్టాలకు గురి చేస్తున్నారు, అత్యాశకు పోయి అపరిచితులు అడిగే వ్యక్తిగత వివరాలను బ్యాంకు ఖాతా, వివరాలను ఆధార్ వివరాలను ఇవ్వవద్దు అన్నారు..సామాజిక అంశాలు రోడ్డు భద్రత సైబర్ నేరాలు మహిళల రక్షణ చట్టాల అమలు మొదలగు అంశాల గురించి పోలీసు కళాబృందం వారు సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డిఎస్పీ పార్థసారధి సీఐ రఘువీర్ రెడ్డి స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు సిబ్బంది గ్రామ పెద్దలు యువత పౌరులు తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభకు జిల్లా నుండి 40 వేల మంది తరలింపు

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



దక్షిణ భారతదేశంలో మరో కుంభమేళాగా తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ రజతోత్సవ సభ జరగనుందని మాజీ రాజ్యసభ సభ్యులు, బి ఆర్ ఎస్ పేట జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా బి.ఆర్.ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 27న జరగనున్న ఎల్కతుర్తి టిఆర్ఎస్ రజతోత్సవ సభలో కెసిఆర్ మాటల కోసం అన్ని వర్గాల ప్రజలంతా ఎదురుచూస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని రైతుల పంటలకు నీళ్ల ఇవ్వకపోవడంతో పంటలు ఎండిపోయాయని పండిన కొద్ది పంటను కొనక రైతులు ధాన్యం తగలబెట్టి నిరసన వ్యక్తం చేస్తూ మళ్లీ కెసిఆర్ ను కోరుకుంటున్నారని అన్నారు. నాడు 14 ఏళ్ల ఉద్యమం చేసిన, పదేళ్లపాటు అభివృద్ధి చేసిన, నేడు 16 నెలలు ప్రతిపక్షంలో ఉన్న తెలంగాణ ప్రజల కోసమే బిఆర్ఎస్ పని చేస్తుందన్నారు. కెసిఆర్ ఇన్నాళ్లు మోనంగా ఉన్నాడని ఇప్పుడు సభలో ఏం చెబుతాడో మాకు ఏం భరోసా ఇస్తాడో అని ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. సూర్యాపేట జిల్లా నుంచి 40 వేల మందిని తరలించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. అన్ని గ్రామాలు, వార్డుల్లో సమావేశాలు ఏర్పాటు చేసి బిఆర్ఎస్ పదేళ్ల అభివృద్ధిని, 16 నెలల ప్రభుత్వ వైఫల్యాన్ని వివరించామన్నారు. సభకు వెళ్లే రూట్ మ్యాప్, పార్కింగ్ సౌకర్యం సాయంత్రం వరకు సిద్ధమవుతుందన్నారు. మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆధ్వర్యంలో బండెనుక బండి కట్టి 16 బండ్లుగా పయనమైన రైతుల ఎడ్ల పండ్లకు గ్రామ గ్రామాన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని దీంతో రేవంత్ పాలనపై దాడి చేసేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారని అన్నారు. నేడు కరెంటు ఇవ్వడం లేదని రైతులకు నీళ్ల ఇవ్వడం లేదని పండిన కొద్ది పంటను కొనడం లేదని ఇటీవల గుర్రం తండా వద్ద రైతులు ధాన్యం తగలబెట్టిన సంఘటనను గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు ప్రజల వద్దకు వస్తే ప్రజలు తిరగబడతారని వారి వద్దకు రావడం లేదని, జిల్లాకు మంత్రిగా ఉన్న ఉత్తంకుమార్ రెడ్డి ఇప్పటివరకు ఒక్క సమీక్ష కూడా చేయలేదని ప్రజలను, రైతులను పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నారు. బి ఆర్ ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలి వచ్చేందుకు సిద్ధమవుతున్నారని ఆర్టీసీ, ప్రైవేట్ వాహనాలు ఏర్పాటు చేసినప్పటికీ సరిపోవడం లేదన్నారు. ఈనెల 27న జరగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు అన్ని వర్గాల ప్రజలు రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం, మాజీ జెడ్పిటిసి జిడి బిక్షం, నాయకులు బొమ్మ గాని శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## జ్ఞాపకశక్తిని పెంపొందించేందుకు యోగా దోహదం

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

విద్యార్థుల్లో జ్ఞాపక శక్తి పెంపొందుటకు యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని సూర్యాపేట ఉన్నత యోగ శిక్షణ కేంద్రం యోగా గురువు చాడ పాపిరెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ కళ్యాణ మండపంలో విద్యార్థులకు వేసవి సెలవులను పురస్కరించుకొని గురువారం నుండి ప్రారంభమైన మే 4 వరకు జరుగు ఆధ్యాత్మిక ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థులు యోగ చేయటం వల్ల మానసిక ప్రశాంతత కలిగి జ్ఞాపకశక్తి పెంపుతుందన్నారు. విద్యార్థులు వేసవి సెలవుల్లో ఇంటర్నెట్ , మొబైల్ వాడకం తగ్గించి యోగ పై దృష్టి సారించాలన్నారు. ప్రతిరోజు ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు ఉచితంగా ఈ శిక్షణా తరగతులునిర్వహించబడుతున్నాయని, తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించి తమ పిల్లలను యోగా శిక్షణ తరగతులు పాల్గొనే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట*

)జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీశారదను గురువారం కోర్టు సముదాయం లో జిల్లా ఎస్పీ నరసింహ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.జిల్లాలో నేరాల నమోదు, దర్యాప్తు, కోర్టు క్యాలండర్ నంబర్, కేసు ట్రైయల్స్, లోక్ అదాలత్ నిర్వహణ, కేసుల్లో నేరస్తులకు శిక్షల అమలు మొదలగు అంశాల గురించి చర్చించారు. కోర్టు అధికారులు పోలీసు సమన్వయంతో పని చేసి త్వరితగతిన కేసుల పరిష్కారం చూపాలని ప్రధాన న్యాయమూర్తి అన్నారు.



# సూర్యాపేట




## బిఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ

*తిరుమలగిరి ఏప్రిల్ 24 ప్రభాతవార్త.*



బిఆర్ఎస్ పార్టీ25 రజితోత్సవ బహిరంగ సభ వరంగల్ లో జరుగుతున్న భారీ బహిరంగ సభ పోస్టర్లను తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్ చేతుల మీదగా వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈనెల 27న జరగబోయే వరంగల్ భారీ బహిరంగ సభకు తుంగతుర్తి నియోజకవర్గం నుండి అత్యధిక బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలి అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ సూర్యాపేట జిల్లా నాయకులు దయా యాదవ్,కోల మలకయ్య,తోర్పునూరి హరీష్,పెరుమాండ్ల పురుషోత్తం, దాసగాని ఉదయ్,బందెల మోహన్,బందెల నాగన్న, పెరుమాండ్ల ప్రవీణ్,అశోక్,రెంటాల లాజర్,కోల శాంతి,వల్లపుశోభన్ బాబు,ననుబాల హరీష్,కోల గణేష్,నక్క సురేష్,నక్కమహేష్,తదితరులు పాల్గొన్నారు.

## కంఠమ మహేశ్వరుని ఆలయ నిర్మాణం కోసం విరాళం

*తుంగతుర్తి . ఏప్రిల్ 24. ప్రభాతవార్త.*



పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో నిర్మిస్తున్న కంఠమ మహేశ్వరుని ఆలయ నిర్మాణం కోసం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ పంపిన 25 వేల రూపాయలను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పులుసు యాదగిరి బిఆర్ఎస్ నాయకులు తాటికొండ సీతయ్య గుండ గాని రాములు మట్టపల్లి శ్రీశైలం గౌడ సంఘం నాయకులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ నిర్మాణంతో ఐక్యత పెంపొతుందని అన్నారు. ఆలయ నిర్మాణం త్వరలో పూర్తి చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు వర్దెల్లి లింగయ్య , వర్దెల్లి సత్యనారాయణ, వర్దెల్లి మహేష్ ,వర్థెల్లి శ్రీకాంత్, వర్దెల్లి వీరభద్రం, గుండ గాని సందీప్, గుండగాని నారాయణ ,సైదులు ,బిక్షం ,మల్లయ్య, వీరయ్య ,వెంకన్న ,హరీష్ ,గణేష్ ,లక్ష్మయ్య ,కృష్ణ ,వెంకన్న ,స్వామి ,బిఆర్ఎస్ నాయకులు సింహాద్రి, నిరంజన్ రెడ్డి ,ఉప్పలయ్య ,కరుణాకర్ , కేశవరెడ్డి ,సత్యనారాయణ ,లింగయ్య ,మహేష్ ,పాపయ్య ,కృష్ణయ్య , శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ఐదు ట్రాక్టర్ల ఇసుక సీజ్

*తిరుమలగిరి ఏప్రిల్ 24 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం గ్రామం వద్ద అక్రమంగా నిలువచేసిన ఐదు తిప్పుల ఇసుక డంపును తిరుమలగిరి తాసిల్దార్ ఆదేశాల అనుసారం గురువారం రోజు సీజ్ చేశారు. సీజ్ చేసిన వారిలో అధికారులు ఆర్ ఐ సుజిత్ రెడ్డి రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కన్నుల పండుగగా సర్వేల్ బొడ్రాయి తృతీయ వార్షికోత్సవ వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో బొడ్రాయి తృతీయ వార్షికోత్సవ వేడుకలను గురువారం కన్నుల పండుగగా నిర్వహించారు. వేడుకలకు స్థానిక మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ మెమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలు ముఖ్య అతిధులుగా వేర్వురుగా సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల, ఎమ్మెల్సీలు ఉత్సవాల్లో తొలి సారిగా కలుసుకోవడంతో సత్యంకు శుభాకాంక్షలు తెలుపుకుని కాసేపు ముచ్చటించుకున్నారు. గ్రామ ప్రజలు



సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. అదే విధంగా వేడుకలకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డితో పాటు గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమరులైన కుటుంబాలను ఆదుకోవాలి

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 24 ప్రభాతవార్త*

:కాశ్మీర్ లోని పహాల్గామాలో పర్యాటకులపై చేసిన ఉగ్రవాదుల దాడులను ప్రముఖులు,మేధావులు ప్రజాతంత్ర వాదులు ఖండించాలని, దాడికి బాధ్యత వహిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమరులైన కుటుంబాలను ఆదుకోవాలని, దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులను కఠినంగా శిక్షి ంచాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ అన్నారు. గురువారం స్థానిక జగ్జీవన్ రామ్ చౌరస్తాలో ఉగ్రదాడిని నిరసిస్తూ కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో శాంతిభద్రతలు కాపాడవలసిన కేంద్ర ప్రభుత్వం నిరక్ష ్యంగా వ్యవహరించడంతో 23 మంది పర్యాటకులు తమ ప్రాణాలు కోల్పోయారని, గతంలో కులువామా ఘటన జరిగిన సందర్భంగా అనేక కట్టుది చెప్పిన కేంద్ర ప్రభుత్వం దాడి జరిగిన అనంతరం అత్యవసర సమావేశాలు జరపడం విడ్డూరం అని అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులను కఠినంగా శిక్షి ంచి ఉగ్రవాదుల దాడిలో మరణించిన అమరవీరుల



కుటుంబాలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మాయ కృష్ణ, దయ్యాల నరసింహ, గడ్డం వెంకటేష్, ప్రజాసంఘాల నాయకులు గంధమల్ల మాతయ్య, వడ్డేబోయిన వెంకటేష్, వనం రాజు, చింతల శివ, లావుడియా రాజు, మచ్చ భాస్కర్, ఈర్ల రాహుల్, షేక్ రియాజ్, సాజిద్, సోహెల్, నేహాల్, సాయి, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ టెన్త్ పరీక్షలో ఒకరికి బదులు మరొకరు

## సబ్ కలెక్టర్ ఆదేశాలతో తహసీల్దార్ తనిఖీ ఇద్దరిపై కేసు నమోదు

*మిర్యాలగూడ. ఏప్రిల్ 24 ప్రభాతవార్త*

ఓపెన్ టెన్త్ పరీక్షలో ఒకరికి బదులు మరొకరు రాస్తూ పట్టుబడిన సంఘటన గురువారం మిర్యాలగూ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో వెలుగులోకి వచ్చింది. ఓపెన్ టెన్త్ పరీక్షలో ఒకరికి బదులుగా మరొకరు రాస్తున్నట్లు సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కి అందిన సమాచారం మేరకు తహసీల్దార్ హరిబాబు తనిఖీలు చేయగా ఇద్దరు పట్టుబడినట్లు తెలిపారు. బకల్వాడ ఉన్నత పాఠశాలలో ఓపెన్ టెన్త్ పరీక్షకు దరఖాస్తు చేసిన గువ్వల శ్రీనివాస్ కు స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో సెంటర్ పడింది. గువ్వల శ్రీనివాస్ కు బదులుగా అప్పాముల శ్రీనివాస్ అనే మరో విద్యార్ధి పరీక్ష రాస్తుండగా గుర్తించి పట్టుకున్నారు. ఈనెల 20 నుంచి ఓపెన్ టెన్త్ పరీక్షలు జరుగుతున్నప్పటికి చివరిరోజు సాంఘీక శాస్త్రపరీక్షలో అక్రమాలు జరుగు తున్నట్లు ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శి వస్కుల మట్టయ్య సబ్ కలెక్టర్, తహసీల్దార్, ఎంఈవోలకు ఫిర్యాదు చేశాడు. రూమ్ నెంబర్ 8లో 166 రూల్ నెంబర్లో ఒకరికి బదులు మరొకరు పరీక్ష రాస్తున్నట్లు గుర్తించి పిర్యాదు చేయగా, సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకుపరీక్షాకేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్, కోర్డినేటర్లపై విచారణ నివేదికను డీఈవోకు పంపుతామని ఎంఈవో బాలునాయక్ తెలిపారు. కాగా గురువారం పట్టణంలోని నాలుగు పరీక్షాకేంద్రాలను డీఈవో భిక్షపతి తనిఖీ చేయగా, మాస్ కాపీయింగ్ ఘటన విషయమై విలేకరులు డీఈవోను ప్రశ్నించగా ఓపెన్ పరీక్షలు ఓపెన్ గానే జరుగుతాయని సమాధానం చెప్పడం గమనార్హం. విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి వస్కుల మట్టయ్య. పట్టణంలోని ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షల్లో విద్యార్థుల నుంచి ఆయా సెంటర్లలో అక్రమంగా వేలాది రూపాయలు వసూలు చేశారని, దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శివర్గ సబ్యులు వస్కుల మట్టయ్య డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ధర్మానాయక్, సెంటిమేరి పాఠశాలలో దశరద్నాయక్, బకల్వాడ పాఠశాలలో రాజు, బాలికల ఉన్నత పాఠశాలలో బాలునాయక్ విద్యార్థుల నుంచి పరీక్షల్లో కాపీ చేయించేందుకుగాను ఒక్కొక్కరి నుంచి రూ.2500 నుంచి రూ.4వేల వరకు వసూలు చేశారని ఆరోపించారు. ఒకరికి బదులుగా మరొకరు పరీక్షలు రాసేందుకు గాను రూ.5 నుంచి రూ.8వేలు వసూలు చేశారని, దీనిపై సమగ్ర విచారణ జరిపించి బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు

## .కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల లో తల్లిదండ్రులకు పాదపూనైతిక విలువలు

*హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 24:*

మృగ్యమైతున్నాయి, సమాజం లో కనీస విలువలు కనుమరుగవుతున్నాయి అని గగ్గోలు పెడ్తున్న నేపథ్యంలో లో, క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక సంస్కారం మొదలైన అంశాలు పెంపిదించడంలో కృషి చేస్తూ, విద్యార్థులను మంచి నడవడిక వైపు నడిపించడం లో కృతకృత్యులవుతున్నారు అనుముల మండలం కొత్తపల్లి పాఠశాల ఉపాధ్యాయులు గురువారం తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తల్లిదండ్రుల గొప్ప తనాన్ని, సమాజం లో పాటించవలసిన విలువలను, అమ్మ నాన్న ల కష్టాన్ని, బిడ్డల కోసం అమ్మానాన్న లు పడే ఆరాటాన్ని తెలియజేసే వ్యాఖ్యానాలు చేసారు. అనంతరం జెడ్ పి హెచ్ ఎస్ కొత్తపల్లి జిహెచ్ ఎం దాస వెంకన్న మాట్లాడుతూ మన మండలం, చుట్టుపక్కల గ్రామాలలోనే ఇలాంటి విలువలను పెంచే వినూత్న కార్యక్రమాలను నిర్వహించడం మొదటిసారని, ఇలాంటి కార్యక్రమాల వలన సామాజిక విలువలు పునరు



ద్ధరించబడతాయని, నేటి సమాజానికి ఇలాంటివి చాలా అవసరమని, ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించిన కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని కొనియాడారు. తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేసారు. బడి అభివృద్ధికి దాతలుగా ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. జె. నిర్మల, ఉపాధ్యాయులు మాధవి, దివ్యలక్ష్మి ్మ, ఓసరిత, తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన రిపోర్టర్ కు ఆర్థికసాయం

*కూసుమంచి, ఏప్రిల్ 24 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలంలో జర్నలిస్ట్ గా పని చేస్తున్న బోడియతండాకు చెందిన భూక్యా రాజేష్ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పెంద్ర అంజయ్య, సహచర జర్నలిస్ట్ లు గురువారం రాజేష్ ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్న ఖమ్మంరూరల్ మండలంలోని ఆరెకోడు తండా వెళ్లి పరామర్శించి, ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా వారు ప్రమాదం జరిగిన తీరు, అందుతున్న చికిత్స గురించి వాకబు చేశారు. రాజేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు.




## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లకు ఘన సత్కారాలు

*చౌటుప్పల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త*



చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్‌గౌడ్, ఇటీవల బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షునిగా ఎన్నికైన బాల్యం వెంకటాచలపతి, అలాగే పదవీ విమరణ పొందిన ఎంవి.చారీలను గ్రామీణ కళల పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో వ్యవస్థాపక అధ్యక్షులు ముప్పిడి సైదులుగౌడ్, అధ్యక్షులు గ్యార కిష్టయ్య, గౌరవ సలహాదారులు దొడ్డి రాములు, డైరెక్టర్స్ బొడిగె ప్రభాకర్, కురుమిద్దె గోపాల్ తదితరులున్నారు.

## స్థలం కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

*చౌటుప్పల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయం సమీపంలో చిరు వ్యాపారుల కోసం ప్రభుత్వం స్థలం కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం ఐఎన్‌టియుసి ఆధ్యంలో చిరు వ్యాపారులు సిఎం రేవంత్, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా కేటాయించిన స్థలంలో షెడ్ నిర్మాణం కోసం భూమిపూజ చేశారు. అనంతరం స్థలం కేటాయించినందుకు మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డికి చిరు వ్యాపారులు మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. వేడుకల్లో ఐఎన్‌టియుసి నాయకులు బోయ రామచంద్రం, లందగిరి బీమయ్య, సామకూర రాజయ్య, ఎండి.చాంద్, ముత్యాల గణేష్‌కుమార్, బోదుల యాదయ్య లతో పాటు పెద్ద సంఖ్యలో చిరు వ్యాపారులు తదితరులున్నారు.

## ఉగ్రవాదులు దాడికి నిరసనగా కొవ్వొత్తులు నివాళులు

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 24ప్రభాతవార్త*

జమ్ము కాశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన పర్యాటకులకు నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో హైస్కూల్ ఆవరణలో కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. గురువారం మండల కేంద్రంలోని నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడి చాలా అమానుషమైన చర్యగా పేర్కొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడి భారత దేశం అంతా ఒక్కసారిగా ఉలిక్కి పెడిందని, ప్రశాంత కాశ్మీర్‌లో ఉగ్రవాదులు తమ కర్కశాన్ని చూపించారన్నారు.ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్ష కార్యదర్శులు ప్రతికంఠం శంతన్ రాజు, ఎలిమినేటి మురళీకృష్ణ, మాజీ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ గౌడ్, పోతగాని మల్లేశం గౌడ్, యువజన మండలి సీనియర్ సభ్యులు దొంతరబోయిన మురళికృష్ణ, మొలుగురి కరుణాకర్, యువజన మండలి సభ్యులు పాల్గొన్నారు



## చలో వరంగల్ బహిరంగ సభ ను విజయవంతం చేయండి

నూతనకల్.... ఏప్రిల్ 24 ప్రభాతవార్త..

ఈ నెల 27 న వరంగల్ లో జరిగే భారత రాష్ట్ర సమితి రజతోత్సవ మహా సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం.తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ భారీ బహిరంగ సభకు ఇంటికి ఒకరు చొప్పున భారీ ఎత్తున రైతులు, యువకులు, కార్మికులు, కర్షకులు సభకు తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్,నాయకులు గాదుదుల



లింగరాజు యాదవ్, మండది సోమిరెడ్డి, చూడి లింగారెడ్డి బోల్క గంగయ్య,మొగుళ్ళ వెంకన్న,మల్లికార్జున్, రేసు వెంకటేశ్వర్లు కనకటి మహేష్ ఉప్పుల,వీరయాదవ్,వెంకన్న, నాగు నాయక్ మల్లయ్య లింగారెడ్డి బండి అనిల్ లింగయ్య నరేష్ నాగావారి తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దుశ్చర్యలను తిప్పి కొట్టాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట

)జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం ప్రాంతంలో పర్యాటకులపై దాడి చేసి 27 మందిని చంపిన ఉగ్రవాదుల చర్యలను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఈ దాడిని దేశ ప్రజానీకం ముక్తకంఠంతో ఖండించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి



గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అన్నారు. జమ్ము కాశ్మీర్ లోని పహల్గాం పర్యాటక ప్రదేశాలను సందర్శించడానికి వెళ్లిన 27 మంది పర్యాటకులను విచక్షణరహితంగా దాడి చేసి తుపాకులతో కాల్చి చంపిన ఉగ్రవాదుల చర్యలను దేశ ప్రజానీకం ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. ఇది పిరికిపందల చర్యగా అభివర్ణించారు.ఈ దాడిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉందని మరి కొంతమందికి తీవ్ర గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు భిన్నత్వంలో ఏకత్వం కలిగి వసుదైక కుటుంబ భావన కలిగిన భారత దేశంలో ఇటువంటి విద్వేష విభజన రాజకీయాలను దేశం ఏనాటికి అంగీకరించదని అన్నారు పరస్పర సహకారం సహనం తో ప్రపంచ అభివృద్ధి జరుగుతుందే తప్ప ప్రజల ఆచారాలు సాంప్రదాయాలు ఆహార అలవాట్లపై ద్వేషం పెంచుకోవడం వల్ల ఒనగూరేది ఏమీ లేదని అన్నారు పర్యాటకులపై జరిగిన ఉన్మాద చర్యలకు వ్యతిరేకంగా బాధిత కుటుంబాలకు అండగా దేశ ప్రజానీకం నిలబడాలని కోరారు కేంద్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అన్ని రకాలుగా సహాయం అందించాలని డిమాండ్ చేశారు. దేశంలో ఆర్మీలో రెండు లక్షల పైగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి దేశ భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశ ప్రజలు ఐక్యతతో దుశ్చర్యలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

## కేసుల దర్యాప్తులో అవసరమైన సమాచారాన్ని అందించాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



సైబర్ నేరాల నివారణ, సైబర్ నేరాల కేసుల దర్యాప్తు కు సంబంధించి గురువారం జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ బాబురావు తో కలిసి జిల్లా ఎస్పి నర్సింహా జిల్లాలో పని చేస్తున్న 23 బ్యాంక్ సంస్థల కంట్రోలర్స్, రీజినల్ మేనేజర్ లు, ఆర్బిఐ కౌన్సిలర్ లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. బ్యాంక్ లలో సెక్యూరిటీ, ఏటీఎం ల నిర్వహణ, థర్డ్ పార్టీ అగ్రిమెంట్, ఏటీఎం సెంటర్స్ లలో అలారం సిస్టమ్, బ్యాంక్ లకు నగదు తరలింపు, అనుమానస్పద నగదు బదిలీ, బ్యాంక్ ఉద్యోగులపై దాడులు మొదలగు అంశాల గురించి చర్చించి పోలీసు తరపున ఎస్పి సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పి నరసింహ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు ప్రతి రోజూ పెరుగుతున్నాయి, సైబర్ మోసాల నివారణ కు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించడంలో పోలీసు తో కలిసి బ్యాంక్ ఉద్యోగులు కృషి చేయాలని అన్నారు. కేసుల దర్యాప్తు సంబంధించి పోలీసు ఇన్వెస్టిగేషన్ అధికారులకు సహకరించాలి, డాక్యుమెంటేషన్ సేకరణ, అనుమానస్పద బ్యాంక్ ట్రాంజెక్షన్, బ్యాంక్ అకౌంట్ హోల్డ్ చేయడంలో వేగంగా స్పందించాలి అన్నారు. రకరకాల కేసుల్లో దర్యాప్తు చేసేటప్పుడు నేరస్తుల వివరాలు ఫాస్ట్ ట్యాగ్ ఆధారంగా కేసులు ఛేదించిన సందర్భాలు ఉన్నాయి, ఫాస్ట్ ట్యాగ్ కు బ్యాంక్ అకౌంట్ లు ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ లతో అనుసంధానమై ఉంటాయని ఈ వివరాలు బ్యాంకులో నిక్షిప్తమై ఉన్నందున కేసు ఇన్వెస్టిగేషన్ అధికారికి కోరితే వివరాలు అందించడంలో బ్యాంక్ అధికారులు త్వరగా స్పందించాలి అని కోరారు. పెద్ద మొత్తంలో నగదు బదిలీ అయినా, అకౌంట్ లలో అనుమానస్పదంగా డబ్బు బదిలీలు జరిగినా, క్రికెట్ సీజన్స్ లలో అనుమానాస్పదంగా బదిలీలు, క్రిప్టో మోసాలు, లోన్ యాప్ మోసాలు లాంటివి పోలీసు లకు సమాచారం ఇవ్వాలి అన్నారు. సైబర్ నేరాలు జాతీయ భద్రతకు భంగం కలిగిస్తాయి అన్నారు. ఏటీఎం సెంటర్స్ నందు సాంకేతిక భద్రతను బలోపేతం చేసుకోవాలి, బ్యాంక్ లకు ప్రత్యక్ష నగదు రవాణా చేసేటప్పుడు స్థానిక పోలీసులకు సమాచారం ఇస్తే రక్షణ కల్పిస్తారు అన్నారు. అత్యవసర సమయాల్లో డయల్ 100 కు ఫోన్ చేసి పోలీస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. బ్యాంక్ లలో, ఏటీఎంలలో సీసీటీవీలు ఏర్పాటు చేయాలి, అలాగే కమ్యూనిటీ కార్యక్రమంలో భాగంగా సమాజంలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలి, ట్రాఫిక్ సిగ్నల్స్, జంక్షన్ వద్ద రక్షణ చర్యలు తీసుకోవడంలో పోలీసులతో బ్యాంక్ లు భాగస్వామ్యం కావాలి అన్నారు. శిక్షణ పొందిన వారిని సెక్యూరిటీ గా నియమించుకోవాలి, బ్యాంక్ సెక్యూరిటీ గార్డ్స్ కు సంబంధించి ఆయుధాలకు లైసెన్స్ సక్రమంగా ఉండాలి అన్నారు.పోలీసు సిబ్బంది సమాజ రక్షణలో అహర్నిశలు కృషి చేస్తున్నారని అనుకోని సంఘటనల్లో ప్రమాదాల బారిన పడి మరణిస్తున్నందున ఇబ్బంది కలగకుండా ఇన్స్యూరెన్స్ వచ్చేలా పోలీసు సాలరీ అకౌంట్ లకు మంచి స్కీమ్ లు అనుసందానం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి నాగేశ్వరరావు ,లీడ్ బ్యాంక్ మేనేజర్ బాబురావు, కోదాడ డివిజన్ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి మట్టయ్య, కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ హరిబాబు, సైబర్ సెక్యూరిటీ సెల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, పోలీసు సిబ్బంది, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## అడ్వకేట్ అమెండ్మెంట్ బిల్లును రద్దు చేయాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అడ్వకేట్స్ అమెండ్మెంట్ యాక్ట్ 2025 కు వ్యతిరేకంగా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) సూర్యపేట జిల్లా కార్యదర్శి మారపాక వెంకన్న ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుంకరబోయిన రాజు అధ్యక్షతన (ఐ లు) ముద్రించిన పుస్తకావిష్కరణ గురువారం సూర్యాపేట బార్ అసోసియేషన్ కార్యాలయం లో జరిగింది.ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది నల్లగుంట్ల అయోధ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమెండ్మెంట్ యాక్ట్ 2025 అడ్వకేట్స్ కు వ్యతిరేకంగా ఉన్నదని, దీనిపై అందరి న్యాయవాదుల అభిప్రాయం సేకరించిన తర్వాత బిల్లును ప్రవేశపెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) సీనియర్ నాయకులు మోదుగు వెంకట్ రెడ్డి, గాదే వెంకటరెడ్డి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయండి

మోత్కూర్ ఏప్రిల్ 24 ప్రభాతవార్త



ఈనెల 20న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ రజిత ఉత్సవ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ పిలుపునిచ్చారు గురువారం మోత్కూరు మండలం పనకబండ గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.. అనకబండ గ్రామం నుండి బీఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ బత్తిని తిరుమలేష్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బత్తిని మహేష్ తీళీళీయూత్ మండల ప్రధాన కార్యదర్శి బోటిక ధనంజయ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పొన్నె బోయిన మచ్చగిరి పైళ్ల రమేష్ పొన్నె బోయిన అంజయ్య పైళ్ల బుచ్చయ్య పొన్నె బోయిన నర్సయ్య బత్తిని సుదర్శన్ ముక్కామల అంజయ్య బత్తిని అంజయ్య వల్లందాసు సత్తయ్య ఒర్సు ఇద్దయ్య వడ్డేపల్లి యాదగిరి బత్తిని సోమయ్య బత్తిని మురళి గంధమాల కిష్టయ్య బత్తిని మల్లేష్ లోతుకుంట యాదయ్య మారుపాక శేఖర్ బట్టు రాజమల్లు లోతుకుంట బక్కయ్య బత్తిని వంశీ పొన్నె బోయిన విజయ్ తదితరులు పాల్గొన్నారు

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రవాణా చేయాలి

### జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు

మోత్కూరు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

: అకాల వర్షాలకు రైతులు అప్రమత్తంగా ఉండాలని రైతులకు సూచించాలని,ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు కోరారు.కొనుగోలు కేంద్రాలలో రైతులకు కావలసిన సౌకర్యాలను ఏర్పాట్లు చేయాలని,తూకం చేసిన ధాన్యాన్ని వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి మిల్లర్ల కు తరలించాలని సంబంధిత అధికారులనుఆదేశించారు.మోత్కూరు మండలంలోని పాటిమట్ల గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంను గురువారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా సందర్శించారు.రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తేవాలని,రైతులు తెచ్చిన ధాన్యం తేమ శాతాన్ని కలెక్టర్ స్వయంగా మాయిశ్చర్ మీటర్ ద్వారా పరిశీలించారు.తేమ శాతాన్ని పరిశీలిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తెచ్చుకొని విక్రయించుకోవాలన్నారు. వేసవికాలంలో నీడకు టెంట్ వేయించాలని, త్రాగునీరు ఏర్పాటు చేయాలని, వడదెబ్బ తగలకుండా ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్ లను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం వివరాలను సిబ్బంది రికార్డులలో నమోదు చేస్తూ తేమశాతం వచ్చే వరకు రోజువారీగా రైతుకు తెలియ పరచాలన్నారు.రిజిస్టర్ లో నమోదు చేసి ట్యాబ్ ఎంట్రీలు చేయాలన్నారు. కలెక్టరు వెంట ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పోస్టర్లు ఆవిష్కరణ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా గురువారంవిద్యా శాఖ అధికారి కె అశోక్ సూర్యాపేటలో గోడ పత్రిక ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎండాకాలం స్టూడెంట్స్ వారి సమయాన్ని సద్వినియోగం చేసుకోవడానికి వారిలో దాగిన నైపుణ్యాలను మెరుగు పరచడానికి వేసవి శిక్షణ బాగా ప్రయోజనకరంగా ఉంటుంది అన్నారు.లలిత కళలు డ్యాన్స్ , డ్రాయింగ్, క్రాఫ్ట్, ఎంబ్రాయిడరీ, సంగీతం, వాయిద్యం, మెడిటేషన్, నీతి కథలు, సైన్స్ ప్రయోగాలు, కర్ర సాము,సంస్కృతి పరమైన ఇతరత్ర అంశాలు నచ్చిన వాటిలో శిక్షణ పొందాలని సూచించారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ శనివారం అనగా 26 వ తేదీ నుండి ప్రారంభం అవుతున్నందున స్టూడెంట్ ఆధార్ కార్డు జిరాక్స్ తో రావాలని తెలిపారు.బాల్ భవన్ వేసవి శిక్షణ క్యాంప్ ఎక్కువ సౌకర్యంగా ఉండేలా ఈసారి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) నందు ఏర్పాటు చేసినట్టు గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు జనార్దన్, రమణ, బాల్ భవన్ సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణ రెడ్డి,సిబ్బంది బండారు వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలలో అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి భూభారతి

**భూభారతి చట్టంతో రైతుల సమస్యలు పరిష్కారం**

**భూ సమస్యల పరిష్కారానికి అధికారులే రైతుల వద్దకు వస్తారు**

తుంగతుర్తి. ఏప్రిల్ 24. ప్రభాతవార్తగ్రామాలలో ఉన్న



భూ సమస్యల పరిష్కారానికి అందుబాటులో భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం 2025 అని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ తెలిపారు. గురువారం భూభారతి చట్టం 20 25 పై అవగాహన సదస్సు తుంగతుర్తి పట్టణంలోని ధనలక్ష్మి ్మ ఫంక్షన్ హాల్ నందు జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, రెవెన్యూ డివిజనల్ అధికారి వేణుమాధవరావు, హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పి పి టి చదివి వినిపించి రైతులకు భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం 20 25 పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 14వ తేదీన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి రోజున ఈ నూతన చట్టాన్ని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. సామాన్యులకు, ప్రజలకు అందుబాటులో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం 2025, ఈ భూ భారతి చట్టంలో గ్రామాలలో నెలకొన్న అన్ని సమస్యలకు పరిష్కారం ఉందని దీనిలో కొన్ని అధికారాలు తాసిల్దార్, ఆర్డీవో ,అడిషనల్ కలెక్టర్,కలెక్టర్ స్థాయిలో వికేంద్రీకరణ చేశారని తెలిపారు. మండలాలలో త్వరలో భూ సమస్యల పరిష్కారానికి ఒక ప్రణాళిక ప్రకారం గ్రామాలలో సభలు నిర్వహించి అధికారులే రైతులు వద్దకు వచ్చి పరిష్కరిస్తారని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల ఆప్పిల్ వ్యవస్థ ఉందని, ఆధార్ కార్డులా ప్రతి రైతుకు భూధార్ కార్డు జారీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ధరణి చట్టంలో లేని ఎన్నో, భూభారతి చట్టంలో కల్పించడం జరిగిందని దీనివలన రైతుల సమస్యలు పూర్తిగా పరిష్కరించబడతాయని రెవెన్యూ అధికారులందరూ చట్టం పట్ల పూర్తి అవగాహన పొంది ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం తుంగతుర్తి శాసనసభ్యులుమందుల సామెల్ మాట్లాడుతూ ధరణి వల్ల రైతులు అధికారులు చాలా సమస్యలను ఎదుర్కొన్నారని, గత ప్రభుత్వం ధరణి వల్ల ఎలాంటి పరిష్కారాలు జరగలేదని, అన్నదమ్ములు, అక్క చెల్లెలు భూతగాదాలు బాగా జరిగేవని ,దానివల్లనే ప్రజలు గత ప్రభుత్వాన్ని వ్యతిరేకించారని ఎమ్మెల్యే తెలిపారు.ధరణి వల్ల రాష్ట్ర మొత్తంలో ఒక్క కుటుంబానికి మేలు జరిగిందని శాసనసభ్యులు తెలిపారు. ఉగాదినాడు హుజూర్నగర్ లో సన్న బియ్యం పథకం రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ ఎ. రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలందరికీ



సన్న బియ్యం అందించి ఆదుకున్నారని తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గంలో 294 కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఆర్థికంగా వెనకబడి ఉన్నా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటి అమలు పరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల చేరువవుతుందని ఎమ్మెల్యే అన్నారు. గత పాలకులు 10 సంవత్సరాలు పాలించి ఏడు లక్షల కోట్ల అప్పు చేసి ప్రజలను కష్టాల్లోకి నెట్టి వెళ్లారని ,ప్రజా పాలన ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించి ప్రజలు తెచ్చిన ప్రభుత్వం మాదని, ఉద్యోగ విరమణ పొందిన మేధావులను, రెవెన్యూ అధికార లతో 14 నెలలు శ్రమించి భుభారతి చట్టానికి రపోదిడంజరిగిదని దీనివల్ల రైతులందరికీ న్యాయం జరుగుతుందని నమ్మకం ఏర్పడిందని, అధికారులు కూడా చట్టంతోపాటు, రూల్స్ కూడా రావడం పై ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు . భుభారతిలో అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి రెవెన్యూ అధికారులు రైతుల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి తాసిల్దార్ పి దయానందం తిరుమలగిరి తాసిల్దార్ డి హరిప్రసాద్ ఎంపీడీవో శేషుకుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగలగిరిధర్ రెడ్డి. ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న . కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్. ఉప్పుల రాంబాబు. ప్రజాప్రతినిధులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

సర్కార్ బడులు బలోపేతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని నూతనకల్, మద్దిరాల, తుంగతుర్తి, తిరుమలగిరి,జాజిరెడ్డిగూడెం, నాగారం మండలాలకి చెందిన ఎం ఈ ఓ, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లతో ఫౌండేషన్ లీటరసీ న్యూమరసీ (ఎఫ్ ఎల్ యన్ ) పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్కార్ బడుల్లో చక్కగా చదువు చెప్తామని విద్యార్థుల్లో నమ్మకం కల్గించి వచ్చే విద్యా సంవత్సరంకి ఎక్కువ మంది విద్యార్థులు నమోదు అయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.ప్రతి రోజు విద్యార్థులకి తెలుగు రాయటం, చదవటం నేర్పించెందుకు ఉపాధ్యాయులు సమయం కేటాయించాలని సూచించారు.మొదటగా సులభమైన పదాలు నేర్పి తదుపరి కఠినమైన పదాలు నేర్పాలని అర్థం కానీ విద్యార్థులకి వీడియోల ద్వారా తెలుగు, హిందీ భాషలు నేర్పించాలని తెలిపారు.జిల్లాలో తుంగతుర్తి ప్రాంతం ఆర్థికంగా, అభివృద్ధి పరంగా వెనుకబడిన ప్రాంతం అని ఆ ప్రాంతాన్ని అభివృద్ధి పర్చాలంటే మొదటి ఆయుధం చదువు ద్వారానే సాధ్యం అవుతుందని తెలిపారు. ప్రతి వారం వీక్లీ సెల్ఫ్ అసెస్ మెంట్ లో వెనకబడిన విద్యార్థులు ఎలా మెరుగుపర్చాలో అలోచించి మంచి సంకల్పంతో పని చేసి ఆలోచనలను ఆచరించేలా ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.ఎఫ్ ఎల్ ఎన్ పై 60 రోజుల కార్యాచరణ లో భాగంగా బృందాలు ఏర్పాటు చేసి పేపర్లు తయారు చేసి ఆగస్టు 15 లోపు అందరికి కనీస సామర్థ్యాలు నేర్పించి జిల్లాలో తెలుగు రాయటం, చదవటం రాని వారు ఉండవద్దు అని, వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ద పెట్టి డిజిటల్ క్లాస్ లు నిర్వహించి అర్థం అయ్యేలా భోదించాలని తెలిపారు.మంచి ప్రదర్శన చూపెట్టిన విద్యార్థులకి పెన్నులు, పుస్తకాలు ఇచ్చి అభినందించాలని



అన్నారు.విద్యార్థుల పట్ల టీచర్లు స్నేహ పూర్వకంగా ఉంటూ కనీస సామర్థ్యాలు నేర్పాలని ఎం ఈ ఓ లు,కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు విద్యార్థులవారీగా, పాఠశాల వారీగా పరిశీలించాలని తెలిపారు.ఇప్పటి నుండి ఉపాధ్యాయులు విధుల పట్ల నిరక్ష ్యం వహించకుండా అందరు ప్రతి విద్యార్థివి అసెస్ మెంట్ రిపోర్ట్, వార్షిక పరీక్షల రిపోర్ట్, విద్యార్థుల పని తీరు, తెలుగు ఇంగ్లీష్, గణితంలో కనీస సామర్థ్యాలు, ఎఫ్ ఎల్ ఎన్ అలాగే వార్షిక పరీక్షలు పై రిమార్కులు,విద్యా సంవత్సరం లో విద్యార్థులు ఉపాధ్యాయులు చేపట్టిన మంచి కార్యాచరణ, వెనకబడిన విద్యార్థుల జాబితా రూపొందించి వారిని ఎలా మెరుగుపర్చాలనే ప్రణాళికలు సిద్ధం చేసి హెడ్ మాస్టర్ కి అప్పగిస్తే హెడ్ మాస్టర్ పాఠశాల మొత్తం నివేదిక మండల విద్యాధికారికి సమర్పించాలని తెలిపారు. ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని సీరియస్ గా తీసుకొని విద్యార్థుల సంఖ్య పెంచాలని, పాఠశాల లో చేరిన వారికి మెరుగైన విద్యా భోదించాలని అన్నారు.ఈ సమావేశంలో డిఈఓ ఆశోక్, క్వాలిటీ కో ఆర్డినేటర్ జనార్దన్, ప్లానింగ్ కో ఆర్డినేటర్ శ్రవణ్ కుమార్, ఇంక్లూజివ్ కో ఆర్డినేటర్ రాంబాబు, జనరల్ ఈక్వలిటీ కో ఆర్డినేటర్ పూలమ్మ, ఎం ఈ ఓ లు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా చేపట్టాలి

మోత్కూర్ ఏప్రిల్ 24 ప్రభాతవార్త



ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా చేపట్టాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రవాణా చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ధాన్యం కొనుగోలు నిర్వాహకులను ఆదేశించారు. గురువారం మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా సందర్శించారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాన్ని తీసుకురావాలని రైతులు తెచ్చిన ధాన్యం తేమశాతాన్ని జిల్లా కలెక్టర్ స్వయంగా మాచర్ల మీటర్ ద్వారా పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యలను జిల్లా కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రైతులకు వేసవికాలంలో కొనుగోలు కేంద్రం వద్ద టెంట్లు వేయించాలని, త్రాగునీరు ఏర్పాటు చేయాలని, వడదెబ్బ తగలకుండా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా రైతులు వెంటనే అధికారుల దృష్టికి తేవాలని రైతులకు సూచించారు. కలెక్టర్ వెంట ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలు పరిష్కరించడం కోసమే భూభారతి

మోత్కూరు ఏప్రిల్ 24 ప్రభాతవార్త

ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరగాలని సంకల్పంతో ప్రభుత్వం భూభారతి చట్టాన్ని అమలు చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మోత్కూర్ మండల కేంద్రంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలిసి భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి రైతుకు భూమి సమస్య ఉందని అట్టి సమస్యలను పరిష్కరించడం కోసమే ఎంతో దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని రైతులు ఈ చట్టం ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు భూ కబ్జాలు, భూ అక్రమలు, ఈ చట్టం ద్వారా జరగకపోగా భూమిపై రైతుకు మరింత భద్రత లభిస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ధరణిలో అప్పీలు వ్యవస్థ లేదని నేరుగా కోర్టుకు మాత్రమే వెలవలసి వచ్చేదని, భూభారతి చట్టం ద్వారా ఆపిల్ వ్యవస్థ ఉండటం ద్వారా సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని ఆయన తెలిపారు. భూ సమస్య ఉన్న ప్రతి పేద రైతు భూభారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు రెవెన్యూ శాఖ ద్వారా దరఖాస్తులు స్వీకరించడమే కాకుండా పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తారని లేనిపక్షంలో ఆర్డీవోకు అప్లై చేసుకోవచ్చు అని, లేనిపక్షంలో అప్పటికి పరిష్కారం కాకపోతే కలెక్టర్ కలవాల్సి ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు రెవెన్యూ కలెక్టర్ వీరారెడ్డి ఆర్డీవోలు కృష్ణారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి యాదయ్య, స్థానిక తాసిల్దార్ ఉపేందర్, పిఏసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు ప్రభుత్వ అధికారులు రైతులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## కాంట్రాక్ట్ అధ్యాపకుల సమ్మెకు మద్దతుగా విశ్వవిద్యాలయ బంద్‌కు పిలుపు....




నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 24

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు తమ న్యాయమైన హక్కుల సాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మెకు మద్దతుగా, అఖిల పక్ష విద్యార్థి సంఘాలు గురువారం విశ్వవిద్యాలయ బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ బంద్‌ను బిఆర్ఎస్‌వి, పిడిఎస్‌యు, ఎస్ఎఫ్ఐ, ఎంఎస్ఎఫ్ వంటి ప్రముఖ విద్యార్థి సంఘాలు ఉమ్మడిగా నిర్వహిస్తున్నాయి. అధ్యాపకుల సమస్యలు విద్యార్థుల విద్యా ప్రమాణాలపై నేరుగా ప్రభావం చూపుతున్నందున, ఈ పోరాటానికి విద్యార్థుల మద్దతు అవసరమని సంఘాల ప్రతినిధులు తెలియజేశారు. విద్యార్థుల భవిష్యత్తు, అధ్యాపకుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన ఈ సమ్మె విజయవంతం కావాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. అన్ని విభాగాల విద్యార్థులు శాంతియుతంగా ఈ ఉద్యమంలో భాగస్వాములవ్వాలని వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ బీఆర్ఎస్వీ నాయకులు వాడపల్లి నవీన్ ఎస్ఎఫ్ఐ రవి పిడిఎస్యు హర్ష ఎంఎస్ఎఫ్ తరుణ్ సుధీర్ యూనివర్సిటీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యవసాయానికి "సాయం" అందించడం హర్షణీయం




నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 24

వ్యవసాయం మీద ఆధారపడిన రైతులకు నాణ్యమైన సేవలు, సహాయ సహకారాలను అందించి వ్యవసాయాభివృద్ధికి కృషి చేయాలని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. గురువారం నార్కెట్‌పల్లి మండలం అక్కెనపల్లి గ్రామానికి చెందిన వెంకన్న, పరమేష్‌లు నూతనంగా ఏర్పాటు చేసిన హనుమాన్ "అగ్రికల్చర్ డ్రోన్ " షాపును ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు. కేవలం పెద్ద పట్టణాలలో మాత్రమే లభిస్తాయనుకున్న వ్యవసాయ డ్రోన్లను నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో అందుబాటులోకి తేవడం హర్షణీయమని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వడ్డె భూపాల్ రెడ్డి, బండ సాగర్ రెడ్డి, జెరిపోతుల భరత్, ఎస్‌కె. సమ్మద్, మట్టిపల్లి శ్రీను, రాధారపు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నలకు ఆహారం అందిస్తున్న రేగట్టె శోభా మల్లికార్జున్

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 24



ఈ నెల 27న వరంగల్ లో తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలకు స్వచ్ఛందంగా ఎడ్లబండ్లతో వెళ్తున్న సూర్యాపేట రైతన్నలకు వరంగల్ జిల్లా వర్ధన్నపేట వద్ద నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టే మల్లిఖార్జున్ రెడ్డి సతీమణి రేగట్టే శోభారెడ్డి తాను దాచుకున్న డబ్బుల నుండి రైతన్నలకు ఆహారపు ప్యాకెట్లు, మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. కేసీఆర్ మాటలు వినేందుకు మండుటెండలో ఎడ్ల బండ్లపై వారి అభిమానాన్ని ఆమె కొనియాడారు. సభాస్థలికి చేరుకునే వరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆమెతో పాటు నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టే మల్లిఖార్జున్ రెడ్డి పాల్గొన్నారు.

## భూముల లీజు హక్కులకు బహిరంగ వేలం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 24

ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయానికి చెందిన వ్యవసాయ భూముల లీజు హక్కులకు సంబంధించిన బహిరంగ వేలములను ఈ నెల 29న ఉదయం స్వామి వారి మహామండపంలో నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు. చెర్వుగట్టు ఎల్లారెడ్డిగూడెం గ్రామ పంచాయితీల పరిధిలోని సర్వే నెంబర్లు 3,4,54,282, 283,490,491,799,800,77,220లలో ఉన్న వ్యవసాయ భూములను 11 నెలల పాటు లీజు హక్కులను కైవసం చేసుకోడానికి బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనడానికి ఆసక్తి గల వారు దేవస్థాన కార్యాలయంలో మరిన్ని వివరాలను నేరుగా కానీ చరవాణి 9100023701, 9100023702లపై సంప్రదించాలని కోరారు.

## వేగవంతంగా కొనసాగుతున్న గ్రామదేవతల ఆలయాల నిర్మాణాలు



నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 24

నార్కట్పల్లిలోని గ్రామదేవతల గుడుల నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుచున్నవి. "శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ దేవాలయం" దగ్గర మార్బుల్ బండలను యాద వెంకన్న ఒక లక్ష రూపాయలకు పైగా ఖర్చుపెట్టి వేయించినారు. అదేవిధంగా "శ్రీ శ్రీ శ్రీ మారమ్మ దేవాలయం" దగ్గర మార్బుల్ బండలను మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య ఒక లక్ష ఇరవై వేల రూపాయలు ఖర్చుపెట్టి వేయించినారు. ఈ నిర్మాణపు పనులను చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, చెరువుగట్టు దేవాలయం మాజీ ధర్మకర్త రాధారపు బిక్షపతి, వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయం గౌరవ అధ్యక్షులు సామ కొండల్ రెడ్డి, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు ప్రజ్ఞాపురం రాములు, విశ్రాంత ఉపాధ్యాయులు బొల్లా వెంకట్ నారాయణ, వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయం కమిటీ సభ్యులు శివ తదితరులు పర్యవేక్షణ చేస్తున్నారు.

## రైతుల హక్కులను కాపాడడమే ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:



గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరుతో రైతులను ఎంతో మోసం చేసిందని రైతుల యొక్క హక్కులను కాపాడడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు, గురువారం మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన భూభారతి అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి పాల్గొనడం జరిగింది, అనంతరం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.... ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం దరిని స్థానంలో కొత్త చట్టం తీసుకొస్తామని చెప్పి సంవత్సర కాలంలోనే భూభారతి చట్టం అమలు చేస్తున్నారని అంతేకాకుండా గతంలో రైతులు ధరణి పోస్టల్ ద్వారా చాలా ఇబ్బందులు అనుభవించారని కార్యాలయాలు చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగారు ..అయినా ధరణి వ్యవస్థ వల్ల ఎన్నో అవకతవకలు చోటు చేసుకున్నాయని రైతులకు న్యాయం జరిగే లేదని రైతులతో మా హక్కులు కోల్పోయి తీవ్ర మనోవేదన గురై దీనివల్ల ఆత్మహత్యలకు దారితీసాయని రంగారెడ్డి జిల్లా సాక్షాత్తు ఒక తాసిల్దార్ పైనే పెట్రోల్ పోసి తగలబెట్టిన ఘటన కూడా జరిగిందని కొత్త భూభారతి చట్టం రైతులకు అండగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు రైతుల సంక్షేమ లక్ష్యంగా పనిచేస్తుందని ప్రతి గ్రామానికి రేవుని అధికారులు నేరుగా వచ్చి భూ సమస్యలపై దరఖాస్తు తీసుకుంటారని పేర్కొన్నారు టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ధరణితో మోసం చేసిందని భూభారితో సమస్యలన్నీ పరిష్కరణ అవుతాయని త్వరలో అర్హులైన ప్రతి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుంది తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో ప్రతి సమస్య పరిష్కారం చూపే విధంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ ప్రజల ఆదరణ పొందుతుందని మహిళలకు ఉచిత బస్సు 200 యూనిట్లు కరెంటు రాజీవ్ యువ వికాసం సన్న బియ్యం మహిళలకు వడ్డీ లేని రుణాలు తదితర తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి మంచి పాలన అందించే విధంగా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తడక వెంకటేష్, డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, కళ్లెం రఘు మారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, మరియు డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్లు సామాజిక దృక్పథంతో ముందుకు సాగాలి



హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 24 ప్రభాతవార్త

సూర్యాపేట జిల్లాలో ఉన్న అన్ని మండలాల్లోగల ప్రభుత్వ పెన్షనర్ల సంఘాలు సామాజిక దృక్పథంతో ముందుకు సాగాలని మాజీ డీఈవో సీనియర్ పెన్షనర్ ఎ. హనుమారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల కార్యాలయంలో జరిగిన సామూహిక ప్రభుత్వ పెన్షనర్ల జన్మదిన వేడుకల కార్య క్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతినెల పెన్షనర్ల జన్మదిన వేడుకలు జరపడం ఒక మంచి సాంప్రదాయమని, దీన్ని ఇలాగే ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. పెన్షనర్ల సంఘాలను బలోపేతం చేయడానికి ప్రతి పెన్షనర్ ఇతోధికంగా సహాయం చేయాలని కోరారు. సమాజంలో పేద విద్యార్థులకు, వికలాంగులకు, అనాధలకు ఆర్థిక సహాయం చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా 34వ వార్షిక వివాహ వేడుకలు జరుపుకుంటున్న పెన్షనర్లు రాధాదుర్గ, శ్రీరామచంద్రమూర్తిలను మెమోంటో, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం నాయకులు అంకతి అప్పయ్య, దేవదానం, చెన్న సోమయ్య, నారపురాజు వెంకటేశ్వరరావు, కొప్పుల వీరారెడ్డి, ఎంఎస్ఎన్. రాజు, కెవిఎన్. మూర్తి, తాటి ప్రభాకర్‌రెడ్డి, మొయినుద్దీన్, కోటయ్య, లక్ష్మయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేడేను జయప్రదం చెయ్యాలి



హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :

మే 1న జరిగే ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే ఉత్సవాలలో ఐ ఎన్ టి యు సి అనుబంధ సంఘాల కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ అన్నారు. గురువారం హుజూర్ నగర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్లో నిర్వహించిన ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వాడ వాడలా కార్మిక దినోత్సవాన్ని ఘనం గా నిర్వహించేందుకు కార్మిక సంఘాల దిమ్మెలు సిద్ధం చేసి, మే డే రోజు జెండాల ను ఎగరవేయడంతో పాటు పట్టణంలో నిర్వహించే భారీ ర్యాలీలో అందరూ పాల్గొనాలన్నారు. 6 న జిల్లా కేంద్రం సూర్యాపేట లో జరిగే ఆల్ ట్రేడ్ యూనియన్ సదస్సు ను జయప్రదం చేయాలని కార్మిక సంఘాలకు పిలుపునిచ్చారు. మేడే రోజున జరిగే కార్యక్రమంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఐఎన్టీయూసీ కార్మిక విభాగం జెండా ఆవిష్కరణ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నియోజ కవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవ య్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీ రు మల్లిఖార్జున్ రావు, సాముల శివా రెడ్డి, మేకల నాగేశ్వరరావు అమ ర్నాథ్ రెడ్డి. మేళ్ళచెరువు ముక్కటి. పట్టణ అధ్యక్షులు పాశం రామరాజు యా దవ్ గల్లా వేంకటేశ్వర్లు, బెల్లంకొండ శ్రీనివా స్, సలిగంటి జానయ్య, యడ వెల్లి వీరబాబు, చప్పిడి సావిత్రి, గడ్డం వెంక టమ్మ, గోపి, వల్లపు దాసు రాజు, కోను గంటి వెంకటరెడ్డి, కత్తుల రవీందర్, రాము, ఉద్దండు, సోమగాని బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు

# భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు తప్పకుండా న్యాయం చేస్తాం



చింతలపాలెం ( ప్రభాత వార్త) ఏప్రిల్ 24

భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు తప్పకుండా న్యాయం చేస్తాం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్లాల్ పవార్ నష్ట పరిహారం పెంచాలని కలెక్టర్ ను కోరిన రైతులు మంత్రితో చర్చించి నష్టపరిహారం పెంచేలా కృషి చేస్తాంభూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు తప్పకుండా న్యాయం జరిగేలా ప్రయత్నం చేస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్లాల్ పవార్ అన్నారు. గురువారం జిల్లా కార్యాలయంలో రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పైప్ లైన్ చింతలపాలెం బాధిత రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో. ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పైప్ లైన్ వల్ల వచ్చే సమస్యలను వివరించారు. గతంలో ఏర్పాటైన శివగంగా లిఫ్ట్ పైప్ లైన్ వల్ల జరిగిన నష్టాన్ని తెలిపి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ప్రస్తుతం చేపట్టిన ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పైప్ లైన్ వలన పోయే భూమితో పాటు ముక్కలుగా మిగిలిన భూమిని కూడా ప్రభుత్వం సేకరణ చేయాలని కోరారు. భూ సేకరణ వల్ల ప్రస్తుతం ఇచ్చిన భూ నష్టపరిహారాన్ని మరింత పెంచాలని కలెక్టర్ కు తెలిపారు..అనంతరం రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ రైతులు తెలిపిన ప్రతి సమస్యను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీసుకువెళ్తున్నారు.. మంత్రి భఉత్తమ్ కుమార్ రెడ్డి తో చర్చించి భూ సేకరణ చట్ట ప్రకారం భూమి రేటు విషయంలో నష్టపరిహారాన్ని మరింత పెంచే విధంగా చూస్తామని, బాధిత రైతులకు తప్పకుండా తగు న్యాయం చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలోఇరిగేషన్ దిని రమేష్ బాబు , అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ సురేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంద్రారెడ్డి, రైతులు పాల్గొన్నారు..

## ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు



బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండల కేంద్రంలో పంచాయతీరాజ్ శాఖ దినోత్సవం సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్. వినోద్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. జయశీల ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి కేక్ కట్ చేసి పంచాయతీరాజ్ శాఖ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతి అధికారి ఏ. శ్రీధర్, మండల సూపరిండెంట్ జి. రవీందర్, జూనియర్ అసిస్టెంట్ జి. శ్రీనివాస్, టైపిస్ట్ వంశీ కృష్ణారెడ్డి, మండల ఆపరేటర్లు, ఈజీఎస్ సిబ్బంది, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శి లు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభ ప్రాంగణాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే రవిశంకర్



బోయినిపల్లి, ప్రభాత వార్త:

బిఆర్ఎస్ పార్టీ 27వ రజతోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్‌లో జరగనున్న బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లను చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ వరంగల్ ఎల్కతుర్తిలో గురువారం చొప్పదండి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. బహిరంగ సభ ఏర్పాట్లపై కార్యకర్తలతో చర్చించారు. ఈ సందర్భంగా సుంకె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఓ చారిత్రక ఘట్టంగా మిగలాలన్నారు. ఊరు, వాడ దండులా కదిలి సభను జయప్రదం చేయాలన్నారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ సభతో కాంగ్రెస్‌లో వెన్నులో వణుకుపుట్టాలన్నారు.

## జిల్లా జడ్జిని కలిసిన బార్ అసోసియేషన్



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

జిల్లా జడ్జిగా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎస్. శివ కుమార్ ని బుధవారం హుజురాబాద్ బార్ అసోసియేషన్, న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షులు యతిపతి అరుణ్ కుమార్ మాట్లాడుతూ హుజురాబాద్ న్యాయ స్థానాన్ని సందర్శించాలని, హుజురాబాద్ కోర్టులో ఉన్నటువంటి వివిధ సమస్యలను పరిష్కరించాలని, జిల్లా అదనపు కోర్టును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్‌బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి ఎర్రోళ్ల రమేష్, ఉపాధ్య క్షులు నూతల శ్రీనివాస్, ఉప ప్రధాన కార్యదర్శి పిట్టల రాజేష్, లైబ్రరీ సెక్రెటరీ చౌడమల్ల భాను కిరణ్, మాజీ అధ్యక్షులు అందే వెంకటేశ్వర రావు, నల్ల భూమి రెడ్డి, న్యాయవాదులు కంకణాల అమరేందర్ రెడ్డి, వంశీ, హరిహరన్ పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన వారికి నివాళులు



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

కాశ్మీర్ లోని పహ్నాల్గంలో ఉగ్రవాదుల దాడిలో భారతీయులు మృతి చెందడం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్ మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఉగ్రవాదులు సామాన్య పౌరులపై దాడులు చేసి దేశాన్ని బెదిరించాలని చూస్తున్నారని అన్నారు. సామాన్య పౌరులపై దాడులు చేయడం పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులకు సమంజసం కాదని అన్నారు. ప్రభుత్వం అలాంటి ఉగ్రవాదుల చర్యలను దీటుగా తిప్పికొట్టి ప్రజల్లో మరింత ధైర్యాన్ని నింపాలన్నారు. వాకర్స్ ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీని వాస్, వెంకట్ రెడ్డి, వాకర్స్ మాజీ అధ్యక్షుడు రమేష్, రావుల వేణు, కొలి పాక శ్రీనివాస్, ప్రతాప రమేష్, రవీందర్ గౌడ్, భూసార శంకర్, చందుపట్ల సదానందం, రమేష్, అప్సర్, జెకే ప్రభాకర్, కొమురవెల్లి విజయ్ చారి, దశరథం, రామగిరిఅంకూస్, వెంకట్రాజం, శ్రీనివాస్‌రెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

## నేడు భూ భారతి పై అవగాహన సదస్సు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం ఆవరణలో నేడు (శుక్రవారం) ఉదయం 10.30 గంటలకు తహశీల్దార్ రమేష్ బాబు ఆధ్వర్యంలో భూ భారతి (కొత్త ఆర్ఓఆర్ చట్టం - 2025) పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి ఎండి. ఖాదర్ హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ అంశాల విధానముల పై అవగాహన కల్పిస్తారని ఆయన తెలిపారు. నాయబ్ తహశీల్దార్ కి ధరణి పోర్టల్ యందు పెండింగ్ దరఖాస్తులకు తిరిగి అర్జీ లు పెట్టుకోబడునని జమ్మికుంట మండల రైతులు, రైతు సంఘాలు, ఎన్జీవోలు, ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

## సంజయ్ సింఘ్వీ మృతి కార్మిక వర్గానికి తీరని లోటు

తల్లాడ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

టియుసిఐ తల్లాడ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సంజయ్ సింఘ్వీ మృతి కార్మిక వర్గానికి తీరని లోటు అని టియుసిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్‌మియా అన్నారు. మండల కేంద్రమైన తల్లాడలో గురువారం సింగ్వి చిత్రపటానికి పూలమాల వేసి, మౌనం పాటించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా లాల్‌మియా మాట్లాడుతూ కామ్రేడ్ సంజయ్ మృతి పార్టీకి, మన దేశ విప్లవ కమ్యూనిస్టు ఉద్యమానికి అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర నష్టం అన్నారు.

## బీసీ సంఘం అధ్యక్షుడిగా రాజ్ కుమార్ గౌడ్



చొప్పదండి ప్రభాతవార్త

చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామానికి చెందిన ఎగోల్లపు రాజకుమార్ గౌడ్ ను చొప్పదండి మండల తెలంగాణ రాష్ట్ర బి సి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర బి సి సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బి సి సంక్షేమం కోసం కృషి చేయాలని సూచించారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర బి సి సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, జాతీయ అధ్యక్షులు జజుల శ్రీనివాస్ గౌడ్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి జిల్లా బి సి సంఘం అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## అంతక్రియలకు ఆర్థిక చేయూత



చొప్పదండి ప్రభాతవార్త

చొప్పదండి పట్టణంలోనిరజక వాడలో నివాసం వుంటున్న చీకటి వెంకటి అనే ఒంటరి వృద్ధుడు అనారోగ్యంతో మృతి చెందాగా సమీప బంధువులు అంత్యక్రియల ఆర్థిక సహాయం కొరకు రామకృష్ణ సేవాసమితి ని సంప్రదించగా తాళ్లపెల్లి గంగన్న(108 అంబులెన్స్ ) స్పందించి వారి కుటుంబసభ్యులకు కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు సమక్షంలో అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించినారు ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరుమాండ్ల గంగయ్య, నిజానపురం చందు రజక సంఘం సభ్యులు నిజనాపురం శంకర్ గంగయ్య కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అనాధ ఆశ్రమానికి కూలర్ల వితరణ

రామడుగు ప్రభాతవార్త



రామడుగు మండల పరిధిలోని వెలిచాల గ్రామంలోని స్పందన యువసేన అనాధ వృద్ధాశ్రమానికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సతీమణి రూపా దేవి జయంతి సందర్భంగా కూలర్లను వితరణగా అందజేశారు ఈ మేరకు చొప్పదండి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొండగట్టు దేవస్థానం ఉత్సవ సమితి కన్వీనర్ తిప్ప శ్రీనివాస్ రెడ్డి రామడుగు మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ జాగిరపు శ్రీనివాస్ రెడ్డి లు కూలర్లను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూపా దేవి భౌతికంగా లేకపోయినా జ్ఞాపకాలు చిరస్థాయిగా నిలిచి ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు